Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

సంపుటి : 01 సంచిక : 217 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, బుధవారం 03-09-2025 పేజీలు : 12 వెల : 2/-

# తుమ్మిడిహట్టి వద్దే ప్రాణహిత-చేవెళ్ల

హైదరాబాద్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన మేరకు చేవేళ్ళ ప్రాణహిత ప్రాజెక్టును తుమ్మడిహెట్టి వద్దే నిర్మిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వివాదం నేపథ్యంలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన ప్రాధాన్యత సంతరించుకుంది. వ్యవసాయం దండగ కాదు పండగ చేయాలని, రైతును రాజు చేయాలని వైఎస్ కన్న కలలను తాము సాకారం చేస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ప్రాణహిత చేవేళ్ళను పూర్తి చేస్తామని, రంగారెడ్డి జిల్లాకు నీరు అందిస్తామని, ఎస్ఎల్బిసి టన్నెల్‌ను పూర్తి చేసి రంగారెడ్డి జిల్లాకు, నల్లగొండలో ఫ్లోరైడ్‌తో బాధ పడుతున్న వారిని ఆదుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని దస్ పల్లా హెూటల్‌లో వైఎస్ ప్రాణ మిత్రుడైన కెవిపి రాంచందర్ రావు ఏర్పాటు చేసిన వైఎస్సార్ మెమోరియల్ అవార్డ్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



సేంద్రీయ ఎరువులను ప్రోత్సహిస్తున్న సుభాష్ పాలేకర్, డాక్టర్ సి.నాగేశ్వరరావు, సి.పద్మకు వైఎస్ఆర్ మెమోరియల్ అవార్డును అందించారు. సుభాష్ పాలేకర్‌కు కెవిపి తన మనవళ్ళ చేతుల మీదుగా రూ. 25 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ కొంత మంది తన వద్దకు వచ్చి మీకు కేవీపీ రామచంద్రరావును అవుతానని తనతో అంటారని, కానీ ఈ తరానికి ఒకే వైఎస్ఆర్, ఒకే కేవీపీ ఉంటారని వాళ్లతో తాను చెప్తుంటానని సీఎం రేవంత్ తెలిపారు. జీవితాంతం ఒక మిత్రుడికి తోడుగా ఉండి అన్నీ చేసిపెట్టడం గొప్ప విషయమన్న సీఎం కేవీపీ కావడం అంత తేలికైన విషయం కాదన్నారు. ఎవరూ అలా ట్రై చేయొద్దని,

మిగతా 2లో

◆ పక్కకు జరిగితే చాలు.. కుర్చీలో కూర్చుని నడిపించడానికి సిద్ధంగా ఉన్నారు: రేవంత్ రెడ్డి

◆ అనుభవంతో చెబుతున్నానన్న రేవంత్ రెడ్డి

◆ హెూటల్ దసపల్లాలో 'వైఎస్ఆర్ స్మారక పురస్కారం-2025' ప్రదానోత్సవ కార్యక్రమం



## త్వరలో ఉద్యోగులకు హెల్త్‌కార్డులు

హైదరాబాద్ : ఉద్యోగుల హెల్త్ కా ర్డు లు త్వరలో మంజూరు అవుతాయని , ఉద్యోగుల ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ప్ర భుత్వం చర్చలు జరిగినట్లు తెలంగాణ ఎంప్లాయిస్ జా యింట్ యాక్షన్ కమిటీ ఛైర్మన్ మారం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ఏలూరి శ్రీనివాసరావులు తెలిపారు. ఉద్యోగుల ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కో సం రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వానం మేరకు మంగళవారం స చివాలయంలో రాష్ట్ర కాబినెట్ సబ్ కమిటి , అధికారుల కమిటితో తెలంగాణ ఎంప్లాయీస్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. పెండింగ్ సమస్యల పరిష్కారం లో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క , ఐటీ, పరిశ్రమల శాఖల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్ర భుత్వ ప్రధాన కార్యదర్శి %-% రామ కృష్ణారావు ఆధ్వర్యంలోని నవీన్ మిట్టల్, సందీప్ కుమార్ సుల్తానియా, బి. ఎం.డి. ఏక్కా, లోకేష్ కుమార్, క్రిస్టినా చోంగ్తు, రఘునందన్ రావు, కృష్ణభాస్కర్ అధికారుల కమిటీతో తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావులు మీడియాతో మా ట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పటినుంచో ఏ దురుచూస్తున్న నగదు రహిత చికిత్స కొరకు హెల్త్ కా ర్డులు మంజూరు చేస్తామని 8న ఈ విషయంలో సీఎస్ రామకృష్ణారావుతో ప్రత్యేక భేటీ ఉందని తెలిపారు. అధికారుల కమిటీ చర్చించి విధి విధానాలతో ఉత్తర్వులు జారీ చేస్తామని ఖచ్చితమైన హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నట్లు ప్రభుత్వం తెలిపిందని చెప్పారు. పెండింగ్ బిల్లులను నెలకు రూ. 700 నుంచి 750 కోట్లు ఇచ్చి వాటిని క్లియర్ చేస్తామని, నర్సింగ్ డైరెక్టరేట్‌ను కూడా త్వరలో ఏర్పాటు చేస్తామ ని ప్రభుత్వం స్పష్టం చేసినట్లు తెలిపారు. విజిలెన్స్ , ఏసీబీ కేసులు ఎదుర్కొంటున్న ఉద్యోగులో రెండు సంవత్స రాలకు పైగా సస్పెన్షన్‌లో ఉన్నవారికి క్రమంగా పోస్టింగ్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు ప్రభు త్వం వేరు వేరు కాదని, సుపరిపాలన కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చినట్లు తెలిపారు. అధికారుల కమిటీతో ఉద్యోగుల జేఏసి తో ప్రతి

మిగతా 2లో



## కెసిఆర్, హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట

హైదరాబాద్ : కాళేశ్వరం ప్రా జెక్టుపై జ స్టిస్ పిసి ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా సి బిఐ విచారణ వద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించిం ది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. కమిషన్ నివేదిక ఆధారంగా తమపై చర్యలు తీసుకో కుం డా ప్ర భుత్వాన్ని నిరోధించాలని కోరుతూ బిఆర్ఎస్ అధినేత, మా జీ ముఖ్యమంత్రి కెసిఆర్, మా జీ మంత్రి, ఎమ్మెల్యే టి హరీశ్‌రావు దాఖలు చేసి న పిటిషన్‌పై హైకోర్టు మంగళవారం వి చారణ చేపట్టింది. అయితే రాష్ట్ర ప్రభుత్వమేమి జస్టీస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా సిబిఐ విచారణకు ఆదేశించలేదని, నేషనల్ డ్యామ్ సెఫ్టీ అ థారిటీ (ఎన్‌డిఎస్ఏ) నివేదిక ఆధారంగానే సిబి ఐ విచారణ జరపాలని నిర్ణయించినట్టు ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి తన వా దనలు వినిపించారు. ఇప్పటికే ఎన్‌డిఎస్ ఎ నివేదిక ఆధారంగా సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ కేంద్ర హెూంశాఖకు రాష్ట్ర ప్రభు త్వం లేఖ రాసిందని ఎజి గుర్తు చేసారు.'కాళేశ్వరం నిర్మాణ లోపాలు ఉన్నట్లు ఎన్‌డిఎస్ఎ ని వేదిక ఇచ్చిందని తెలిపారు. ప్రాజెక్టు ప్రణాళిక, డిజైన్, నిర్మాణంలో నాణ్యతా లోపాలు ఉన్నాయని వెల్లడించిందని వివరించారు. ఇదే విషయాన్ని జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కూడా గు ర్తించిందన్నారు. ఎన్‌డిఎస్ఎ నివేదికపై అసెంబ్లీలో చ ర్చించామని తెలిపారు. 2022లో అప్ప టి ప్రభుత్వం రాష్ట్రంలోకి సిబిఐ రాకుం డా ఇ చ్చిన ఆదేశాలను సడలిస్తూ, తాజా గా రాష్ట్ర ప్ర భుత్వం జీవో విడుదల చేసిందని కూడా తెలిపా రు. సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని వెల్లడించారు. ని ర్మాణ లోపాల వల్ల రాష్ట్ర ఖజానాకు భారీ

## జిఎస్‌టి 2.0తో ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టం



చెన్నై: దేశ ఆర్థిక వ్యవస్థను తదుపరి తరం జిఎస్‌టి సంస్కరణలు (జిఎస్‌టి 2.0) పూర్తిగా పారదర్శకంగా, పటిష్టంగా మార్చబోతున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇది చిన్న వ్యాపారాలపై భారాన్ని తగ్గిస్తూ, వారిని మరింత అభివృద్ధి దిశగా నడిపించడమే లక్ష్యమని ఆమె అన్నారు. మంగళవారం తమిళనాడులో సిటీ యూనియన్ బ్యాంక్ 120వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాన అతిథిగా పాల్గొనగా, ఆర్థికమంత్రి కీలక ప్రసంగం చేశారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రసంగంలో భారీ స్థాయి జిఎస్‌టి సంస్కరణలను ప్రకటించి, దీపావళి కానుక అందిస్తామని చెప్పారు. దానిని అనుసరించేలా రాబోయే జిఎస్‌టి కౌన్సిల్ సమావేశం ఈ మార్పులకు పునాది వేస్తుందని ఆమె పేర్కొన్నారు. వికసిత భారత్ 2047 దిశగా ప్రయాణిస్తున్న భారత్‌లో బ్యాంకులు కీలక పాత్ర పోషించాలన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి,

మిగతా 2లో

## ఆఫ్ఘనిస్థాన్ లో భారీ భూకంపం... 1,411కు పెరిగిన మృతుల సంఖ్య



ఆఫ్ఘనిస్థాన్‌లో ప్రకృతి సృష్టించిన ప్రళయానికి భారీ సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. సెప్టెంబర్ 1న సంభవించిన శక్తివంతమైన భూకంపం కారణంగా ఇప్పటివరకు కనీసం 1,411 మంది మరణించారని, మరో 3,100 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని తాలిబన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ మంగళవారం ప్రకటించారు. ఈ ప్రకృతి విపత్తు ఆఫ్ఘనిస్థాన్‌ను తీవ్ర విషాదంలోకి నెట్టింది. రిక్టర్

మిగతా 2లో



## బెండలపాడులో ఇండ్ల పండుగ

హైదరాబాద్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చం ద్రుగొండ మం డలం బెండలపాడు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పేదవారి సొంతింటి కల నెరవేరబోతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బెండలపాడు గ్రామంలో జరగబోయే ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాల ఏర్పాట్లను గృహనిర్మాణ శాఖ ఎండి వి. పి.గౌతమ్, జి ల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, అశ్వరావుపేట

మిగతా 2లో



## బీఆర్ఎస్ పార్టీ నుంచి కవిత సస్పెన్షన్...

తక్షణమే ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు వెల్లడి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బీఆర్ఎస్ పార్టీ షాక్ ఇచ్చింది. ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బీఆర్ఎస్ ప్రకటన విడుదల చేసింది. మాజీ మంత్రి హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ కుమార్‌లపై కవిత చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రధాన కార్యదర్శులు సోమా భరత్ కుమార్, టి. రవీందర్ రావు పేర్ల మీద ప్రకటన వెలువడింది."పార్టీ ఎమ్మెల్సీ కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే విధంగా ఉన్నందున పార్టీ అధిష్ఠానం ఈ విషయాలను తీవ్రంగా పరిగణిస్తోంది. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ గారు కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు" అని బీఆర్ఎస్ తన ప్రకటనలో పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. పార్టీ నుంచి ఆమెను సస్పెండ్ చేస్తున్నట్టు అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే, ఆమె మద్దతుదారులు, జాగృతి కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు.

# తుమ్మిడిహట్టి వద్దే ప్రాణహిత-చేవెళ్ల

కొంచెం పక్కకు జరిగితే ఆ సీట్లో కూర్చోవడానికే ప్రయత్నించేవాళ్లు ఎక్కువ ఉన్నారని చమత్కరించారు. ఇవాళ ఉచిత విద్యుత్‌ను ఎవరు ఇచ్చినా వైఎస్ఆర్‌నే గుర్తుకు తెచ్చుకుంటారని, భవిష్యత్‌లోనూ ఎవరూ రద్దు చేయలేని పథకాలను వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను రద్దు చేసే ధైర్యం ఎవరికీ లేదని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తిని ఈ ప్రభుత్వం కొనసాగిస్తోందని తెలిపారురసాయన ఎరువుల కొనుగోలు రూపంలో మన లక్షల కోట్ల సంపద విదేశాలకు వెళ్తోందని, మన సంపద విదేశాలకు వెళ్లొద్దు అంటే రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. సుభాష్ పాలేకర్ స్ఫూర్తిగా తీసుకుని రైతులు సేంద్రీయ ఎరువును అనుసరించాలని అన్నారు. ఫ్లోరైడ్ వల్ల జీవించలేని పరిస్థితులు ఉన్న నల్గొండ జిల్లాను మార్చాలని వైఎస్ఆర్ భావించారని, తాగు, సాగునీరు ఇచ్చే లక్ష్యంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ పనులను పక్కకు పెట్టిందని, పదేళ్లు పనులు ఆగిపోవడంతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం జరిగిందని తెలిపారు. ఎన్ని ఆటంకాలు వచ్చినా ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తి చేస్తామని సీఎం ప్రకటించారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలను, కాంగ్రెస్ బావ జాలాన్ని రాష్ట్రంలోని ప్రజా ప్రభు త్వం అమలు చేస్తూ ముందుకు పోతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 10 లక్షల కు పెంచాం, అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతు భరోసా కింద అన్నదాతల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. వైయస్ వేసవిని లెక్క చేయకుండా తన సుదీర్ఘ పాదయాత్రలో తాడిత, పీడితులు, రైతుల సమస్యలను అవగాహన చేసుకున్నారు. భారతదేశంలో ఎవరైనా ఉచిత విద్యుత్తు అందజేస్తున్నారు అంటే అది వైయస్ రాజశేఖర్ రెడ్డి పేటెంట్ అన్నారు. 2007లో మొదటిసారి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల నుంచి శాసన పరిషత్‌కు తాను ఎంపిక అయ్యేందుకు వైయస్ ప్రత్యేక చొరవ తీసుకోవడం మూలంగా గెలిచి వచ్చానని వివరించారు.రస్కారం-2025’ ప్రదానోత్సవ కార్యక్రమంవైఎస్ ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందన్న రేవంత్ రెడ్డితెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుర్చీ నుంచి కొంచెం పక్కకు జరిగితే చాలు, ఆ స్థానంలో కూర్చొని నడిపించడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. తాను అనుభవంతో ఇవి చెబుతున్నానని అన్నారు.మంగళవారం హైదరాబాద్‌లోని హోటల్ దసపల్లాలో నిర్వహించిన ‘వైఎస్ఆర్ స్మారక పురస్కారం-2025’ ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.వైఎస్ రాజశేఖర రెడ్డి, కేవీపీ మధ్య ఉన్న అనుబంధం గురించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు. కొందరు మేం అన్నీ చూసుకుంటామని చెబుతుంటారని, కానీ ఈ తరానికి ఒకే వైఎస్సార్, ఒకే కేవీపీ ఉంటారని రేవంత్ రెడ్డి అన్నారు. మిత్రుడు వైఎస్ కోసం కేవీపీ సర్వం ధారపోశారని అన్నారు.కేవీపీ ఎప్పుడూ వైఎస్ వెంటే ఉన్నారని అన్నారు. కానీ ఈనాడు చాలామంది కేవీపీ కావాలని అనుకుంటారని, కానీ అలా ఎవరూ కాలేరని అన్నారు. ఒక కేవీపీ కావాలంటే సర్వం త్యాగం చేయగలగాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈరోజుల్లో అలాంటి గుణం ఉన్నవారు ఎవరూ లేరని అన్నారు. మొదటి వారం మనం ఎవరినైనా లోపలకు రానిస్తే, రెండో వారంలో కాస్త పక్కకు జరిగితే ఆ కుర్చీలో కూర్చుని నడుపుతానని చెప్పేవారు ఉన్నారని వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి ఇంకా మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. వైఎస్ఆర్ కలలు కన్న ప్రాజెక్టును పూర్తిచేసి తీరుతామని పునరుద్ఘాటించారు. “తుమ్మిడిహట్టి వద్ద మళ్లీ ప్రాజెక్టును నిర్మించి, రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల, వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్ ప్రాంతాలకు గోదావరి జలాలను తీసుకువస్తాము. ఇది రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగించే ప్రభుత్వంగా నేను ఇస్తున్న మాట” అని రేవంత్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేంద్ర సింగ్ హుడా, తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎంపీ కేవీపీ రామచంద్రరావు, మాజీ పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు హాజరయ్యారు. దివంగత నేత వైఎస్ఆర్‌కు నివాళులు అర్పించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.

# త్వరలో ఉద్యోగులకు హెల్త్‌కార్డులు

అంశంపై సానుకూలమైన వైఖరితో చర్చలు జరిగాయని జేఏసీ నాయకులు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎప్పటినుండో కోరుతున్న నగదు రహిత చికిత్స కొరకు హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని దీని కోసం సెప్టెంబర్ 8న ప్రధాన కార్యదర్శి %-% రామ కృష్ణారావు జేఏసీ తో అధికారుల కమిటీ చర్చించి విధి విధానాలతో ఉత్తర్వులు జారీచేస్తామని ఖచ్చితమైన హామీ ఇ చ్చినట్లు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రం కోసం వారితో ప్రత్యేకంగా ఒక సమావేశం నిర్వహించనున్నట్లు ప్రభుత్వం తెలిపిందన్నారు. ఉద్యోగులు ప్రభుత్వం వేరు వేరు కాదని, సుపరిపాలన కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం అందరం కృషి చేద్దామని పిలుపునిచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ప్రధాన కార్యదర్శి పి. దామోదర్ రెడ్డి, సహ-ఛైర్మన్ చావా రవి, వంగ రవీందర్ రెడ్డి, ఎ. సత్యనారాయణ, డాక్టర్ జి. సురేష్ కుమార్, డిప్యూ టీ సెక్రటరీ జనరల్ జి. స్థితప్రజ్ఞ ప్రజ్ఞ, కస్తూరి వెంకటేశ్వర్లు, బి. శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్‌టి 2.0తో ఆర్థిక వ్యవస్థ మరింత పటిష్టం

ఎంఎస్ఎంఇలకు తగిన సమయంలో నిధుల ఏర్పాటు, బ్యాంకింగ్ సదుపాయాలకు దూరంగా ఉన్నవారిని చేర్చుకోవడం వంటి బాధ్యతలు బ్యాంకులపై ఉన్నాయని ఆమె తెలిపారు. ఆర్థిక రంగానికి విశ్వాసం, సాంకేతికత, పారదర్శకత మార్గదర్శక సూత్రాలుగా ఉండాలని ఆమె అన్నారు.గత 11 ఏళ్లలో 56 కోట్ల జన ధన్ ఖాతాలు తెరవగా, రూ.2.68 లక్షల కోట్ల డిపాజిట్లు వచ్చాయి. వీటిలో ఎక్కువ ఖాతాదారులు మహిళలే ఉన్నారని ఆమె వెల్లడించారు. భారత వాణిజ్య బ్యాంకుల ఆస్తి నాణ్యతలో గణనీయమైన మెరుగుదల వచ్చిందని, స్థూల ఎన్‌పిఎలు 2.3 శాతం, నికర ఎన్‌పిఎలు 0.5 శాతంకు తగ్గాయని ఆమె తెలిపారు. 18 ఏళ్ల తర్వాత క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ ఎస్ అండ్ పి భారత్ దీర్ఘకాల రేటింగ్‌ను మెరుగుపరిచిందని సీతారామన్ గుర్తుచేశారు. దీంతో బ్యాంకులు భవిష్యత్తులో కూడా తక్కువ రిస్క్‌తో రుణాలు ఇవ్వగలుగుతాయని, మౌలిక వసతులు, గృహాలు, చిన్న వ్యాపారాలు లాభపడతాయని పేర్కొన్నారు. 2025 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 7.8 శాతం జిడిపి వృద్ధి నమోదు కావడం, ద్రవ్యోల్బణం జూలైలో 1.55 శాతాని చేరడం ఆర్థిక వ్యవస్థ శక్తిని చూపుతున్నాయన్నారు. ఇపిఎఫ్ఒలో జూన్‌లోనే 22 లక్షల కొత్త సభ్యులు చేరడం మరో రికార్డని ఆమె చెప్పారు. జన ధన్ ఖాతాలు మహమ్మారి సమయంలో ఆర్థిక భద్రత కల్పించాయని అధ్యయనాలు వెల్లడించాయని ఆమె వివరించారు. ఒక బ్యాంకు ఖాతా కేవలం పాస్‌బుక్ కాదు, అది అవకాశాలకు పాస్‌పోర్ట్ అని వ్యాఖ్యానించారు. గ్రామీణ స్థాయిలో వృద్ధిని ఆర్థిక రంగం మద్దతు ఇవ్వాలి అని సీతారామన్ హితవు పలికారు.

# టిసిఎస్ ఉద్యోగుల వేతనాలు 7శాతం పెంపు

న్యూఢిల్లీ: ఉద్యోగుల తొలగింపు వేళ దిగ్గజ ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) గుడ్‌న్యూస్ చెప్పింది. ఈ ఏడాది ఉద్యోగుల వేతనాలను సుమారు 4.5 శాతం నుంచి 7 శాతం వరకు పెంచనున్నట్టు ప్రకటించింది. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి రెండు అంకెల పెంపు అంటే 10 శాతం మేరకు ఉంటుందని కంపెనీ తెలిపింది. వేతనాల పెంపు ఈ నెల అంటే సెప్టెంబర్ నుంచి అమల్లోకి రానుంది. ఈ నెల చివర్లో జమయ్యే వేతనంలో సవరించిన జీతం ఉద్యోగులకు అందుతుంది.ఈ పెంపు గత కొన్నేళ్లుగా ఇతర ఐటి సంస్థలు అమలు చేసిన ప్రమాణాలతో సమానంగా ఉన్నాయని సంస్థ తెలిపింది. సాధారణంగా టిసిఎస్ ఏప్రిల్‌లో వేతన పెంపులు ప్రకటిస్తుంది. కానీ ఈ సంవత్సరం ప్రతికూల పరిస్థితులు, అనిశ్చితి కారణంగా వాయిదా వేసింది. జూలైలో త్రైమాసిక ఫలితాలను వెల్లడించినప్పుడు కూడా ఇదే విధానాన్ని కొనసాగించింది. కానీ గత నెలలో వేతన పెంపును అధికారికంగా ధృవీకరించింది. టిసిఎస్‌లో ట్రైనీలు వై గ్రేడ్‌లో ఉంటారు. అనంతరం సి1 (సిస్టమ్స్ ఇంజనీర్), తరువాత సి2, సి3 (ఎ, బి), సి4, సి5, సిఎక్స్ఒ స్థాయిలు ఉంటాయి.సాధారణంగా సి3 నుంచే సీనియర్లుగా వర్గీకరిస్తారు. సీనియర్ మేనేజ్‌మెంట్ వర్గానికి వేతన పెంపులపై ఇంకా తుది నిర్ణయం వెలువడలేదు. ఏప్రిల్-జూలై మధ్య కాలంలో ఆర్థిక అనిశ్చితి, ధరల ఒత్తిడి




కారణంగా పెంపులను నిలిపివేసిన ఐటి సంస్థలు మళ్లీ వేతన పెంపును ప్రారంభించాయి. కాగ్నిజెంట్ కూడా ఇటీవల నవంబర్ 1 నుండి ఎక్కువమంది ఉద్యోగులకు వేతన పెంపులు ఇస్తామని ప్రకటించింది. ఇన్ఫోసిస్ ఇప్పటికే ఈ ఏడాది రెండు విడతల్లో 5 నుంచి -8 శాతం పెంపులు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి డబుల్ డిజిట్ పెంపులు ఇచ్చింది. కొంతమందికి జనవరిలో, మరికొందరికి ఏప్రిల్‌లో అ మలు చేసింది. ఇక టిసిఎస్ జూలైలో తన సిబ్బందిలో సుమారు 2 శాతం (12,000 మంది)ని తొలగించింది. దీంతో ముఖ్యంగా మధ్య, సీనియర్ మేనేజర్లు ప్రభావితమయ్యారు. వేగంగా మారుతున్న ఎఐ నైపుణ్యాల అవసరాలకు తగిన ప్రాజెక్టులు లేకపోవడం వల్ల ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని కంపెనీ పేర్కొంది.

# బెండలపాడులో ఇండ్ల పండుగ

శాసనసభ్యుడు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యుడు తెల్లం వెంకట్రా వు, ఇల్లందు శాసనసభ్యుడు కోరం కనకయ్యతో కలిసి మంత్రి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతమైన బెండలపాడు గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం ఒక చారిత్రక ఘట్టమని అన్నారు. ఆ గ్రామ ప్రజలకు ఇది సంతోషకరమైన, గుర్తుండిపోయే రోజు అవుతుందని అన్నా రు.ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం కావడానికి జిల్లా యంత్రాంగంలోని అన్ని శాఖల అధికారులు సమన్వయం తో, బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. అధికారులు గృహప్రవేశ వేడుకలను పండుగ వాతావరణంలో, అంగరంగ వైభవంగా నిర్వహించాలని అన్నారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం, గ్రామాన్ని అందం గా తీర్చిదిద్దడంలో ఎలాంటి లోటు లేకుండా పనులు పూర్తి చేయాలని ఆయన సూచించారు. తమ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గృహనిర్మాణ శాఖను బలోపేతం చేస్తూ, పేదవారికి న్యాయం జరిగేలా పారదర్శక విధానంలో ఇళ్లను మంజూరు చేస్తున్నామని మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. లబ్ధిదారుల ఎంపిక నుండి వారి ఖాతాల్లో నిధుల జమ వరకు మొత్తం ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా అవకతవకలు జరిగినా వాటిని వెంటనే గుర్తించి, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇప్పటివరకు కొందరిని సస్పెండ్ చేయడం, కేసులను ఏసీబీకి అప్పగించడం కూడా జరిగిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వానికి ఓటు వేసిన వారికే కాకుండా, రాజకీయాలు, కులం,మతం అనే తేడా లేకుండా ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ పథకం వల్ల జిల్లాలోనే సుమారు 21,500 కుటుంబాల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గృహప్రవేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లబ్ధిదారులను ఉద్దేశించి ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సంతోషంలో పాలుపంచుకుంటారని మంత్రి పేర్కొన్నారు. ఈ మహత్తర గృహప్రవేశ కార్యక్రమానికి జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇన్‌చార్జ్ మంత్రి వాకాటి శ్రీహరి, ఇతర సహచర మంత్రులు, శాసనసభ్యులు పాల్గొంటారని మంత్రి తెలిపారు. ఈ పరిశీలనలో మంత్రితో పాటు టీజీ ఐడిసి ఛైర్మన్ మువ్వ విజయ్ బాబు, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకర స్థాయి దాటి ప్రవహిస్తున్న యమునా నది

న్యూఢిల్లీ: వజీరాబాద్, హత్నికుండ్ బ్యారేజీల నుండి అధిక పరిమాణంలో నీరు విడుదల కావడంతో, ఢిల్లీలోని యమునా నది ఈ సంవత్సరం తొలిసారి ‘ఎవాక్యుయేషన్ మార్క్’ (తరలింపు మార్క్‌ను) దాటింది. దాని ఒడ్డున ఉన్న అనేక లోతట్టు ప్రాంతాలలోకి నీరు ప్రవేశించడంతో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి వచ్చింది. కాగా ప్రభుత్వం పూర్తి సంసిద్ధంగా ఉందని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా అన్నారు. ఆమె యమునా నది పరిసర ప్రాంతాలను సందర్శించి చూశారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఢిల్లీలోని పాత రైల్వే వంతెన వద్ద నీటి మట్టం 206.03 మీటర్లుగా నమోదయింది. దీనితో ట్రాఫిక్‌ను మూసేశారు. ఉదయం 6 గంటలకు యమునా నది ప్రమాద స్థాయి 205.33 మీటర్ల కంటే ఎక్కువగా 205.68 మీటర్లకు చేరుకుంది. నీటి మట్టం పెరుగుతుండడంతో లోతట్టు ప్రాంత ప్రజలను జిల్లా అధికారులు తరలిస్తున్నారు. ఢిల్లీలోని పాత రైల్వే బ్రిడ్జిని తాత్కాలికంగా మూసేశారు. ఉత్తరాదిలో అనేక రాష్ట్రాలలో విపరీతంగా వర్షం కురుస్తున్నందున వరద, కొండచరియలు విరిగిపడ్డం వంటి విపత్తులు చోటుచేసుకుంటున్నాయి.

## ఆఫ్ఘనిస్థాన్ లో భారీ భూకంపం...

## 1,411కు పెరిగిన మృతుల సంఖ్య

స్కేలుపై 6.0 తీవ్రతతో నమోదైన ఈ భూకంపం ధాటికి 5,400 కంటే ఎక్కువ ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని ముజాహిద్ తన ‘ఎక్స్’ ఖాతాలో వెల్లడించారు. దీంతో వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. ముఖ్యంగా మట్టి, కలపతో నిర్మించిన ఇళ్లు ఎక్కువగా ఉండటంతో అవి భూ ప్రకంపనలకు తట్టుకోలేక పేకమేడల్లా కూలిపోయాయి. గ్రామాలకు గ్రామాలే నేలమట్టం కావడంతో ప్రజలు శిథిలాల కింద చిక్కుకుపోయారు. చాలామంది నిద్రలోనే ప్రాణాలు కోల్పోవడం పెను విషాదానికి కారణమైంది.ప్రస్తుతం మారుమూల పర్వత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే, క్లిష్టమైన భౌగోళిక పరిస్థితులు, సరైన దారులు లేకపోవడం వల్ల సహాయక బృందాలు ఘటనా స్థలాలకు చేరుకోవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ పరిస్థితిపై ఐక్యరాజ్యసమితి అధికారి ఇంద్రికా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే అనేక సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతున్న ఆఫ్ఘనిస్థాన్‌ను అంతర్జాతీయ సమాజం ఆదుకోవాలని ఇంద్రికా విజ్ఞప్తి చేశారు. మరోవైపు, 2021లో అధికారం చేపట్టిన తర్వాత తాలిబన్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న మూడో అతిపెద్ద భూకంపం ఇది. అంతర్జాతీయ సహాయం కోసం తాలిబన్లు పిలుపునిచ్చినప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఇతర సంక్షోభాలు, మహిళల హక్కులపై వారు విధిస్తున్న ఆంక్షల కారణంగా ఆఫ్ఘనిస్తాన్‌కు అందే విదేశీ సాయం గణనీయంగా తగ్గిపోయింది.

## కెసిఆర్, హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట

నష్టం వాటిల్లందని చెప్పారు. కాళేశ్వర ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలపై నిగ్గు తేల్చేందుకు సిబిఐ విచారణే సరైందని అసెంబ్లీ అభిప్రా య పడిందని అడ్వకేట్ జనరల్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సిబిఐ దర్యాప్తునకు, జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికకు ఎలాంటి సంబంధం లేదని ఎజి స్పష్టం చేశారు.ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, ఈ పిటిషన్‌పై లోతైన విచారణ జరపాల్సి ఉందని అభిప్రాయపడు తూ, కోర్టుకు వెకేషన్ అనంత రం దీనిపై విచారణ చేపడతామని పేర్కొంటూ, తదుపరి వి చారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు హైకోర్టు ప్రకటించింది. అప్పటివరకు పిటిషనర్లపై జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టం చేసిం ది. ఈ ఉత్తర్వులతో కెసిఆర్, హరీశ్‌రావుల కు తాత్కాలిక ఊరట లభించినట్టు అయింది.

## రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట



సిఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. నాలుగేళ్ల క్రితం నమోదైన ఒక కేసులో వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాల్సిన అవసరం లేదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ మేరకు ఆయనకు మినహాయింపు ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసి ంది. వివరాల్లోకి వెళితే, 2021లో ఎఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు అప్పటి పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టాయి. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు రేవంత్ రెడ్డితో పాటు పలువురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి ఈ కేసు నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణ దశలో ఉంది. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి, తనపై నమో దైన ఈ కేసును పూర్తిగా కొట్టివేయాలని కోరుతూ ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయ స్థానం, కింది కోర్టులో విచారణకు వ్యక్తిగతంగా హాజరు కావడం నుంచి ఆయనకు మినహాయింపు ఇచ్చింది. ఈ వ్యవహారంపై కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగేశ్వరరావును హైకోర్టు ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను అక్టోబర్ 7వ తేదీకి వాయిదా వేసింది.

## అవినీతి పరులకు బీజేపీలో చోటులేదు:ఎంపి లక్ష్మణ్

తమ పార్టీలో అవినీతిపరులకు చోటు లేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. ఆయన మంగళవారం ఢిల్లీలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై మీడియాతో మాట్లాడుతూ స్పందించారు. కవిత బిజెపిలోకి వస్తున్నట్లు ప్రచారం జరుగుతుందన్న ప్రస్తావనపై స్పందిస్తూ తమ పార్టీలో అవినీతిపరులకు స్థానం లేదని స్పష్టం చేశారు. మొన్న కాళేశ్వరం కూలింది, నిన్న బీఆర్ఎస్ కూలిందని లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం మూడు పిల్లర్లు కూలిపోతే, బీఆర్ఎస్ మూడు ముక్కలు అయ్యిందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ కవిత బహిరంగంగా హరీష్ రావు, సంతోష్‌రావులు అవినీతికి పాల్పడ్డారని చెప్పారని అన్నారు. హరీష్ రావు, సంతోష్ అవినీతి అనకొండలు అని కూడా చెప్పిందని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం అవినీతి కేసులో కెసిఆర్‌ను బలిపశువును చేశారని కవిత ఆవేదన చెందుతూ మాట్లాడిన విషయాన్ని ప్రస్తావిస్తూ అంటే హరీష్ రావు, సంతోష్ రావుల అవినీతి కేసీఆర్‌కు తెలుసా అనే అనుమానాన్ని లక్ష్మణ్ వ్యక్తం చేశారు.కాళేశ్వరం అవినీతిలో అధికారులు, కాంట్రాక్టులు ఎవరున్నా విచారణ జరిపి వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పైనా ఆయన పలు వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి టిపిసిసి అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై తన వద్ద ఆధారాలు ఉన్నాయని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పుడు మీ ప్రభుత్వమే కాళేశ్వరం అవకతవకలు, అవినీతిపై సిబిఐ విచారణ కోరిన నేపథ్యంలో రేవంత్ రెడ్డి తన వద్ద ఉన్న ఆధారాలను సమర్పించి విచారణకు సహకరించాలని సూచించారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి అంశంపై సిబిఐ విచారణ కోరడాన్ని తమ పార్టీ స్వాగతిస్తోందని వెల్లడించారు. అయితే ఘోష్ కమిషన్ నివేదికలో క్రిమినల్ రిఫరెన్స్ లేకుండా నాయకులు, అధికారులు, కాంట్రాక్టర్ల పాత్ర ఏమిటో స్పష్టంగా చెప్పలేదని ఆరోపించారు. సిబిఐతో విచారణ చేయించే నిర్ణయం రావడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 22 నెలలు ఎందుకు ఆలస్యం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అమరుల త్యాగాలను కేసీఆర్ కుటుంబం క్యాష్ చేసుకుని కోట్లకు పడగలు ఎత్తిందని మండిపడ్డారు. నిష్పక్షపాతంగా సీబీఐ దర్యాప్తు జరగాలి, అవినీతిపరులకు శిక్ష పడాలని ఆయన డిమాండ్ చేశారు.

## పాకిస్థాన్ లో ఆత్మాహుతి దాడి..11 మంది మృతి

%పాకిస్థాన్ లో మంగళవారం రాత్రి జరిగిన ఆత్మాహుతి దాడి లో 11 మంది మరణించగా, సుమారు 18 మంది గాయపడ్డారు. బలోచిస్థాన్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకుడు అతావుల్లా మెంగల్ వర్ధంతి సందర్భంగా బలోచ్ రాజధాని క్వెట్టాలో బీఎన్పీ రాజకీయ సమావేశం నిర్వహించింది. ఈ సభకు వందలాది మంది బలోచ్ మద్దతుదారులు హాజరయ్యారు. సమావేశం జరుగుతుండగా బాంబులు ధరించిన ఓ వ్యక్తి తనకు తాను పేల్చుకొని ఆత్మాహుతి చేసుకున్నాడు .ఈ ఘటనలో కొందరు సంఘటన స్థలంలోనే మరణించగా, మరి కొందరు చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. బాంబు దాడి జరిగిన వెంటనే రెస్క్యూ బృందాలు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు ప్రారంభించినట్లు స్థానిక అధికారులు తెలిపారు.

## ఢిల్లీ అలర్ల కేసులో తొమ్మిది మందికి బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ: 2020 ఢిల్లీ అల్లర్ల పెద్ద కుట్ర కేసులో జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం(జెఎన్‌యు) మాజీ విద్యార్థులు ఉమర్ ఖలీద్, షార్జిల్ ఇమామ్, మరో ఏడుగురికి ఢిల్లీ హైకోర్టు మంగళవారం బెయిల్ నిరాకరించింది. న్యాయమూర్తులు నవీన్ చావ్లా, షాలీందర్ కౌర్‌లతో కూడిన ధర్మాసనం వీరితో పాటు ముహమ్మద్ సలీమ్ ఖాన్, షైఫా ఉర్ రెహ్మాన్, అథర్ ఖాన్, మీరాన్ హైదర్, షాదాబ్ అహ్మద్ అబ్దుల్ ఖలీద్ షైఫీ, గుల్ఫిషా ఫాతిమాల బెయిల్ పిటిషన్లను కూడా కొట్టివేసింది.

సత్యమేవ జయతే


## కేసీఆర్ హరీష్ రావులపై కాంగ్రెస్ కుట్ర పూరిత రాజకీయం

### దౌల్తాబాద్ లో బీఆర్ఎస్ ధర్నా రాస్తా రోకో

### నిలిచినవాహనాలు.





సత్యమేవ జయతే/హత్నూర: కేసీఆర్,హరీష్ రావు లపై కుట్ర పూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వంవ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా మంగళ వారం హత్నూరీర మండలం దౌల్తాబాద్ అంబేద్కర్ చౌరస్తా లో బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తా రోకో చేపట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకంగా పలు నినాదాలు చేశారు.దీంతో దౌల్తాబాద్ సంగారెడ్డి ప్రధాన రహదారి పై ఎక్కడికక్కడే వాహనాలు స్తంభించిపోయాయి. కాగా కొద్దిసేపు ప్రయాణికులకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం జిన్నారం సిఐ నయీముద్దీన్ హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి పోలీస్ బలగాలతో అక్కడికి చేరుకుని ఆందోళన కారులను సముదాయించి అక్కడినుండి పంపించేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ కుట్ర పూరితంగా నే ఘోష్ కమిటీ కాళేశ్వరాన్ని సీబీఐ కి అప్పజెప్పిందన్నారు.కాంగ్రెస్ బిజెపి కుమ్మక్కై తప్పుడు కేసులు బనాయించడం సిగ్గు చేటు అన్నారు.మాజీ మంత్రి హరీష్ రావు పై కవిత చేసిన వ్యాఖ్యల కారణంగా పార్టీ నష్టపోయే అవకాశం ఉంది కాబట్టి ఆమెను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, మాజీఎంపీపి వావిలాల నర్సింలు,జిల్లా నాయకులు గౌండ్ల వీరేశం గౌడ్,అమ్రాది జగదీష్,అంబటి అర్జున్,వీరేందర్,రమేష్ నాయక్, ఆగమయ్య,శివ శంకర్ రావు,శ్రీకాంత్,కృష్ణ యాదవ్,తుమ్మలపల్లి కిశోర్, పటేల్ శేఖర్ గౌడ్,అజ్మత్ అలి, సాజిద్,శంకర్, నసీరుద్దీన్, సోహెల్ ఖురేషి. తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ భారీ లో చేరికలు



సత్యమేవ జయతే/హత్నూర:కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై బీ ఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ విభాగం కార్యదర్శి ఎం. ఎ. హకీమ్ అన్నారు. మంగళవారం హత్నూర మండలం తురకల ఖానాపూర్, తహరఖాన్ పేట్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. చేరిన వారు విక్రమ్ యాదవ్. అజయ్ యాదవ్, బిక్షపతి, కృష్ణంరాజు, రఘు. ఆంజనేయులు, హిమాయత్ పటేల్. నాగేష్. కృష్ణ, శ్రీకాంత్ సురేందర్, కృష్ణ,నర్సింలు, తో పాటు 20 మంది బీ ఆర్ఎస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికులుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపుకు కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కరుణాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కర్రె కృష్ణ, మాజీ సర్పంచ్ కొన్యాల వెంకటేష్. కోటంల వెంకటేష్, నర్సింహారెడ్డి. యాద గౌడ్. సతీష్, నాగారం నర్సింలు, శ్రీకాంత్, మణిదీప్, తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని పరామర్శించి,ధైర్యం చెప్పిన పరిగి ఎమ్మెల్యే..రామ్మోహన్ రెడ్డి...





సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లాపరిగి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దస్తగిరి పటేల్ గారు అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే %డ% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు ఈరోజు ఆసుపత్రికి వెళ్లి దస్తగిరి పటేల్ గారిని పరామర్శించారు.లి ఈ సందర్భంగా ఆయన దస్తగిరి పటేల్ గారికి ధైర్యం చెప్పి,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం మెరుగైన వైద్యం అందేలా చూడాలని సంబంధిత వైద్యులకు సూచించారు.

# క్రీడలతోనే విద్యార్థులకు శరీరక దారుఢ్యం మానసిక ఉల్లాసం కలుగుతుంది...







### 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి దినోత్సవాల ప్రారంభం...

### మండల విద్యాధికారి డి రాంబాబు..

సత్యమేవ జయతే - గుమ్మడిదల క్రీడలతోనే విద్యార్థులకు శరీరక దారుఢ్యం మానసిక ఉల్లాసం కలుగుతుందని మండల విద్యాధికారి డి రాంబాబు అన్నారు. గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలోని శ్రీవివేకానంద ప్రైవేట్ పాఠశాల క్రీడా మైదానంలో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడోత్సవాలను ముఖ్య అతిథులుగా తహసిల్దార్ ఎం పరమేశం, ఎంపీడీవో ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధుకర్ పాఠశాల ప్రిన్సిపల్ లతా జైపాల్ రెడ్డి, లు హాజరై ఎంఈఓ డి రాంబాబు చేతిలో మీదుగా క్రీడా జెండాను ఆవిష్కరించి ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే విద్యతోపాటు క్రీడల్లో కూడా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలన్నారు ప్రతి విద్యార్థి తీపి జ్ఞాపకాలు విద్యాభ్యాసం నుండే ప్రారంభమవుతాయని విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ అన్ని క్రీడల్లో పాల్గొని నైపుణ్యాన్ని ప్రదర్శించాలని సూచించారు మండల స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులు ఓటమి గెలుపులతో సంబంధం లేకుండా క్రీడల్లో పాల్గొనాలన్నారు ఇలాంటి అవకాశాలు రావడం చాలా తక్కువ అని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జిల్లాలో రాష్ట్రంలో మండలానికి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు క్రీడలలో విద్యార్థులకు ఎవరికైనా గాయాలయితే ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో హెచ్ఈఓ నాయిని శ్రీనివాస్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, వ్యాయామ సంచాలకులు, శరీరక విద్య ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ఇండియా అందించే సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...






### . జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్...

సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. మంగళవారం నవాబ్ పేట్ మండలం అర్కతల గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష చౌదరి లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల రైతులకు, ప్రజలకు ఎస్బిఐ అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ద్వారా వార్షిక ప్రీమియం కేవలం రూ.436లు చెల్లించి రూ.2 లక్షల జీవిత బీమా రక్షణ పొందవచ్చని తెలిపారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ద్వారా వారిక ప్రీమియం రూ.20తో 2 లక్షల బీమా సదుపాయం అందుతుందని అన్నారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా అతి తక్కువ పెట్టుబడితో వృద్ధాప్యంలో అత్యధిక ప్రయోజ నాలు పొందవచ్చని తెలిపారు. పంట రుణాలు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు మరియు రీకెవైసి సేవలను ఎస్బిఐ అందించడం జరుగుతుందని వారు తెలిపారు.అవగాహన సదస్సులో ఆర్‌బిఐ ఎజిఎం తాన్య శర్మ, డీజీఎంలు కుమార్ రోహిత్, సతీష్ కుమార్ జనరల్ మేనేజర్, వికారాబాద్ రీజియన్ ఎజిఎం నితిన్ కుమార్, రమ్య, ఎల్డిఎం యాదగిరి, ఎంపిడిఓ, అనురాధ ఎజిఎం ఎస్ఎల్‌బిసి శ్రీహరి నవాబ్‌పేట బ్రాంచ్ మేనేజర్ అరుణ్ కుమార్ లతోగ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు...

# గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

### - సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

### - గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



సత్యమేవ జయతే - సంగారెడ్డిసంగారెడ్డి :విఘ్నాలను తొలగించే ఆది దేవుడు గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణపయ్యకు నిర్వహించిన పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ... గణేష్ ని ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. సంగారెడ్డి జిల్లాలోనే నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. నాయి బ్రాహ్మణులకు ఎలాంటి సమస్య వచ్చినా అండగా నేనుంటానని హామీ ఇచ్చారు. అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కంది మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి, మాజీ టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ళ రాజేందర్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు నాగభూషణం, పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కమిటీ సభ్యులు పెంటయ్య, గోపాల్, సంగన్న, రాజు, పాండు, శేఖర్, కిరణ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే


# ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కళారూపాలు ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.



.సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..

జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధి లో పనిచేస్తున్న గారెపాక బిక్షపతి, చింతల స్వప్న లు రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ఇరువురికి జిల్లా పౌర సంబంధాల అధికారి ఆకుల చెన్నమ్మ, సిబ్బందితోపాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ శాలువాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో కళారూపాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంతోపాటు పరిసరాల పరిశుభ్రత, ప్రజల వ్యక్తిగత ఆరోగ్యలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అంటువ్యాధులు తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకోవడానికి కళారూపాలు ఎంతగానో దోహద పడ్డాయన్నారు. బదిలీపై వెళ్తున్న కళాకారులు ఆయా జిల్లాలో తమ వృత్తి ధర్మాన్ని పాటిస్తూ, సాంస్కృతి కార్యక్రమాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ ప్రజల్లో వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తూ అధికారుల మన్ననలను పొందాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు..

# రాష్ట్రాన్ని బాగుచేస్తే సీబీఐ కేసులా: మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్




సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ కాళేశ్వరం ప్రాజెక్టు పైన మరియు %ఖజ=% గారి పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా %దీ=వా% పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ %ఖు=% గారి ఆదేశాల మేరకు ఈరోజు నల్ల వస్త్రాలు ధరించి %దీజ% కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ గారు మరియు %దీ=వా% పార్టీ నాయకులతో కలిసి ఘోష్ కమిషన్ కాదు ఘోస్ట్ కమిషన్ అనే ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ.. వికారాబాద్ పట్టణంలోని తన నివాసం నుండి బయలుదేరిన వికారాబాద్ జిల్లా %దీ=వా% పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు భజన చేస్తూ, స్వయంగా తానే తబలా వాయిస్తూ... ప్రజల కష్టాలు పట్టించుకునేలా, ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించేలా ఈ ప్రభుత్వానికి మేలుకొలుపాలని ఆ విఘ్నేశ్వరుడిని వేడుకుంటూ %దీజీ=% చౌరస్తా మీదుగా %చీ=% చౌరస్తా వరకు కాలినడకన వెళ్లి నిరసన వ్యక్తం చేసారు.

ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించే తెలివి ఈ ప్రభుత్వానికి ఐవ్వాలని ఆ గణనాథుడిని సవినయంగా వేడుకున్నారు. రాష్ట్రాన్ని బాగు చేసిన %ఖజ=% గారి మీద కుట్రలు మాని, రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఆలోచించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్లకు జీవో 25 ప్రకారం 18 వేల వేతనం ఇవ్వాలి....

## సిఐటియు జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ..



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా లో కేంద్రంలోని ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం సిఐటియు ఆఫీసులో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షతన పి రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ట్రాన్స్పోర్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ హాజరయ్యారు, మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్నటువంటి డ్రైవర్లకు కనీస వేతనం జీవో నెంబర్ 25 ప్రకారం 18019 రూపాయలు ఇవ్వాలని ఉన్న అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు వారి శ్రమను దోచుకుంటూ జీవో నెంబర్ కు విరుద్ధంగా అతి తక్కువ వేతనాలు ఇస్తున్నారని అన్నారు అలాగే ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కూడా అనేక విద్యాసంస్థలలో లేదు అని అన్నారు కార్మిక చట్టాల ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో లిలి వికారాబాద్ జిల్లాలో పనిచేస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ 17 మందితో నూతన కమిటీ అధ్యక్షులు రాములు రత్నం హఫీజ్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి నాగేష్ సదానందం కోశాధికారి రవీందర్ యూనియన జిల్లా కమిటీ సభ్యులు రాములు వెంకటేశం రాజు శ్రీకాంత్ మహేష్ శివకుమార్ నరేష్ తదితరులుపాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా.కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా..

## పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రీయంబర్స్మెంట్స్ విడుదల చేయాలి..

## తెలంగాణా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి ని కేటాయించాలి.

## పెండింగ్ లో ఉన్న పోస్ట్ మెట్రిక్ చార్జీలను విడుదల చేయాలి..

## ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా కమిటీ డిమాండ్.









సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజురియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ రోజు వికారాబాద్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజుకుమార్ గౌడ్,అక్బర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావలసినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని,తెలంగాణా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి నీ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్స్ తో సంబంధం లేకుండా విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లను ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న మిస్ కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం అవుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి ఒక విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటని అన్నారు.తక్షణమే విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అదేవిధంగా విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు సర్టిఫికెట్లను ఇవ్వాలనిఅన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో జూనియర్ కళాశాలకు భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కి సొంత భవనాన్ని నిర్మించాలి , సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు కట్టించాలని , ప్రభుత్వ పాఠశాలలో అక్షయపాత్ర ఆహారం సరిగ్గా ఉండడం లేదని దాని తొలగించి పాఠశాల వద్దనే వండి విద్యార్థులకు అందించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాబోయే రోజుల్లో విద్యార్థులను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చాకలి అనిల్ జిల్లా జిల్లా ఉపాధ్యక్షుడు తేజ, జిల్లా కమిటీ సభ్యుడు రాకేష్, అభిషేక్ నాయకులు అనిల్, సమీర్ అఖిల్, మేఘమాల, , మానస తదితర విద్యార్థులు పాల్గొన్నారువిద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్య ను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలి.పోటీ సెంటర్లను రద్దు చేయాలి..

## ..కొత్త దరఖాస్తులు తీసుకోవడం ఆపాలి.. లేనిచో ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తాం...







సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా.. తెలంగాణ అంగన్వాడీ యూనియన్ సిఐటియు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియూ జిల్లా అధ్యక్షురాలు,కే నర్సమ్మ అధ్యక్షతన కలెక్టరేట్ ముట్టడి 4గంటల పాటు ఉధృతంగా జరిగింది. వర్షానికి లెక్కచేయకుండా బిస్మించుకొని కూర్చున్న అంగన్వాడీ మహిళలతో పోలీసుల తోపులాటలు ఉధృతంగా జరిగాయి. అంగన్వాడి మహిళలకు చిన్న చిన్న గాయాలు తగిలాయి. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి భారతి, సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్, జిల్లా కార్యదర్శి రామకృష్ణ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రీ పై మరి పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలి. విద్య బోధన బాధ్యతను అంగన్వాడీ టీచర్లకు, హెల్పర్లకు ఇవ్వాలి. విద్యా వాలంటీర్లకు నియమించిన వేతనాన్ని వారికి అదనంగా చెల్లించాలి. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు. అదరపు పనులు రద్దు చేయాలి. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి. రాష్ట్రవ్యాపిత పిలుపులో భాగంగా నేడు వికారాబాద్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి పోలీసుల తోపులాట ఉధృతంగా జరిగింది.

వికారాబాద్ డీఈవో పీఎం విద్య, పోటీ సెంటర్ల కోసం ఈ నెల 1 నుంచి 9తొమ్మిది వరకు నిర్వహిస్తున్న కొత్తవారికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టర్ కార్యాలయం ముట్టడు చేయడం జరిగింది. అధికారులు బయటికి రానిచో పోలీసుల అతి ఉత్సాహంతో తోపులాటలు జరిగాయి మహిళలకు నాయకులకు చిన్న చిన్న గాయాలు తగిలాయి. రాష్ట్ర ప్రభుత్వంనికి కోరుతున్నాం, అంగన్వాడి యూనియన్ ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు అందించే ఇంగ్లీష్ మీడియం విద్యకు వ్యతిరేకం కాదు. ప్రీ ప్రైమరీ పీఎం విద్య పై నా రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం సరైనది కాదు. ఇది ప్రభుత్వ విద్యను బలపెత్తం చేయకపోగా, ప్రభుత్వంలో భాగమైన అతి ముఖ్యమైన ఆరు సంవత్సరాల లోపు పిల్లల మానసిక, శరీరక ఎదుగుదలలో కీలక పాత్ర పోషిస్తున్న ఐసిడిఎస్ సమస్తను నిర్వీర్యం చేసేందుకు ఈ విధానం ఉంది. ఎందుకంటే ఆరు సంవత్సరాల లోపు పిల్లల కు కావాల్సింది. విద్య ఒకటే కాదు. విద్య కంటే కూడా పౌష్టికారం అత్యంత ముఖ్యమైనది ఎందుకంటే 70% శారీరక, 90% మెదడు మానసిక అభివృద్ధి వయసులోనే జరుగుతుంది. వయసును బట్టి కావలసిన క్యాలరీల శక్తి గల పౌష్టికాహారం అందించే లక్ష్యంతో 50 సంవత్సరాల క్రితం ఐసిడిఎస్ పుట్టింది. ఆరు సంవత్సరాల లోపు పిల్లల జీర్ణశక్తిని పరిగణలోకి తీసుకొని ఈ ఆహారాన్ని ఐసిడిఎస్ సప్లై చేస్తుంది. ఈ పౌష్టికారాన్ని నిర్లక్ష్యం చేస్తే ఆరు సంవత్సరాల లోపు పిల్లలలో శారీరక మానసిక ఎదుగుదల ఉండదు. ఎదుగుదల లేనప్పుడు ఇంగ్లీష్ మీడియం విద్యను నేర్చుకునే తెలివితేటలు కూడా పిల్లలకు రావు. పైగా శారీరక మానసిక అభివృద్ధి జరగకపోతే జీవితాంతం శారీరక మానసిక అంగవైకల్యంతో ఈ పిల్లలు బాధపడవలసి వస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ చర్యలు తెలంగాణ భావితరాల అభివృద్ధికి ఆటగంగా మారుతుంది. అదే సందర్భంలో ఇంగ్లీష్ మీడియం విద్య అనేది ఇప్పుడు సమాజం యొక్క పరిస్థితులలో చాలా అవసరమని మేము భావిస్తున్నాము. అలా అని ఐసిడిఎస్ను నిర్వీర్యం చేయడం దీనికి పరిష్కారం కాదు. అలా చేస్తే ఒక డిపార్ట్మెంటు బలోపేతం కోసం, మరొక డిపార్టుమెంటును నాశనం చేయడమే అవుతుంది. ప్రభుత్వ విద్య బలపడాలంటే, ప్రైవేట్ విద్యను నిర్వీర్యం చేయాలి. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేటు స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించాలి. శారీరక మానసిక ఎదుగుదల పర్యవేక్షణతో పాటు ప్రీ ప్రైమరీ పీఎం విద్యను అందించడానికి కావలసిన విద్య ఆరవతతో పాటు అపరమైన అనుభవం ఉన్న అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ కు ఉందిలి అయితే ఈ విద్యకు ఆటంకంగా ఉన్న ఐసిడిఎస్ను సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులను వెంటనే రద్దు చేయాలి. విద్య మరియు ఐసిడిఎస్ శాఖలకు ప్రభుత్వం నిధులు పెంచి అన్ని మౌలిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ, ప్రైవేటు, విద్య రెండు సమాననే విశ్వాసాన్ని ప్రజల్లో కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందిలి నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దుచేసి, ఐసిడిఎస్ మరియు ప్రభుత్వ విద్యను బలపరచాలి50 సంవత్సరాల అనుభవమున్న ఐసిడిఎస్ సంస్థను కాపాడుకుందాం ప్రైవేట్ విద్యకు వ్యతిరేకంగా నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉందిలి అదనపు బీఎల్ఓ డ్యూటీ చేసి రద్దు చేసి, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి ఐసిడిఎస్ను సమస్త ఘాతం చేయాలి ఐసిడిఎస్ను పక్కనపెట్టి ఇతర సంస్థకు ద్వారా ఆయా టీచర్లను నియమించడం వ్యతిరేకిస్తున్నాము రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. ప్రీ ప్రైమరీ పి యం శ్రీవిద్య ను అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించాలి. విద్యా బోధన బాధ్యతను అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఇవ్వాలి. విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్కు ఇవ్వాలి. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ నడపడానికి అనుమతి ఇవ్వకూడదు. ఐసిడిఎస్ను కు సంబంధంలేని బిఎల్ఓ తదితర అదనపు పనులను రద్దు చేయాలి. అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ కాలిపోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రీ ప్రైమరీ పీఎం శ్రీవిద్యను రద్దు చేయనిచో కొత్త దరఖాస్తులు వికారాబాద్ డి ఈ ఒ తీసుకోవడం ఆ పనిచో..%ా% ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడిస్తామని ఈ ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాము. ఈ అంగన్వాడి పోరాటానికి మద్దతుగా వచ్చిన సిఐటియూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహిపాల్ రామకృష్ణ, ఉపాధ్యక్షులు బుస చంద్రయ్య, సతీష్, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు నర్సమ్మ , భారతీ లక్ష్మి భారతి విజయలక్ష్మి నిర్మల కవిత యాదమ్మ సత్యమ్మ మంజుల, బేబీ, సుజాత ,నర్సింగ్ మ్మ, మనోహర లక్ష్మి భాగ్యలక్ష్మి అండాలు తారాబాయి విజయబాయి లక్ష్మీబాయి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## చేవెళ్ల పార్లమెంట్ రైల్వే సమస్యలపై దక్షిణ మధ్య రైల్వే అధికారులతో భేటీ అయిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి...





సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో నెలకొన్న రైల్వే సమస్యలపై ఈరోజు ఉదయం దక్షిణ మధ్య రైల్వే జిఎం శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, డీజీఎం లు ఉదయనాథ్, మల్లాది శ్రీనివాస్ సిపిఆర్ఓ శ్రీధర్ గార్లతో చేవెళ్ల ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు సమావేశం అయ్యారు. ముఖ్యంగా నావంద్గీ రైల్వేస్టేషన్లో హుబ్లీ ఎక్స్ప్రెస్ ఆపడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పార్లమెంటు పరిధిలో నిర్మించనున్న రైల్వే అండర్ బ్రిడ్జిలు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణ ప్రగతిపై చర్చించారు. ముఖ్యంగా వికారాబాద్ తాండూరు రహదారిలో కోర్టు దగ్గరలో ఉన్న రైల్వే ట్రాక్ పై నిర్మించే ఆర్ఓబి మరియు రామయ్య గూడా వద్ద రైల్వే ట్రాక్పై నిర్మించే ఆర్ఓబిల కోసం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు. శంకర్పల్లి రైల్వే స్టేషన్ ను ఆధునికరించడానికి మరియు శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద ఆర్ యు బి నిర్మాణానికి రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారు. ఇవి కాకుండా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో దాదాపు పది ఆరో బీ లు ఆర్ యూ బీ లు కూడా త్వరిత గతిన పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. చాలా కాలంగా వివిధ రైల్వే స్టేషన్లో ఆపవల్సిన ఎక్స్ప్రెస్ రైళ్లు ప్యాసింజర్ రైళ్లు పునరుద్ధరించాలని కోరారు.

## తెలంగాణ ఉద్యమానికి గుండెకాయ బచ్చన్నపేట : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



సత్యమేవ జయతే – బచ్చన్నపేట బచ్చన్నపేట : తెలంగాణ వచ్చినంకనే గుడి చెరువు నిండిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ బచ్చన్నపేటకు వచ్చినప్పుడు రోడ్లపై ముసలోళ్లు తప్ప, యువకులు కనబడలేదని దాంతో కెసిఆర్ కంట తడిపెట్టి స్వరాష్ట్రం సాధించు కుంటేనే బాధలు తీరుతాయని అని చెప్పారని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. ఇటీవల ప్రమాదంలో గాయపడి కోలుకున్న తర్వాత మొదటిసారిగా బచ్చన్నపేట వచ్చిన సందర్భంగా పోచన్నపేట నుంచి బచ్చన్నపేట గ్రామం దాటే దాకా బీఆర్ఎస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి గుండెకాయ బచ్చన్నపేట అని అన్నారు. 2001 నుంచి 14 వరకు ప్రతి గ్రామం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నదని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ మీటింగులు పెట్టిన కెసిఆర్ బచ్చన్నపేట గురించి ప్రస్తావించాడని గుర్తు చేశారు. స్వరాష్ట్రం సాధించాక సీఎం కేసీఆర్ కాగానే గోదావరిజాలలతో బ చ్చన్నపేట గుడి చెరువు నింపడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ కోసం ప్రాజెక్టులు కట్టిన కేసీఆర్ శిక్షించాలన్న దుర్బుద్ధితో కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుందన్నారు. ఆ కాళేశ్వరం వద్దని బనకచర్లకు గోదావరి జలాలు తరలించబోతున్న ఇక్కడ నేతలు పట్టించుకోవడంలేదన్నారు.
మన నీళ్లను చంద్రబాబు దోచుకే కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ ఉన్నప్పటి పదేళ్లలో ఏ రోజన్న రైతుల యూరియా కోసం రోడ్ ఎక్కారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు, రైతులకు కష్టాలు మొదలు అవుతున్నాయని అన్నారు. జనగామ నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు వచ్చే మూడేళ్లలో తన హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు నిరంతరం కొనసాగిస్తామని వెల్లడించారు.నియోజకవర్గం అంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే తన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి, రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పూర్ణచందర్, సర్పంచులు, ఎంపీటీసీల పోరమ్ మాజీ మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, దూడల కనకయ్య, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## కొల్లూరులో ఘనంగా బాల గణేష్ నిమజ్జనం



సత్యమేవ జయతే ఝరాసంగం సెప్టెంబర్ 2ఝరాసంగం మండలం లోని కొల్లూర్ గ్రామం లో ఘనంగా బాల గణేష్ నిమజ్జనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హనుమాన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సి హెచ్ సంగమేష్,సాయిగౌడ్,కాశీ,రామ్ లక్ష్మణ్, డి శేఖర్, పాండు,హరి,శ్రీనివాస్ పాటిల్, మల్లేష్, విష్ణువర్ధన్ రెడ్డి శ్రీశైలం యుత్ సభ్యులు కొల్లూరు ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొల్లూరు మాజీ ఎంపీటీసీ సీ హెచ్ రాజ్ కుమార్, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డప్పూరు సంగమేష్,మాజీ వార్డు సభ్యులు వై నగేష్, ఎం విష్ణు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఝరాసంగం చింతలగట్టు శివరాజ్, సంగారెడ్డి, నర్సింహారెడ్డి,దేవేందర్, దారా గోరఖ్, కాశీనాథ్, ఉమాకాంత్, సి ప్రకాష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ చెరువు కట్ట మెట్లు మరమత్తులు చేయాలి

**- కాంగ్రెస్ నాయకులు కందుకూరి కృష్ణ**

**- నేటివ్ ఇండియన్స్ పోరం జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్**



సత్యమేవ జయతే – సంగారెడ్డి
సంగారెడ్డి : సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఇరిగేషన్ ఈఈ భీమ్ కు కాంగ్రెస్ నాయకులు కందుకూరి కృష్ణ మల్కాపూర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కందుకూరి కృష్ణ మాట్లాడుతూ... కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ రైతులకు చెరువు అలుగు పారినప్పుడు అవతలవైపు సుమారు 200 ఏకరాల సాగుకు వ్యవసాయ పనులు చెసుకోవడానికి ఇబ్బందిగా ఉందన్నారు. దయచేసి మాకు బ్రిడ్జి ఏర్పాటు చెయగలరని, చెరువు కట్టకు వినాయకచవితి నిమజ్జనమం, బతుకమ్మను చెరువులో వదలదునికి ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు కట్ట మెట్లు మరమత్తులు చేయాలని మల్కాపూర్ గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, బత్తుల విక్రమ్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 16వ వర్ధంతి సందర్భంగా. ఘన నివాళులర్పించిన టిపిసిసి ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ జక్కిడి ప్రభాకర్ రెడ్డి

సత్యమేవ జయతే – ఎల్.బి నగర్ ఎల్.బి నగర్ : ఎల్.బి నగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ ఎక్స్ రోడ్ వై ఎస్ ఆర్ చౌరస్తాలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా....
ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది...ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ...సంక్షేమానికి కొత్త నిర్వచనం ఇచ్చి పేదవాడి జీవితానికి భరోసా ఇచ్చి వైఎస్సార్ గారు తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు.ఆయన హయంలో ప్రారంభమైన రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆరోగ్య బీమా, 104, 108 మరియు వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పావుల వడ్డీ రుణాలు, ఫీజు రీయింబర్స్మెంట్ వంటి అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజా నాయకుడిగా ప్రజల మన్ననలు పొందిన మహానేత వైయస్సార్ అని కొనియాడారు. వైఎస్సార్ గారి ఆశయాల సాధనే లక్ష్యంగా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని తెలిపారు...
ఈ సందర్భంగా వైయస్సార్ గారితో జక్కిడి ప్రభాకర్ రెడ్డి గారికి ఉన్న అనుబంధాన్ని నాయకులతో కార్యకర్తలతో పంచుకున్నారు...
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పలు డివిజన్ ల అధ్యక్షులు, మహిళా నాయకులు, ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ నాయకులు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



## హరీశ్‌రావుపై ఆరోపణలు.. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఏమన్నారంటే..?

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాజీ మంత్రి హరీశ్‌రావుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ వేదికగా స్పందించారు. హరీశ్‌రావుపై చేసిన ఆరోపణలు తనను షాక్‌కు గురి చేశాయన్నారు ఆర్ఎస్పీ. తాను బీఆర్ఎస్ పార్టీలో చేరి ఏడాది కాలం అయి ఉండొచ్చు. కానీ హరీశ్‌రావు సమయపాలన, ఓర్పు, స్నేహభావంతో పాటు ఆయన కృషి, ఆలోచన విధానాలపై తనకు అపారమైన అభిమానం ఏర్పడిందన్నారు. అధికార యంత్రాంగంలో కూడా చాలా మందికి ఈ లక్షణాలన్నీ లేవు అని ఆర్ఎస్పీ పేర్కొన్నారు. అవినీతిమయమైన కాంగ్రెస్, బిజెపి కూటమి నుండి తెలంగాణను విముక్తి చేయడానికి సన్నద్ధం కావాల్సిన సమయం ఇది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.



## పేగుబంధం కంటే పార్టీని నమ్ముకున్న కోట్లాది కార్యకర్తలకే కేసీఆర్ ప్రాధాన్యం ఇచ్చారు : సత్యవతి రాథోడ్



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : పేగుబంధం కంటే పార్టీని నమ్ముకున్న కోట్లాది కార్యకర్తలకే కేసీఆర్ ప్రాధాన్యం ఇచ్చారు అని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. కవిత సస్పెన్షన్‌పై తెలంగాణ భవన్‌లో మహిళా నాయకురాళ్లతో కలిసి సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు.తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌తో కోట్ల మంది కలిసి నడిచారు. పార్టీకి జరుగుతున్న నష్టాన్ని నివారించాలని కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. కార్యకర్తల ఆత్మస్థైర్యం దెబ్బతినకూడదని ఇలాంటి నిర్ణయం తీసుకున్నారు. కన్నబిడ్డల కంటే పార్టీ ఎక్కువని.. ఈ నిర్ణయంతో కేసీఆర్ చాటిచెప్పారు. ముందే హెచ్చరించినా కవిత తన తీరు మార్చుకోనందుకే ఈ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ కంటే ఎవరూ ఎక్కువ కాదనే సందేశాన్ని కేసీఆర్ ఇచ్చారు. కవిత మాటలు లక్షలాది బీఆర్ఎస్ కార్యకర్తలను బాధపెట్టాయి. పార్టీ పెట్టినప్పటి నుంచి కేసీఆర్‌కు కుడిభుజంగా హరీశ్‌రావు ఉన్నారు. కొన్నాళ్లు కేటీఆర్‌పై విమర్శలు చేశారు. ఇప్పుడు హరీశ్‌రావుపై విమర్శలు చేశారు అని సత్యవతి రాథోడ్ గుర్తు చేశారు.కవిత వెనుక ఎవరో ఉండి మాట్లాడిస్తున్నట్లు మాకు అనిపిస్తోంది. కవితకు మా నాయకుడు కేసీఆర్ ఎన్నో అవకాశాలు ఇచ్చారు. ఒకసారి ఎంపీని చేశారు.. తర్వాత ఓడిపోయినా.. ఎమ్మెల్సీని చేశారు. కేసీఆర్ కుమార్తెగా కవితకు పార్టీలో గౌరవం దక్కింది. ఇవాళ అన్ని మర్చిపోయి పార్టీ గురించి చెడుగా మాట్లాడటం సరికాదు. పార్టీ ఉంటే ఎంత.. పోతే ఎంత అని ఆమె అన్నారు. నువ్వుంటే ఎంత.. పోతే ఎంత అని కార్యకర్తలు అనుకుంటున్నారని సత్యవతి రాథోడ్ తెలిపారు.ఎమ్మెల్సీ కవిత ఇటీవలి కాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున పార్టీ అధిష్టానం ఈ విషయాన్నీ తీవ్రంగా పరిగణిస్తున్నది. పార్టీ అధ్యక్షులు కేసీఆర్ కవితను తక్షణం పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారని బీఆర్ఎస్ పార్టీ పేర్కొంది.

## కేసీఆర్ నిర్ణయానికి సంపూర్ణ మద్దతు.. - ఎమ్మెల్సీ కవిత సస్పెన్షన్‌పై సునీతా లక్ష్మారెడ్డి



సత్యమేవ జయతే – నర్సాపూర్ నర్సాపూర్ : పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన కల్వకుంట్ల కవితను బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ కేసీఆర్ తీసుకున్న నిర్ణయానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నానని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఓ ప్రకటనలో వెల్లడించారు.
తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు కేసీఆర్ ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని, చివరకు ప్రజల ఆశయాలను నెరవేర్చారని ఆమె గుర్తు చేశారు. ఇకపై కూడా ఎలాంటి ఇబ్బందులు వచ్చినా ఆయన ధైర్యంగా ఎదుర్కొని, తెలంగాణ ప్రజల అభీష్టానికి అనుగుణంగా ముందుకు నడిపిస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కేసీఆర్ తీసుకునే ప్రతి నిర్ణయం బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే కాకుండా తెలంగాణ ప్రజల శ్రేయస్సుకు దోహదపడుతుందని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.
ఎంత మంది పార్టీకి ద్రోహం చేసినా తెలంగాణ ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న బీఆర్ఎస్ పార్టీకి ఎటువంటి ముప్పు లేదని ఆమె స్పష్టం చేశారు. పార్టీలో క్రమశిక్షణ విషయంలో ఎటువంటి ఇహ, పర భేదాలు లేవని, కవిత విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయం మరోసారి దీనికి నిదర్శనమని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.

సత్యమేవ జయతే

బుధవారం 03 సెప్టెంబర్ 2025

## నిద్ర మత్తులో 'ఇరిగేషన్ అధికారులు

**అక్రమ వెంచర్ల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**

**సి ఆర్ ఆర్ మరియు నిమ్స్ బ్యూరో వెంచర్ల యజమన్యం పై చర్యలు తీసుకోవాలి**

**నాగల్ గిద్ద మండలంలో రియల్ ఎస్టేట్ మాఫియా అరికట్టాలి**

**చెరువులు కుంట డ్యాం కబ్జా చేసి భూస్థాపితం చేసిన సి ఆర్ ఆర్ వెంచర్ యజమానిపై చర్యలు తీసుకోవాలి**

**చెరువుకుంట చెక్ డ్యాం కబ్జ చేసిన వెంచర్ల పై చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ హారతి గారికి వినతి పత్రం అందజేసి కలెక్టర్ కార్యాలయం వద్ద రిసీవ్డ్ తీసుకొని చూపిస్తూన్న సిపిఎం పార్టీ నాయకులు**



ఈ సందర్భంగా సిపియం పార్టీ డివిజన్ కార్యదర్శి మన్ రమేష్ మాట్లాడుతు నాగలిగిద్ధ మండలం ముక్టపూర్ మన ఊరు నిమ్స్ బ్యూరో,మరియు వల్లూర్ సి ఆర్ ఆర్ రియల్ ఎస్టేట్ యజమాన్యం చెరువులు చెక్ డాం ల పక్కన వందల ఎకరాలు కొనుగోలు చేసి చెరువులు చెక్ డాం ల ను కబ్జా చేయడం జరిగింది దీంతో వెంచర్ పేరుతో గుంటల లెక్క డెవలప్మెంట్ పేరుతో వ్యాపారం కొనసాగిస్తున్నారు కొనుగోలు చేసేవారికి ఒక దగ్గర భూమి చూయించి మరో దగ్గర రిజిస్ట్రేషన్ చేయిస్తున్న పరిస్థితి ఉందన్నారు ఈ ఘటన గత నెలల్లో జరిగింది కొనుగోలు చేసిన వారి గుంట ల భూమిలో ఎర్రచందనం మలాబార్ లాంటి చెట్లు పెట్టి 50% లాభాలు ఇస్తామని మోసం చేస్తున్నారని చెట్లు పెంచిన వెంచర్ చూయించి చెట్లు లేని వెంచర్ రిజిస్ట్రేషన్ చేయించడం అంటే మోసం చేయడమే కదా అన్నారు కాబట్టి ఈ వెంచర్ల లో చెరువు కుంటలు చెక్ డ్యాములు రియల్ ఎస్టేట్ యజమాన్యాలు భూస్తాపితం చేస్తున్నారనిఇంత జరిగిన అధికారులు నిద్ర మత్తులో ఉండడం విడ్డూరంగా ఉందని అన్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇరిగేషన్ అధికారులు స్పందించి వెంచర్లపై సందర్శించి అక్రమంగా నిర్మించిన వెంచర్ల యజమాన్యాలపై క్రిమినల్ కేసు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది లేనియెడల ఉద్యమం చేస్తామని తెలిపారు సిపియం నాయకులు కాన్షిరాం శ్రీనివాస్ రాము రామలాల్ నతీష్ ఉన్నారు

## విద్యారంగ సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం దిగిపోవాలి : ఎస్ఎఫ్ఐ నాయకులు



సత్యమేవ జయతే – హనుమకొండ హనుమకొండ : విద్యారంగ సమస్యలను పరిష్కరించని తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం గద్దె దిగిపోవాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ డిమాండ్ చేసారు. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ కలెక్టర్ కార్యాలయంను ముట్టడించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేసారు.

పోలీసులకు ఎస్ఎఫ్ఐ నాయకులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా స్టాలిన్, మంద శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా కూడా పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ.8 వేల కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేసారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్నా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేకపోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలపై దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, బిరెడ్డి, జస్వంత్, అనూష, జిల్లా సహాయ కార్యదర్శి పరిమళ, బొచ్చు ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, చెన్నూరి సాయికుమార్, ఎండీ ఇస్మాయిల్, సన్ని, పవన్ కుమార్, అరుణ్ కుమార్, నిఖిల్, మహేష్, భాను, రవళి, అనూష, రాధిక, మమత, ప్రవళిక, సుమతి, సుమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అదిరిపోయే విషయం చెప్పిన ఎయిర్ ఇండియా..! ఆ ప్రయాణికులకు పండగే..

టాటా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా, 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజెన్లకు దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణాలపై 10 శాతం నుండి 25 శాతం వరకు డిస్కౌంట్‌ను ప్రకటించింది. ఈ ఆఫర్ లో అదనపు బ్యాగేజీ అనుమతి కూడా ఉంది.టాటా గ్రూప్ ఆధ్వర్యంలోని ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా సీనియర్ సిటిజెన్లకు అదిరిపోయే విషయం చెప్పింది. 60 ఏళ్లు, ఆపైబడిన ప్రయాణికులకు భారీ డిస్కౌంట్లు ప్రకటించింది. వారు చేసే డొమెస్టిక్, ఇంటర్నేషనల్ విమాన ప్రయాణాలకు ఈ రాయితీలు వర్తిస్తాయని సంస్థ వెల్లడించింది. కొత్త స్కీమ్ కింద టికెట్ బేస్ ధరపై 10 శాతం తగ్గింపు ఇస్తామని ఎయిర్ ఇండియా వెల్లడించింది. ఎకానమీ నుంచి ఫస్ట్‌క్లాస్ వరకు అన్ని క్యాబిన్లకు ఇది వర్తిస్తుంది.దేశీయ విమాన ప్రయాణాల్లో విమాన టికెట్ బేస్ ధరలో 25 శాతం తగ్గింపు ప్రకటించింది సంస్థ. సీనియర్ సిటిజెన్ ఆప్షన్‌ను ఎంపిక చేసుకుంటే.. ఈ రాయితీని పొందొచ్చు. అయితే ముందుగా బుక్ చేసుకున్న టిక్కెట్‌ను ఒక డేట్ ఛేంజ్‌కు అవకాశం ఉండగా.. 15 కేజీల అదనపు బ్యాగేజీని అనుమతించనున్నారు. ఇవిగాక.. ప్రోమోకోడ్‌ను ఉపయోగించి యూపీఐ ద్వారా చెల్లింపులు చేస్తే.. దేశీయ, అంతర్జాతీయ ప్రయాణాల్లో ఒక్కో ప్రయాణికుడికి అదనపు లబ్ధి చేకూరనుంది. వెబ్‌సైట్, యాప్‌లో ఈ ప్రయోజనాన్ని పొందొచ్చు.ఒకసారికి ప్రయాణ తేదీని మార్చుకోవడానికి వీలుంది. అయితే అప్పుడు ఛార్జీల్లో వ్యత్యాసం ఉంటే చెల్లించాల్సి ఉంటుంది. ఈ డిస్కౌంట్లో ఒక ప్రయాణికుడు 10 కేజీలు అదనంగా లగేజీ తీసుకెళ్లేందుకు అనుమతి ఉంది. ఎకానమీ, ప్రీమియం ఎకానమీ క్లాస్‌లో ప్రయాణించేవారు 23 కేజీల బరువున్న రెండు లగేజీలను తీసుకెళ్లొచ్చు. అదే సమయంలో బిజినెస్ క్లాస్‌లో వెళ్లేవారు 32 కేజీల రెండు లగేజీలను వెంట తీసుకెళ్లొచ్చు.ఎయిర్ ఇండియా సిటీ లేకపోతే ఎయిర్‌పోర్ట్ టికెటింగ్ ఆఫీసెస్, కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్స్, వెబ్‌సైట్, యాప్ ద్వారా సీనియర్ సిటిజెన్లు టికెట్లు కొనుగోలుచేయొచ్చు.

## కాంగ్రెస్, బీజేపీ కుట్రతోనే కాళేశ్వరంపై సీబీఐ విచారణ..

## పటాన్‌చెరులో బీఆర్ఎస్ నేతల నిరసన





సత్యమేవ జయతే – పటాన్‌చెరుపటాన్‌చెరు : కాంగ్రెస్, బీజేపీలు కుట్రతోని కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు ఆదేశించారని పటాన్‌చెరు బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆరోపించారు. పటాన్‌చెరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మూతికి నల్ల బట్టలు కట్టుకుని నిరసన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుని మూసివేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కనుసైగలో సీఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టును మూసివేయడంతో పాటు కేసీఆర్, హరీశ్ రావుపై కుట్రతోనే సీబీఐ విచారణకు ఆదేశించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేసి బద్నాం చేస్తుందన్నారు. బనకచర్లను నిర్మాణం చేసేందుకు చంద్రబాబు ప్రయత్నం చేస్తే రేవంత్ రెడ్డి సహకరిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ నీటి వనరులను సంరక్షించకుండా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, అంజయ్య, వెంకటేశం గౌడ్, ఐలాపూర్ మాణిక్ యాదవ్ తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం : సిద్దిపేట సీపీ బీ అనురాధ






సత్యమేవ జయతే – సిద్దిపేటి ద్దిపేట : సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు తగ్గుతాయని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బీ అనురాధ అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారస్తులు ముందుకు రావడం పట్ల వ్యాపారస్తులను సీపీ అభినందించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ అనురాధ మాట్లాడుతూ.. దౌల్తాబాద్ మండల కేంద్రంలో ముఖ్యమైన చౌరస్తాలలో ఎంట్రీ, ఎగ్జిట్ 16 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల కీలక పాత్ర వహిస్తాయి.

సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు. నేరరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని.. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం, ప్రజలకు భద్రత, సెన్సాఫ్ ఆఫ్ సెక్యూరిటీ కలిగించడంలో సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని పేర్కొన్నారు. నేరాలను నియంత్రించడంలో నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయని, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పని చేస్తాయని తెలిపారు.

– ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే..

జిల్లాలో నేరాలను అదుపు చేయడానికి పోలీసులతోపాటు వివిధ సంఘాల ప్రతినిధులు భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ఇండ్లలో, కాలనీలలో, గ్రామాలలో, నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని తెలిపారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని.. అందుకు గ్రామస్తులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సూచించారు. సిద్దిపేట జిల్లాలో సీసీ కెమెరాలు ఉండి పని చేయని సీసీ కెమెరాల విషయంలో నూతన సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ప్రజలు కూడా ఇంటి ఆవరణలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో, పట్టణాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జియోట్యాగింగ్ ద్వారా సిద్దిపేట కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేసి తర్వాత హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా షాపుల యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని ఒక కెమెరా రోడ్డువైపు పెట్టుకోవాలని సూచించారు.

గంజాయి ఇతర మత్తుపదార్థాలపై పటిష్ట నిఘా..

వ్యాపారస్తులు ఎన్నో లక్షల డబ్బులు ఖర్చు పెట్టి షాపులు పెడతారు. రూ. 20 వేల నుండి 30 వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగినా దొంగతనం జరిగినా నేరస్తులను పట్టుకోవడం సులభతరం అవుతుందన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో యువకులు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తుపదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.దౌల్తాబాద్ బస్టాండును ఎస్ఐ అరుణ్ చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తీసివేసి, బస్టాండ్ ఆవరణంలో ఎత్తు పల్లాలు లేకుండా మొరం పోయించాడు. మరుగుదొడ్లు, లైటింగ్ బస్టాండ్ పరిశుభ్రంగా చేయించడం వల్ల ఇప్పుడు బస్సులు వచ్చి పోతున్నాయి. బస్టాండ్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ఎస్ఐని అభినందించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో కాసేపు సరదాగా గడిపి వారికి అందిస్తున్న ఫుడ్ మెనూ అడిగి తెలుసుకున్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించారు. ఆనందోత్సవాల మధ్య వినాయక నిమజ్జనం కార్యక్రమం నిర్వహించుకోవాలని యూత్ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ నరసింహులు, తొగుట సీఐ లతీఫ్, దౌల్తాబాద్ ఎస్ఐ అరుణ్ కుమార్, తొగుట ఎస్ఐ రవికాంత్ రావు, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఉన్న వ్యాపారస్తులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు విద్యార్థినీ విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరులో ఘనంగా బాల గణేష్ నిమజ్జనం





సత్యమేవ జయతే ఝరాసంగం సెప్టెంబర్ 2ఝరాసంగం మండలం లోని కొల్లూర్ గ్రామం లో ఘనంగా బాల గణేష్ నిమజ్జనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హనుమాన్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సి హెచ్ సంగమేష్,సాయిగౌడ్,కాశీ,రామ్ లక్ష్మణ్, డి శేఖర్, పాండు,హరి,శ్రీనివాస్ పాటిల్, మల్లేష్, విష్ణువర్ధన్ రెడ్డి శ్రీశైలం యుత్ సభ్యులు కొల్లూరు ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన గణేష్ నిమజ్జనం కార్యక్రమంలో గ్రామ పెద్దలు కొల్లూరు మాజీ ఎంపీటీసీ సీ హెచ్ రాజ్ కుమార్, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దప్పూరు సంగమేష్,మాజీ వార్డు సభ్యులు వై నగేష్, ఎం విష్ణు, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఝరాసంగం చింతలగట్టు శివరాజ్, సంగారెడ్డి, నర్సింహారెడ్డి,దేవేందర్, దారా గోరఖ్, కాశీనాథ్, ఉమాకాంత్, సి ప్రకాష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గేమ్స్ ఆడోద్దని మందలించిన తల్లి.. కోపంలో కొడుకు ఏం చేశాడో తెలిస్తే..

ప్రస్తుత జనరేషన్ పిల్లలు రోజురోజుకూ ఆన్‌లైన్ గేమ్స్ బానిసలై పోతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు వాటిలోనే మునిగితేలుతున్నారు. వాటి జోలికి వెళ్లొద్దని తల్లిదండ్రులు వారిస్తే.. మనస్తాపానికి గురై ప్రాణాలు తీసుకుంటున్నారు. తాజాగా ఇలాంటి ఘటనే జగిత్యాల జిల్లాలో వెలుగు చూసింది. ఆన్ లైన్ గేమ్స్ ఆడొద్దని తల్లి మందలించినందుకు ఒక కుర్రాడు ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.%ఆన్‌లైన్ గేమ్స్ ఆడోద్దని తల్లి మందలించిందన్న మనస్తాపంలో బాలుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన జగిత్యాల జిల్లాలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల పట్టణంలోని లింగంపేటకు చెందిన విష్ణువర్ధన్ అనే బాలుడు స్థానికంగా ఉన్న స్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. అయితే విష్ణు గత కొన్ని రోజులుగా ఆన్ లైన్ గేమ్స్ కి అలవాటు పడ్డాడు. ఈ అలవాటు కాస్తా ఆ బాలుడిని ఆన్ లైన్ గేమ్స్‌కు బానిసను చేసింది. దీంతో విష్ణు కొన్ని సార్లు స్కూల్ ఎగ్గొట్టిమరీ ఆన్‌లైన్ గేమ్స్ ఆడేవాడు. ఇది గమనించిన అతని తల్లి.. గేమ్స్ ఆడొద్దని మందలించింది. దీంతో ఆగ్రహానికి గురైన విష్ణు మొదట తన తల్లికే ఎదురుతిరిగాడు. ఆ తర్వాత మనస్తాపానికి గురై ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

అయితే విష్ణు కనిపించకపోయేసరికి కంగారు పడిపోయిన తల్లి అతని కోసం ఇంటి పరిసర ప్రాంతాల్లో మొత్తం వెతికింది. చివరకు ఇంట్లో వచ్చి చూడగా విష్ణు వేలాడుతూ కనిపించాడు. దీంతో ఒక్కసారిగా షాక్‌కు గురైన తల్లి స్థానికుల సహాయంతో బాలుడిని కిందకు దించి హాస్పిటల్‌కు తరలించింది. విష్ణును పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మృతి చెందినట్టు నిర్ధారించడంతో.. ఆ తల్లి కన్నీరు మున్నీరుగా విలపించింది.ఇక ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు పిల్లలను ఆన్‌లైన్ గేమ్స్ కు దూరంగా ఉంచాలని పోలీసులు సూచిస్తున్నారు.

సత్యమేవ జయతే
బుధవారం 03 సెప్టెంబర్ 2025

## బిఆర్ఎస్ ఎ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో





బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి గారి నాయకత్వంలో , కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా ఈరోజు నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా మరియు రస్తా రోకో కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ...ఇది కెసిఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు%ొ%.తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి,కాలేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఇది జరుగుతున్నది.సిబిఐకి కాలేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమే....నిన్నటిదాకా సిబిఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు.....తెలంగాణా ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును సీబీఐ కి అప్పజెప్పడం వెంటనే ఉపసంహరించుకోవాలి....లేదంటేమున్ముందు ధర్నా కార్యక్రమాలు ఇంకా ఉధృతం చేస్తామని....బెదిరింపులు కేసులు మా పార్టీకి కొత్త కాదని అన్నారు.ఒక వైపు రైతులు పంటలకు యూరియా లేక అల్లాడిపోతుంటే వారి గురించి పట్టించుకునే వారే కరువయ్యారని అన్నారు.......
ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి,మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్ వైస్ చైర్మన్ పరశు రాం పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ ఎంపీటీసీ ముజామిల్,మాజీ మండల కాప్షన్ సభ్యులు నవాబ్,కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ,మాజీ కౌన్సిలర్ విట్టల్, మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్,గోపాల్, మాజీ సర్పంచులు వెంకటేశం, సిద్దు, సురేష్ నాయకులు కొమ్ము శేఖర్, నర్సింలు, అబ్బు పటేల్ తదితరులు ఉన్నారు.
నిరుద్యోగులకు అలర్ట్.. వచ్చే పదేళ్లలో కాసుల వర్షం కురిపించే టాప్ 20 జాబ్స్ ఇవే! ఏకంగా కోట్లలో జీతాలు..
వేగంగా పరుగులు తీస్తున్న జిందగీలో అందినంత వరకు అవకాశాలను అందిపుచ్చుకుంటేనే కెరీర్ సుసంపన్నం అవుతుంది. ఏ మాత్రం వెనక పడ్డారో పాతాళంలో పడిపోతారు. విద్య నుంచి జాబ్ వరకు జీవితంలోని ప్రతి అంశం మనల్ని ప్రభావితం చేస్తుంది. నేటి %ూ×% డిజిటలైజేషన్ యుగంలో కొన్ని ఉద్యోగాలు కనుమరుగవుతున్నప్పటికీ.. ఆకర్షణీయ జీతంతో కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తున్నాయి. ముఖ్యంగా టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, హెల్త్ సర్వీస్‌లలో జాబ్‌లకు అధిక డిమాండ్ ఉంది. రాబోయే పదేళ్లలో ఈ రంగాల్లో ఉపాధి అవకాశాలకు ఢోకాలేనది నిపుణులు భావిస్తున్నారు..

## నిరుద్యోగులకు అలర్ట్.. వచ్చే పదేళ్లలో కాసుల వర్షం కురిపించే టాప్ 20 జాబ్స్ ఇవే! ఏకంగా కోట్లలో జీతాలు..

తమ కెరీర్‌లను ఇప్పటి నుంచే ప్లాన్ చేసుకునే కాలేజీ స్టూడెంట్స్, యువత.. భవిష్యత్తు అవకాశాలను జాగ్రత్తగా అంచనా వేయగలగాలి. అలాగే కాల గమనంలో కనుమరుగయ్యే రంగాలను పూర్తిగా విస్మరించాలి. ఎందుకంటే జాబ్‌లో కొన్నేళ్లు కొనసాగిన తర్వాత ఉన్నట్లుండి కెరీర్‌లను మార్చుకోవడం అంత సులువుకాదు. టెక్నాలజీ, హెల్త్‌కేర్, బిజినెస్ రంగాల్లో వేగవంతమైన పురోగతి చోటు చేసుకోనుంది. ఈ రంగాలు సమృద్ధిగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తూనే ఉంటాయి మరీ. వృత్తిపరమైన వృద్ధికి, ఆర్థిక స్థిరత్వానికి సరైన కెరీర్‌ను ఎంచుకోవడం చాలా అవసరం. %ఖూ% శాలరీ డేటా ఆధారంగా.. వచ్చే పదేళ్లలో డిమాండ్‌లో ఉన్న అత్యధిక శాలరీ వచ్చే ఉద్యోగాలు ఇవే..

సాఫ్ట్‌వేర్ డెవలపర్.. ఏడాదికి రూ. 1,10,45,640 వరకు జీతం పొందొచ్చు. నెలకు: రూ. 9,20,470
ఫైనాన్షియల్ మేనేజర్.. ఏడాదికి రూ. 1,34,21,100 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 11,18,425
కంప్యూటర్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ మేనేజర్.. ఏడాదికి రూ. 1,42,09,600 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 11,84,133
జనరల్ అండ్ ఆపరేషన్స్ మేనేజర్.. ఏడాదికి రూ. 85,44,850 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 7,12,071
మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ మేనేజర్.. ఏడాదికి రూ. 97,90,680 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 8,15,890
నర్స్ ప్రాక్టీషనర్.. ఏడాదికి రూ. 1,07,24,430 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 8,93,703
రిజిస్టర్డ్ నర్స్.. ఏడాదికి రూ. 77,68,800 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 6,47,400
మేనేజ్‌మెంట్ అనలిస్ట్.. ఏడాదికి రూ. 83,98,770 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 6,99,898
డేటా సైంటిస్ట్.. ఏడాదికి రూ. 93,44,970 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 7,78,748
ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ అనలిస్ట్.. ఏడాదికి రూ. 1,03,67,530 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 8,63,961
అకౌంటెంట్ అండ్ ఆడిటర్.. ఏడాదికి రూ. 67,79,440 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 5,64,953
ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ స్పెషలిస్ట్.. ఏడాదికి రూ. 83,62,250 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 6,96,854
లాయర్.. ఏడాదికి రూ. 1,25,46,280 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 10,45,523
పోస్ట్ సెకండరీ హెల్త్ సబ్జెక్ట్ టీచర్.. ఏడాదికి రూ. 87,66,460 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 7,30,538
కన్‌స్ట్రక్షన్ మేనేజర్.. ఏడాదికి రూ. 88,79,340 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 7,39,945
మార్కెట్ రీసెర్చ్ అనలిస్ట్ అండ్ మార్కెటింగ్ స్పెషలిస్ట్.. ఏడాదికి రూ. 63,86,850 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 5,32,238
కంప్యూటర్ సిస్టమ్స్ అనలిస్ట్.. ఏడాదికి రూ. 86,14,570 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 7,17,881
ఫిజిషియన్ అసిస్టెంట్.. ఏడాదికి రూ. 1,10,60,580 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 9,21,715
మార్కెటింగ్ మేనేజర్.. ఏడాదికి రూ. 1,33,65,490 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 11,13,791
సేల్స్ మేనేజర్.. ఏడాదికి రూ. 1,14,58,980 వరకు జీతం పొందొచ్చు. నెల జీతం రూ. 9,54,915
ఈ జాబ్స్ ఆకర్షణీయమైన జీతాలను అందించడమే కాకుండా, రాబోయే పదేళ్లలో ఈ రంగాల్లో ఉపాధి అవకాశాలు మరింత విస్తరించనున్నాయి. దీర్ఘకాలిక కెరీర్ వృద్ధి ఇవే బెస్ట్ జాబ్స్.

# గణపతి నిమజ్జన కార్యక్రమాలను తెలియజేసిన సమయంలో పూర్తి చేయాలి.









**గుడిహత్నూర్, ఇచ్చోడ మండలాలలోని పలు ప్రధాన గణపతి మండపాలను దర్శించిన జిల్లా ఎస్పీ.**
**నిమజ్జన ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి.**
**నిమజ్జన ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదు.**
**గుడిహత్నూర్ పట్టణంలోని మూడు గణపతి మండలాలు, ఇచ్చోడ మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ నవయుగ కాలనీ హిందూ వాహిని లలోని గణపతి మండపాల ను దర్శించిన జిల్లా ఎస్పీ.**
**యువతతో నేరుగా మాట్లాడి సూచనలు.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.**

ఆదిలాబాద్ జిల్లా సత్యమేవ జయతే (సెప్టెంబర్ 02)గణపతి నవరాత్రి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా అనగా ముఖ్యంగా మండలాలలో ప్రశాంత వాతావరణంలో జరగడానికి యువతతో నేరుగా మాట్లాడుతూ పోలీసు ప్రజల సత్సమండాలను మెరుగుపరచడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. గుడిహత్నూర్ మండల కేంద్రంలోని మరియు ఇచ్చోడ మండల కేంద్రంలోని పలు ప్రధాన గణపతి మండపాలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దర్శించి పూజా కార్యక్రమాల నిర్వహించి గణనాథుని సేవలో పాల్గొన్నారు. ముఖ్యంగా గుడిహత్నూర్ మండల కేంద్రము, మన్నూరు గ్రామము, ఇచ్చోడ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, నవయుగ కాలనీ, హిందూ వాహిని కి సంబంధించిన గణపతి మండపాలలో దర్శించి గణపతి మండప కమిటీ సభ్యులతో నేరుగా మాట్లాడి నిమజ్జనాన్ని కేటాయించిన సమయంలో పూర్తి చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇచ్చోడ మండల కేంద్రంలోని జామా మజీద్ ప్రాంతాన్ని పరిశీలించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. దాదాపు రెండు మండలాలలోని ప్రధానమైన గణపతి మండపాలను దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మండపాల వద్ద జిల్లా ఎస్పీ గారిని ఘనంగా సత్కరించిన గణపతి మండప కమిటీ సభ్యులు. నిమర్జనం ఉత్సవాలలో ఎలాంటి డీజే లకు మరియు లేజర్ లైట్ లకు, పేపర్ చెల్లె యంత్రాలకు అనుమతి లేదని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఏఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఇచ్చోడ సీఐ బండారి రాజు, ఎస్ఐలు శ్రీకాంత్, వి పురుషోత్తం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ నగర్ ఏకదంతా గణనాధుని సమక్షంలో గజ్జ కట్టి చిన్నారుల భరతనాట్య ప్రదర్శనను మెచ్చి ప్రశంసించి సన్మానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్





సత్యమేవ జయతే - గచ్చిబౌలిగచ్చిబౌలి : గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో ఏకదంతా వినాయక మండపం ప్రాంగణంలో చిన్నారులు భరతనాట్యం ప్రదర్శన. భరతనాట్య గురువు రేఖ గారి శిష్యులు తొలిసారి గజ్జ కట్టి గణనాథుని దగ్గర ఘనంగా ప్రదర్శన ఇచ్చినారు. వారికి బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ ఘనంగా సన్మానించారు. పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకొని వాళ్లని క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులు మరియు గురువుల మీద ఉంటది. కాబట్టి ప్రతి ఒక్కరు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని వాళ్లని సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దేయాలని కోరారు. మరి ఈ చిన్నారులు భరతనాట్యం నేర్చుకొని మునుముందు పెద్దపెద్ద ప్రదర్శనలు ఇవ్వాలని అన్నారు. ఈ చిన్నారులు జిల్లా రాష్ట్ర దేశస్థాయిలో ప్రదర్శనలు ఇచ్చి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని ఆశీర్వదించారు బేరి రామచందర్ యాదవ్. పిల్లలతో భరతనాట్యం ప్రదర్శన చేయించిన, జిట్టా సుధాకర్ రెడ్డి , శిరీష గార్ల పుత్రిక - సాయి అనన్య రెడ్డి మరియు పుట్టి నాగేశ్వరరావు, ధనలక్ష్మి గార్ల పుత్రిక హస్విత గురువు రేఖ గారికి అమ్మమ్మ జయ రెడ్డి, శ్రీలతపుష్ప రెడ్డి, చిట్టెమ్మ లాల్ రెడ్డి, రాధా రాణి రెడ్డి, సత్తెమ్మ, గంగమ్మ, అభినందనలు తెలియజేశారు అసోసియేషన్ సభ్యులు యువజన నాయకులు మోహనా చారి కుటుంబ సభ్యులు గణనాధునికి ఘనంగా పూజలు, బేరి శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, డీజే భవన్, రాజు, అశోక్, సాయిచంద్, సలీం, భేరి చంద్రశేఖర్ యాదవ్, వెంకన్న, మరియు కాలనీ పెద్దలు మహిళా సోదరులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని చిన్నారులకు చప్పట్లతోని హర్ష ధనులతో ఆశీర్వదించారు.

## తగ్గేదేలే.. భారీగా పెరుగుతున్న బంగారం ధరలు.. హైదరాబాద్, విజయవాడలో తులం ఎంతుందంటే..

బంగారం ధరలు నాన్ స్టాప్‌గా పెరుగుతూనే ఉన్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ట్రేడ్ అవుతున్నాయి. అంతేకాకుండా వెండి ధరలు కూడా పసడి బాటలోనే కొనసాగుతున్నాయి. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు కొనసాగుతుంటాయి..ఎఅయిఖుఖుఖుఖు%: బంగారం ధరలు నాన్ స్టాప్‌గా పెరుగుతూనే ఉన్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ట్రేడ్ అవుతున్నాయి. అంతేకాకుండా వెండి ధరలు కూడా పసడి బాటలోనే కొనసాగుతున్నాయి. వాస్తవానికి బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు కొనసాగుతుంటాయి.. కొన్నిసార్లు ధరలు పెరిగితే.. మరికొన్ని కొన్నిసార్లు తగ్గుతూ వస్తుంటాయి.. అయితే.. అంతర్జాతీయంగా నెలకొన్న యుద్ధ వాతావరణం, అనిశ్చితి, ట్రంప్ సుంకాల ప్రభావంతో ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. తాజాగా.. కూడా పసిడి, వెండి ధరలు పెరిగాయి.. సెప్టెంబర్ 2 2025 మంగళవారం ఉదయం ఆరుగంటల వరకు నమోదైన ధరల ప్రకారం.. దేశియంగా బంగారం, వెండి ధర స్వల్పంగా పెరిగింది.దేశీయంగా బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ.10 మేర ధర పెరిగి.. రూ.1,05,890 గా ఉంది.22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.10 మేర ధర పెరిగి.. రూ.97,060 కి చేరుకుంది.వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,26,100లుగా ఉంది.
అయితే, ప్రాంతాల వారిగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.1,05,890 ఉంటే.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.97,060 ఉంది. కిలో వెండి ధర రూ.1,36,100 గా ఉంది.

# ప్రజాసంస్కృతిని పెంపొందించే సాహిత్యం రావాలి



'సంస్కృతి' అంటే ఒక ఒక జాతి జీవన విధానం. ఇంగ్లీషులో సంస్కృతిని 'కల్చర్' అంటారు. కల్చర్ (సంస్కృతి) లాటిన్ పదం కల్చుర లేదా కొలెరె నుంచి వచ్చింది. దీని అర్థం 'సాగు'. కోలెరె అనే పదం అర్థం 'పండించడం'. దీనిని బట్టి ఈ పదాలు వ్యవసాయం చేయడం నుంచి ఉద్భవించాయని తెలుస్తుంది. ఒక సమాజంలో ఉన్న పద్ధతులు, నిర్మాణాలు, వ్యవస్థలు ఆ సమాజం యొక్క సంస్కృతిని సూచిస్తాయి. మధ్య యుగాల్లో సంస్కృతి అంటే భూమిని సాగు చేసే విధానం. పునరుజ్జీవనోద్యమంలో 'పండించిన' మనిషి వికాసంగా మారింది. అవి సాహిత్యం, లలిత కళలకు సంబంధించినదిగా మారింది. 19వ శతాబ్దంలో, సంస్కృతిలో మంచి, మర్యాదలు, ఆచారాలు కలిశాయి. ఇప్పుడు సంస్కృతిలో విలువలు, నమ్మకాలు, భాష, సమాచార వ్యవస్థలు కూడా వచ్చి చేరాయి. సంస్కృతి డైనమిక్‌గా ఉంటుంది. అంటే సంస్కృతిలోని అంశాలు రూపాంతరం చెందుతాయని అర్థం. అవి ఇతర సంస్కృతుల ప్రభావానికి లోనవుతాయి కూడా. సంస్కృత భాషలో 'సంస్కృతి' అంటే 'సంస్కరణ చెందిన విషయం' అని అర్థం. సంస్కరణకు అర్థం చెడులో ఎంతో కొంత తగ్గించడం. ఆచారాలలో జరుగుతున్న చెడు పద్ధతులను కొంత మంచి మార్పు చేయాలని భావించేవారు సంస్కర్తలు. బ్రిటన్‌కు చెందిన ఎడ్వర్డ్ టైలర్ ప్రకారం సమాజంలో మానవులు అలవర్చుకున్న జ్ఞానమూ, నమ్మకాలూ, కళలూ, నీతులూ, చట్టాలూ, ఆచారాలు, అలవాట్లు, నైపుణ్యం, అవకాశం – ఈ విషయాలన్నింటినీ కలుపుకుని, ఆ సమాజం 'సంస్కృతి'గా నిర్వచించారు. టైలర్ దృష్టిలో సమాజం 'వర్గాల సమాజం' కాదు. వర్గభేదాల సంగతి అతనికి తెలియదు. యునెస్కో ప్రకారం ఒక సమాజానికి లేదా సమూహానికి చెందిన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, లౌకిక, వైజ్ఞానిక, భావోద్వేగ అంశాలు ఆ సమాజపు సంస్కృతి అవుతాయి. ఒక సమాజం చేసిన, వాడిన పరికరాలు, నిర్మించిన కట్టడాలు, వారి సంగీతం, కళ, ఆహారం, శిల్పం, చిత్రం, నాటకం, నాట్యం, సినిమా – ఇలా సమాజపు జీవన విధానం ఆ సమాజపు సంస్కృతి అంటాం. ఒక సమాజంలో ఉన్న వస్తు వినియోగం, సంపన్నత, జానపద వ్యవహారాలు కూడా సంస్కృతిగా భావింపబడతాయి. వస్తువుల వినియోగమే కాకుండా ఆనాటి ఉత్పత్తి విధానం, వాటిని గురించిన దృక్పథం, సమాజంలో ఆ వస్తువులతోపాటు పెనవేసుకొని పోయిన సంబంధాలు, ఆచారాలు కూడా సంస్కృతి లోనివే. కనుక కళలు, విజ్ఞానం, నైతికత కూడా సంస్కతి కిందకు వస్తాయి. ప్రపంచీకరణలో భారతీయ సంస్కృతి శరవేగంగా మార్పులు చెందుతోంది. ఏ జాతి సంస్కృతి అయినా ... దేని విశిష్టత దానిదే. కొందరు తమకు నచ్చిన కొన్ని అంశాలను ప్రమాణంగా పెట్టుకొని ఒక సంస్కృతి కంటే మరొక సంస్కతి గొప్పదని తీర్మానిస్తుంటారు. ఇది సరైన దృక్పథం కాదు. కవి బాలగంగాధర తిలక్ అన్నట్టు– 'యుగయుగానికి స్వభావం మారుతుంది/ అగుపించని ప్రభావాలకు లొంగుతుంది/ ఏ దేశ సంస్కృతి అయినా ఏనాడూ కాదొక స్థిరబిందువు / నైక నదీనదాలు అదృశ్యంగా కలిసిన అంతస్సింధువు'. ఉత్పత్తిక్రమం, ఉత్పత్తి సంబంధాలు సమాజ స్వరూపాన్ని నిర్ణయిస్తాయని మార్క్సిస్టులు భావిస్తారు. సమాజంలో ఉత్పత్తిదారుల అవసరాలకు సరిపడా సంపద మిగిలితే అది సంస్కృతి నిర్మాణానికి, పెంపుదలకూ మూలమవుతుంది. ఆయా కాలాల్లో అలాంటి మిగులు ఉత్పత్తి ఉండబట్టే చైనాగోడ, ఈజిప్టు పిరమిడ్లూ నిర్మించటం సాధ్యమైంది. మిగులు ఉత్పత్తిని చేజిక్కించుకున్న పాలకుల సంస్కృతే పాలితుల సంస్కృతిగా ప్రచారంలోకి రావటం చరిత్రలో చాలాసార్లు జరిగింది. చరిత్రలో భాగమే సంస్కృతి. సంస్కృతి నీడలా దానిని వెన్నంటి వుంటుంది. సంస్కృతికి సామ్రాజ్యవాదానికి గల గాఢమైన సంబంధాన్ని ఎడ్వర్డ్ డబ్ల్యు సెయిర్ కల్చర్ అండ్ ఇంపీరియలిజం అనే పుస్తకంలో విపులంగా చర్చించారు. ఆయన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఇంగ్లీషు తులనాత్మక సాహిత్యాలను బోధించే ప్రొఫెసర్. సంస్కృతిలో రెండు అంశాలు ప్రాధాన్యం వహిస్తాయని ఆయన అంటారు. కళలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక విభాగాల్లో సమాజం సాధించిన అభివృద్ధి మొదటి అంశమైతే, రెండవది మానవుల అభిరుచి సున్నితమైన విషయాల్లో పెంపొందటం. కక్షలు కార్పణ్యాలతో నిండిపోయిన సమాజంలో సుఖశాంతుల్ని నెలకొల్పటం, సరైన సామాజిక అభిరుచుల్ని పెంపొందించటమే సంస్కృతిగా మేథ్యూ ఆర్నాల్డ్ భావించాడు. సామ్రాజ్యవాదం ఇప్పుడు 'సబాల్టరన్ స్టడీస్'ను ప్రోత్సహించటం పేరిట వివిధ జాతులు తమ మూలాలను అన్వేషించి, తెలుసుకొని, తమ జాతుల ఐడెంటిటిని నిలబెట్టుకోవాలని ప్రచారం చేస్తున్నది. ప్రపంచాన్ని చీలదీసే ప్రయత్నంలో అపారమైన నిధుల్ని కుమ్మరిస్తోంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో నిధులు యువతరాన్ని ఎక్కువగానే ఆకట్టుకుంటున్నాయి. దీనివల్లే నేడు అనేక అస్థిత్వ వాదాలు పుట్టుకొచ్చాయి. నూరేళ్ల సామ్రాజ్యవాదం తన సంక్షోభాన్నుంచి బయటపడటానికి ప్రపంచీకరణ ప్రక్రియను ప్రారంభిస్తే అది ఢిల్లీ నుండి పల్లె వరకు పేద, మధ్య తరగతి ప్రజానీకాన్నేకాక, భౌతిక విలాసాల్లో బతికేస్తున్న సంపన్న వర్గాల్లో కూడా మనశ్శాంతి లేని సాంస్కృతిక సంక్షోభాన్ని సృష్టించింది. టీవీ సీరియళ్ల నిండా కోటీశ్వరుల కుటుంబాలే దర్శనమిస్తాయి. అవి ఎప్పుడూ పగతో, ప్రతీకారంతో, పోటీ, ఈర్ష్యాసూయలతో, పచ్చి స్వార్థంతో రగిలిపోతూ వుంటాయి. మౌఢ్యాలతో మునిగితేలుతుంటాయి. భయంకరమైన కుళ్లు సంస్కృతిని దేశమంతా వెదజల్లుతుంటాయి. కాకుంటే దాని ప్రభావం నుంచి బయటపడాలంటే 'ప్రపంచీకరణ' విలువలను తిరస్కరించే ప్రత్యామ్నాయ సంస్కృతికే సాధ్యపడుతుంది. ఒక కవి ప్రస్తుత పరిస్థితుల్ని ఇలా చెపుతాడు : 'వేల మైళ్ల దూరంలో మనిషికి మనిషికీ మధ్య ఇంటర్నెట్/ ఒకే గదిలో మనసుకూ మనసుకూ మధ్య వేల మైళ్లు'. ఇదీ నేటి వర్తమాన సంస్కృతి ! గ్రామాల్లో, పట్టణాల్లో, పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో ప్రపంచీకరణ సంస్కృతి వెలుగులు నింపిందా, చీకట్లు పంచిందా చర్చించుకుంటేగానీ మనమెక్కడ ఉన్నామో అర్థం కాదు. మానవీయ విలువలైన కరుణ, దయ, జాలి, సాటి మానవుల పట్ల సానుభూతి, సంఘీభావం పెరిగాయా, తరిగాయా ఆలోచించాలి. కుటుంబ జీవితంలో భార్యభర్తల మధ్య, అత్తాకోడళ్ళ మధ్య, తల్లితండ్రులు బిడ్డల మధ్య సంబంధాల్ని ఏ విలువలు నడిపిస్తున్నాయో అవి కుటుంబ సౌఖ్యాన్ని పెంపొందిస్తున్నాయో లేదో పరిశీలించాలి. భాష అనేది సంస్కృతిలో ఒక ముఖ్యమైన అంశం. తమ తమ భావోద్వేగాలను ప్రజలు తమ మాతృభాషలోనే మనస్ఫూర్తిగా ఇతరులకు తెలియ చేయగలుగుతారు. వీటిని పరాయి భాషలో అంత శక్తివంతంగా వ్యక్తీకరించలేరు. కెన్యా రచయిత గూగీవా థియాంగో చెప్పినట్లు తుపాకీ శరీరాన్ని వశపరుచుకుంటుంది. భాష ఆత్మను వశపరచుకుంటుంది. ఇది మనభాషా సంస్కృతుల పరాయీకరణ గురించి తెలుపుతుంది. ఉదాహరణకు మమ్మీ, డాడీ, ఆంటీ, అంకుల్ అనేవి పరాయి భాషా పదాలు. అమ్మా, నాన్న అనే పదాలకున్న శక్తి మమ్మీ, డాడీలలో ఉండదు. అవి కేవలం పిలుపులుగానే ఉంటాయి. పెద్దమ్మ, చిన్నమ్మ, పిన్ని, బుల్లెమ్మ, అత్త, మేనత్త అన్న రకరకాల బంధుత్వాలకు తెలుగులో విడివిడిగా పదాలుండగా ఇంగ్లీషులో 'ఆంటీ' అనే పదం ఒక్కటే ఉంది. పెదనాన్న, బాబాయి. చిన్నాన్న, మామ, మేనమామలకు బదులుగా ఇంగ్లీషులో అంకుల్ అనే పదం ఒక్కటే ఉంది. ఫలితంగా ఆ ఇంగ్లీషు పదాలు వాడుతున్న సందర్భంలో భావం ఖచ్చితంగా వ్యక్తీకరింపబడదు. ఆంటీ, అంకుళ్ళ సంతానమంతా ఇంగ్లీషులో 'కజిన్స్' అవుతారు. తెలుగులో అయితే అన్న, తమ్ముడు, అక్క, చెల్లెలు, వదిన, మరదలు, భావ, బావమరిది ఇలా బహుముఖం గా ఉంటాయి. ఇది బంధు సంబంధాల్లో ఎక్కువ ఖచ్చితత్వాన్ని తెలుపుతుంది. 'ఆంటీ', 'అంకుల్' పిలుపుల్లో ఈ ఖచ్చితత్వం లేక, మన సంబంధాలు పరాయీకరణ చెందుతాయి.

అభ్యుదయవాదులు సమాజ ప్రయోజనం కోసం కళారూపాల్ని, సాహిత్యాన్ని ఉపయోగించాలని అన్నప్పుడు... సంప్రదాయవాదులు దాన్ని ప్రచారం కోసం చేస్తున్న కళలుగా చిత్రిస్తుంటారు. వందల సంవత్సరాలుగా కుప్పలు తెప్పలుగా వచ్చిన భక్తి సాహిత్యం కూడా భక్తి ప్రచారమే. భాగవతం వైష్ణవ మత ప్రచారం కోసమైతే, బసవ పురాణం శైవమత ప్రచారం కోసం రాశారు. బైబిలు క్రైస్తవ మత ప్రచారం కోసమైతే, ఖురాన్ ఇస్లాం మతం ప్రచారం కోసం రాశారు. అందువల్ల అభ్యుదయకరమైన మానవీయ సంస్కృతి నుంచి పెంపొందించే సాహిత్యాన్ని ప్రచారసాహిత్యమని కొట్టి పారేయడం సరైంది కాదు. సాహిత్యంలో, సినిమాల్లో అశ్లీల, భయానక అద్భుత ఘటనలు చొప్పించి ధనార్జన చేయడంతో పాటు వాటిని అపురూప కళాసృష్టిగా చలామణీ చేయడం నిత్యమూ గమనిస్తున్నాం. అలాంటప్పుడు సమాజశ్రేయస్సు కోసం, ఒక ఉన్నతమైన సమసమాజం కోసం సాహిత్య సృష్టి, కళా ప్రదర్శనలు దోహదపడితే వాటిని స్వాగతించాలి. మరింతగా విస్తృతపరచాలి. పెట్టుబడిదారీ సమాజంలో కళల్ని 'మార్కెట్' సంస్కృతిలోకి లాగేస్తున్నారు. సినీరంగ ప్రముఖులంతా కళాకారులే. కానీ వారు తమ రంగాన్ని 'వ్యాపారం'గా, 'పరిశ్రమ'గా గర్వంగా చెప్పుకుంటారు. ఆటలు కూడా (ఉదా. క్రికెట్, టెన్నిస్) వ్యాపారంగానే మారిపోయాయి. వ్యాపార సంస్థలకు ప్రచార సాధనాలు అయిపోయాయి. పెద్ద పెద్ద కంపెనీలు మహిళల సౌందర్యాన్ని వస్తువుల అమ్మకానికి వినియోగించుకుంటు న్నాయి. అందాల పోటీల నిర్వహణ వెనుక వున్నది కూడా ఈ వ్యాపార సంస్కృతే. కాబట్టి ఏ పదజాలం వెనుక ఎలాంటి భావజాలం దాగుందో గ్రహించాలి. ప్రచారకళల పేరుతో ప్రజాకళల్ని తక్కువ చేసే సంస్కృతిని వ్యతిరేకించాలి. అదే సందర్భంలో శిల్పనైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారా ప్రజాకళలను పదును పెట్టుకోవాలి. ఫ్రెంచ్ సామాజిక శాస్త్రవేత్త పియర్ బోర్డియు ప్ర కారం ... 'విద్య ఆధిపత్య తరగతి సంస్కృతిని శాశ్వతం చేస్తుంది'. దీన్నే అతను 'సాంస్కృతిక పునరుత్పత్తి' అన్నాడు. మన సమాజంలో ఆధిపత్య వర్గాల సంస్కృతి, లింగ అసమానత, ఇతర సామాజిక సంస్కృతి లక్షణాలు యువతరాలనికి బదిలీ చేయబడుతుంటాయి. దీన్ని గుర్తించి సరైన ప్రజా సంస్కృతి వ్యాప్తికి సాహిత్యకారులు, అభ్యుదయవాదులు కృషి చేయాలి

# వేకువ పిట్ట



నాయన ఎప్పుడు లేచిండో
దంతావధానం కానిచ్చాడు
నులక మంచం గుడిసెకు ఆంచాడు.
నాగలి నాయన భుజం మీద ఎక్కి కూర్చింది
తలకి తలపాగా వేకువ పిట్టకు శ్రీరామ రక్ష
రాళ్ళు రప్పలు ముళ్ల కంపలు ఎదురైనా
తొక్కుకు పోతున్నాడు.
గాయాలైన రక్తం కారుతున్నా
బాధ మెలిపెడుతున్నా
అడుగుల సవ్వడి ఆగదు
చేనుగట్టు మీద పాదం మోపేవరకు.
బురద పూల కోసం
చెమట చుక్కల సేద్యం చేస్తాడు
వెన్నెముక అరిగే వరకుదపాటు పడతాడు.
విల్లు విరిచిన బాణం తానౌతాడు
చీడపీడలు అరికడతాడు
పసిడి రాసులు
కళ్ల చూడాలి అనుకుంటాడు.
అతివృష్టి అనావృష్టి రక్కసులు
పిలవని పేరంటాలు
నాయన పాలిట రాక్షస పుండ్లు.
యుద్ధ క్షేత్రంలో గెలిచినా
మద్దతు ధర దొరకదు
అప్పుల ఊబిలో
కూరుకపోక తప్పడంలా
వ్యవసాయం ఎక్కిరించక మానడంలా.

# భూమిని మాటాడనివ్వు ..

మనమింకా బతికే వున్నామా ?
ఇదేదో భేతాళుని
భుజాన వేలాడే రాజు ప్రశ్న కాదు
వాదనలు ముగిసిన వేళ
వాడొక్క మాటతో ఫుల్ స్టాప్
పెట్టేసే వేళఅటూ ఇటూగా సరిపెట్టుకుంటే
నువ్వూ నేనూ కోల్పోయేదేమీ లేదు
వాడి తుపాకీ మొన ముందు
వారి మానం ఛిద్రమైన వేళ
కోర్టుల ముందు
నగంగా నిలబడిన
తల్లులను వంచించిన
నీ న్యాయం
నీకు నైతిక విజయమా?
కోల్పోయిన మానానికి
కళ్ళు లేని న్యాయం
ధర కడుతుందా?
తాను రుజువు చేయలేని
ఆ పదముగ్గురినీ
వాకపల్లిలో నిలబెడితే
న్యాయమేదో బిగ్గరగా
వినబడేది కదా?
పదారేళ్ళ నీ విచారణకు
తమ కొంగు చివర
కట్టుకున్న దమిడీ బిళ్ళ
ఫీజు చెల్లుబడేయ్యేది కదా
నల్ల గౌను పోలీసూ?
తిప్పి తిప్పి
నువ్ వాళ్ళు చదవమన్న
తీర్పు చదివి
కళ్ళు తుడుచుకుంటే
పోయిన మా నెత్తుటి ముద్దుబిడ్డ
డానియెల్ ప్రశ్న నీకెరుకవుతుందా?
భూమిని మాటాడనివ్వు
సత్యమేదో సూరీడు
ప్రకటిస్తాడు !

# యాసభాషల సమాహారం వ్యాకరణం

**యాసభాషల సమాహారం వ్యాకరణం 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. 'సామాన్యుడు మాట్లాడే భాషలో ఏయే క్రమాలను పాటిస్తున్నాడో, వాక్యాలను ఎన్ని రకాలుగా నిర్మిస్తున్నాడో గమనించి సూత్రీకరించే 'వ్యాకరణం' కావాలి. ఈ సూత్రీకరణ ఇవాళ మనం మాత్రమే చేసుకుంటున్నది కాదు. వ్యాకరణాన్ని వృద్ధి చేసేది భాషా శాస్త్రవేత్తలు కారు. భాషా సాహిత్యాలు బోధించే అధ్యాపకులూ కారు. పైగా కుహనా భాషా శాస్త్రవేత్తలు, రచయితలు కొందరు అసలు వ్యాకరణమే లేదని బుకాయించవచ్చు.**

లేదా ఏదో మెలిక పెట్టి ఉన్న వ్యాకరణాలకు సరైన ప్రచారం చేయనీయకుండా, విలువ తగ్గేలా అడ్డు పడుతుండవచ్చు. వారి భ్రమలను సమాజంపై రుద్దే ప్రయత్నమూ చేయవచ్చు. ఇలా కుయుక్తులు పన్నేవారు 'వ్యాకరణం' రాయబోయి విఫలమైనవారై ఉండాల'ని ఆధునిక ఆంగ్ల వ్యాకరణ వేత్త ప్రొఫెసర్ హెూలడే క్యాణించారు.

ఓ పరదేశీయుడు మన మధ్యలోకి వచ్చి తన అనుభవాలను గుదిగుచ్చి చెప్పగా.. ఎందరికి జ్ఞానోదయం కలిగిందన్నది ప్రశ్నార్థకమే! కానీ, మన తెలుగు గడ్డ మీద ఇదే వాస్తవం నాలుగు దశాబ్దాలుగా జరుగుతున్నా నేటికీ మన విశ్లేషకులు సరిగ్గా స్పందించకపోవడం ఎంత దారుణం?

నిజమైన విద్వాంసుని దార్శనికత అన్ని కాలాల్లోనూ, విపత్కర పరిస్థితుల్లోనూ చెక్కుచెదరక నిలిచి ఉంటుంది. దీన్నే 'అమోఘం', 'ఆచంద్రార్కం' అని మన పెద్దలంటారు. అలాంటి అమోఘమైన 'వ్యావహారిక భాషా వ్యాకరణాన్ని శేముషి వ్మాయ మహాధ్యక్ష డాక్టర్ వడ్లమూడి గోపాల కృష్ణయ్య ఎంతో దార్శనికతతో తెలుగు జాతికోసం రచించారు. ఇప్పుడు యాసా ప్రయుక్త రాష్ట్రాలుగా వేరైన తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోని తెలుగు భాష చదివే విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నది అతిశయోక్తి కాదు!వడ్లమూడి గోపాలకృష్ణయ్య తన 28వ ఏట అంటే 1956–57 మధ్యకాలంలో ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల్లోనూ తిరిగి, యాస భాషలన్నిటినీ క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. 1474 వాడుక భాషా సూత్రాల తో వ్యాకరణ గ్రంథం రచించారు. ఈ గ్రంథంలో పది (1.సంజ్ఞా పరిచ్ఛేదం, 2.సంధి పరిచ్ఛేదం, 3.శబ్ద పరిచ్ఛేదం, 4.కారక పరిచ్ఛేదం, 5.సమాస పరిచ్ఛేదం, 6.తద్ధిత పరిచ్ఛేదం, 7.క్రియాపరిచ్ఛేదం. 8.కృదంత పరిచ్ఛేదం, 9.వాక్యపరిచ్ఛేదం. 10.ప్రకీర్ణక పరిచ్ఛే దం) సూత్రాలను విపులీకరించారు. విశేషమేమం టే 'వక్ష్య మాణ విధి' చేత పదశబ్ద విభజన చేసి అనేక తెలంగాణ, ఆంధ్ర పదాలకు సూత్రాలు రచించారు. ఇదే ఆయన విశేష కృషికి తార్కాణమైంది.

**సూత్రాలు ఎలా ఉన్నాయంటే?**

వాడుక భాషా వ్యాకరణ గ్రంథంలోని సూత్రాలను కొన్నింటిని ఇక్కడ విపులీకరించాల్సి ఉన్నది. మన ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ చలామణిలో ఉన్నది 'రాజు శబ్దం', 'సంజ్ఞా పరిచ్ఛేదం' ప్రకారం 'దంత్యయుక్తం రాజు శబ్దం' అని వడ్లమూడి వారు సూత్రీకరించి..

రాజు శబ్దం సంస్కృత సమమే అయినా ఇకారాంతం కాకపోయినా దానికి పరంలో బహువచనం లేకపోయినా దంత్యయుక్తంగా కనిపిస్తున్నదని తాత్పర్యమిచ్చారు. ఉదాహరణగా 'రాజు–రాజులు–రాజును–రాజు చేత–రాజుకు' అన్న శబ్దాలిచ్చారు. ఇలాంటి అన్యభాషా పదాలెన్నో మన భాషలో లీనమైపోవడం వల్ల ప్రామాణికత ప్రాధాన్యాలు తగ్గే అవకాశం లేదు.

'నవలాదులు' గురించి వచ్చే ప్రస్తావనలో%ా %'దేశ్యా లైన నవలాదుల తుది దీర్ఘానికి హ్రస్వ అరుదుగా వస్తుంది' అని సూత్రం చెప్పారు. ఇందులో 'నవలా %--% నవల -నేజా - నేజ -లకోరీ -లకోరి - తేజీ -- తేజ' మొదలైనవి నవలాదులుగా విపులీకరించారు ఆయన.

'ఆనికి 'క' కారానికి ద్విత్వం విభాష' అన్న సూత్రరీత్యా 'ఆనికి–అనిక్కి' అంటూ వడ్లమూడి ఉభయ యాసా శబ్దాలకూ సమపీఠం చూపారు. 'పెండ్లి'–'పెళ్ళి' శబ్దాలకు రెండు వేర్వేరుగా




చక్కని సూత్రాలు కట్టారు. తొలుత తెలంగాణలో చలామణి అయ్యే 'పెండ్లి' శబ్దాన్ని గమనిస్తే%ా% 'బహువచన పరమైతే 'పెండ్లి' శబ్దానికి బిందు పూర్వక 'దు' వర్ణం ఆగమంగా వస్తుంది' అని సూత్రీకరించారు. పెండ్లిందులు ఉత్వలోపం పెండిండ్లు– డాకు 'ళా' దేశం బిందులోపం –పెండ్లిళ్లు పెండిండ్లతో పెండ్లిళ్లతో పెండ్లిండ్లలో పెండ్లిళ్లలో–అని వివరణిచ్చారు.

ఆంధ్ర యాసలో వచ్చే 'పెళ్ళి' శబ్దాన్ని తీసుకుం టే– 'పెండ్లి డాకు 'ళా' దేశం విభాష' అని సూత్రీకరించి, పెండ్లి–పెళ్ళి–'ళా' దేశావస్థలో బిందులోపం నిత్యం–పెళ్లిళ్లుగా చూపారు. ఇక్కడ ప్రస్తుత పరిస్థితుల ప్రకారం 'పెళ్ళిళ్ళు' శబ్దం మాత్రం ఉభయ యాసభాషల్లోనూ ప్రబలంగా నాటుకుపోయి ఉందన్నది గమనార్హం.

నుడుల గురించి వచ్చే ప్రస్తావనలో%ా% 'కొన్ని నుడుల ఆది మధ్య మాంతాల అత్వానికి ఇత్వం బహుళంగా వస్తుంది' అని సూత్రం చెప్పారాయన. ఈ సూత్ర రీత్యా ఆది:–దబ్బడ–దిబ్బడ–టంగణా–టింగణా, మధ్య:–తడక–తడిక–నరయు–నరియు–నెరయు–నెరియు,అంతం:–చిన్న–చిన్ని–పోలిక–పోలికి. మరి కొన్ని నుడులకు మధ్యమాంతాల్లో అత్వానికి ఉత్వం బహుళంగా వస్తుందని సూత్రీకరించారు.. మధ్య: –నడచు–నడుచు–నడవడి–నడువడి–చదను–చదును., చలవ–చలువ–నలగు–నలుగు అంటూ పద వ్యుత్పత్తి భేదాలు చూపారు.

'కొన్ని పదాది మధ్యమాల్లో అత్వానికి ఎత్వం బహుళం' అన్న మరో సూత్రంలో%ా% ఉదాహరణగా ఆది:–గడ–గెడ–గడ్డ–గెడ్డ–గంతులు–గెంతులు, –నమిలి–నెమిలి–మట్టె–మెట్టె, మయివడి–మెయివడి–రక్కాను–రెక్కాను పదాలిచ్చారు.

'కొన్నిచోట్ల పదాది మధ్యమాంతాల్లో ఇత్వానికి ఉత్వం బహుళం' అని సూత్రం చెప్పి, ఆది పదం ఉదాహరణగా.. ఇసుళ్లు–ఉసుళ్లు–ఇసుక– ఉసుక' అని వివరించారు. మధ్య: –మొగిలి–మొగులు–మొయిలు–మొయులు–అరిది–అరుదు.. అలికిడి–అలుకుడు–కానిక–కానుక–కుత్తిక–కుత్తుక, నాలిక– నాలుక–పిచ్చిక–పిచ్చుక అని పేర్కొన్నారు.

అందున వర్ణకాలకు ఒకానొకచోట ఉంచి ఉండులు అను ప్రయుక్తాలౌతున్నాయన్న సూత్రంలో.. నాకలోకం నందుంచి –నాకలోకం నందుండి నడానసుంచి నడాన నుండి, నడాన్నుంచి– నడాన్నుండి మొదలైన శబ్దాలు ప్రయుక్తాలవుతున్నాయని చూపారు.

'త్రికాదుల మీది కడ శబ్దం 'క' వర్ణానికి లోపం పూర్వ హ్రస్వానికి దీర్ఘం బహుళం' అన్న సూత్రం కింద%ా% అ–కడ–ఆడ–అక్కడ, ఈ–కడ–ఈడ–ఇక్కడ, ఏ– కడ–ఏడ–ఎక్కడ, ఆది శబ్దం చేత– పెందల–కడ–పెందలాడ–పెందలకడబీ తల–కడ–తలాడ–తలగడ ఇత్యాదులు గ్రాహ్యాలుగా వడ్లమూడి చూపారు.

'అద్విరుక్తాలైన తడవాదులు ప్రాయికంగా సంఖ్యా పూర్వకాలవుతాయి' అన్న సూత్రంలో..ఒకతడవ–రెండు తడవలు మొదలైనవి ప్రయుక్తాలవుతాయి.

ఇక్కడ తడవ–తూరి–తేప–సారి–మారు ఇత్యాదులు ఉభయ యాసల్లో నూ 'తడవాదులుగా' వడ్లమూడి పేర్కొన్నారు.

# తమిళనాట.. తెలుగు రుచుల ఊట





పక్కపక్కనే ఉన్నా రెండు బావుల్లోని నీళ్ల రుచులు వేరువేరుగా ఉంటాయి. ఇరుగుపొరుగే అయినా తమిళ వంటలకు, తెలుగు విందులకు ఎంతో తేడా. ద్రవిడ దేశపు సాంబారు ఇడ్లీ ఎంత నచ్చినా, రోజూ తింటే బోరే. మామిడికాయ తొక్కు మీదా, కారం పొడులూ, కజ్జికాయల మీదా ప్రాణం లాగుతూనే ఉంటుంది.

పక్కపక్కనే ఉన్నా రెండు బావుల్లోని నీళ్ల రుచులు వేరువేరుగా ఉంటాయి. ఇరుగుపొరుగే అయినా తమిళ వంటలకు, తెలుగు విందులకు ఎంతో తేడా. ద్రవిడ దేశపు సాంబారు ఇడ్లీ ఎంత నచ్చినా, రోజూ తింటే బోరే. మామిడికాయ తొక్కు మీదా, కారం పొడులూ, కజ్జికాయల మీదా ప్రాణం లాగుతూనే ఉంటుంది. చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లకు ఆ లోటు ఏమాత్రం తెలియకుండా చేస్తున్నారు 'ఆంధ్రా డెలికసీ' యజమాని సౌజన్య ధనాల. తమ తెలుగు రుచుల విశేషాల్ని 'జిందగీ'తో పంచుకున్నారిలా తరాల క్రితమే చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లం మేం. మా వారిది కర్నూలు జిల్లా బనగానపల్లె. ఆయన ఇక్కడే ఐటీలో ఉద్యోగం చేస్తారు. నిల్వ పచ్చళ్లు పెట్టడంలో, పొడులు చేయడంలో చేయితిరిగిన మనిషి మా అత్తగారు. మా కోసం రకరకాల పదార్థాలు చేసి పంపేవారు. వాటిని మేం తినడమే కాదు, చుట్టుపక్కల వాళ్లకూ పంచేవాళ్లం. వాళ్లంతా ఆ రుచిని ఎంతగానో మెచ్చుకునేవారు. నేను న్యూజిలాండ్‌లో ఎంబీఏ చేశాను. గతంలో ఓ ఐటీ కంపెనీ హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసేదాన్ని. పని ఒత్తిళ్లు, వృత్తి పట్ల అసంతృప్తి కారణంగా.. రెండేళ్లకన్నా ఎక్కువ కాలం కొనసాగలేక పోయాను. ఉద్యోగానికి స్వస్తి పలికాను. తొలినుంచీ నాకు సొంతంగా వ్యాపారం చేయాలని ఉండేది. దాంతో మా అత్తగారు పంపే పచ్చళ్లు, పొడులు, పిండివంటలను ఓ బ్రాండ్ కింద అమ్మితే ఎలా ఉంటుంది? అనిపించింది. ఆయనకూ ఐడియా నచ్చడంతో అత్తగారితో మాట్లాడాం. ఆవిడ కూడా ఉత్సాహం చూపారు. అలా, 2017లో 'ఆంధ్రా డెలికసీ' ప్రారంభించాం.

మంచి ఆదరణ

నలుగురికీ తెలిసేలా ఒక బ్రాండ్ సృష్టించడంలోనే ఏ వ్యాపార విజయమైనా దాగి ఉంటుంది. అందుకే తొలి రోజుల్లో ఎక్కడ ఎగ్జిబిషన్ జరిగినా మా ఉత్పత్తులతో వెళ్లేవాళ్లం. సింగపూర్ వరకూ తీసుకెళ్లాం. ఇంకా కావాలంటే ఆన్‌లైన్ ఆర్డర్ పెట్టుకోవచ్చని చెప్పేవాళ్లం. అయితే, దీనివల్ల పదార్థాలు బాగా వృథా అయ్యేవి. ఒకసారి పాతిక కేజీల దాకా పచ్చడి మిగిలిపోయింది. అనాథా శ్రమంలో ఇచ్చాం. తర్వాత నుంచి ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లాంటి వేదికల ద్వారా ప్రకటనలు చేశాం. ఆ ప్రచారం విజయవంతమైంది. మా సంస్థ ద్వారా ఆవకాయ, గోంగూర, ఉసిరికాయ పచ్చళ్లతో పాటు.. పప్పుల పొడి, నల్లకారం, గవ్వలు, పూత రేకులు, హల్వా లాంటివి అమ్ముతున్నాం. వెబ్‌సైట్‌లో వీటి వివరాలు ఉన్నాయి. అవి కాకుండా వంకాయ, చిక్కుడుకాయ, క్యాలీ ఫ్లవర్ తదితర కూరగాయలతోనూ నిల్వ పచ్చళ్లు పెడతాం. నెలకు కనీసం పాతిక కిలోల పచ్చళ్లు విక్రయిస్తాం. అన్నీ కలిపి లక్షా లక్షన్నర దాకా అమ్మకాలు జరుగుతాయి. కృష్ణాష్టమి, దసరా, దీపావళిలాంటి పండుగలప్పుడు విభిన్న రకాల స్వీట్ల కలగలుపుగా మేం అందించే స్పెషల్ ప్యాక్‌లు చాలా మందికి నచ్చుతున్నాయి. అమెరికా, దుబాయ్, సౌతాఫ్రికాలాంటి చాలా దేశాలకూ పార్సిల్స్ పంపుతున్నాం. ప్రస్తుతం ఉన్న మా స్టోర్‌ను మరింత పెద్దది చేసి సాయంత్రాలు పునుగులు, మిర్చీబజ్జీ, ఉగ్గాణి లాంటివి అమ్మాలనుకుంటున్నాం. చెన్నపట్నం ప్రజలకు మరిన్ని తెలుగు రుచులను అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. 'మీ మిఠాయిలు రుచి చేసిన ప్రతిసారీ సొంతూరికి వెళ్లిన భావన కలుగుతుంది' అంటుంటారు చాలామంది.

# అందరి కోసం.. ఓ యంగ్ సైంటిస్ట్!




ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి. గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే..

ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి. గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే.. హైదరాబాద్‌లోనివైద్య విద్యార్థులకు తాను తెలుసుకున్న విషయాలను బోధిస్తున్నది. ఆ సేవలకు గానుఇటీవల ఢిల్లీ ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా యంగ్ సైంటిస్ట్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ కర్పూరం గోవతి నిఖిల తన ప్రయాణాన్ని 'జిందగీ'తో పంచుకున్నదిలా%ొా

%ఆడపిల్లలను గౌరవంగా చూసే వృత్తిలోనే స్థిరపడాలని చిన్నప్పటి నుంచీ ఉండేది. అంతటి గౌరవం వైద్యులకే దక్కుతుంది. డాక్టరు కనిపిస్తే జనం చేతులెత్తి మొక్కుతారు. మా తాతయ్య కూడా 'నువ్వు డాక్టర్ కావాలి. నేను నీకు తలుపు తీయాలి%ొా%' అని ఎప్పుడూ చెప్పేవారు. డాక్టర్ అయితే లేనివాళ్లకు సాయపడవచ్చనీ అనేవారు. అలా నా మనసులో వైద్యవృత్తి మీద గొప్ప భావన ఏర్పడింది. అయితే, ఎంబీబీఎస్ చదవడం కష్టమని నా తల్లిదండ్రుల అభిప్రాయం. నాకేమో మెడికల్ ఫీల్డ్‌కు రావాలని కోరిక. అందుకే, ఎలాగోలా ఇంట్లో వాళ్లను ఒప్పించి ఉస్మానియా యూనివర్సిటీలో ఆడియాలజీ కోర్సులో చేరాను. అక్కడే పీజీ కూడా పూర్తి చేశాను. వెంటనే, మేదాంత హాస్పిటల్స్ నుంచి ఫోన్ వచ్చింది. మన దేశంలో ఎయిమ్స్ తర్వాత అంతపెద్ద దవాఖాన అదే. ఉద్యోగమే కాదు, రీసెర్చ్ చేసేందుకు కూడా ఎన్నో అవకాశాలు ఉంటాయి. కానీ అది ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌లో ఉంది. అంత దూరమంటే ఇంట్లో ఒప్పుకోరని భయం. అందుకే, ఢిల్లీ చూద్దామన్నట్టు అమ్మమ్మను తీసుకొని వెళ్లాను. అక్కడికి వెళ్లాక ఆ వాతావరణం నాకెంతో నచ్చింది. దాంతో, అమ్మానాన్నలను ఒప్పించి చేరిపోయాను.

ఆరువేల మందికి సేవ..

మేదాంత నా కెరీర్‌ను మలుపు తిప్పింది. రకరకాల సమస్యలతో పేషెంట్లు వచ్చేవారు. ముక్కులో నుంచి ఆహార పైపులు వేసుకున్న వాళ్లూ కనిపించేవారు. వాళ్లలో చాలామంది డిస్‌ఫేజియా అనే సమస్యతో బాధపడుతున్నారని అక్కడికి వెళ్లాకే తెలిసింది. డిస్‌ఫేజియా అంటే మింగడంలో ఇబ్బంది. నరాల సమస్యలు ఉన్నవాళ్లు, హృద్రోగులు, క్యాన్సర్ పేషెంట్లు%ొా% ఇలా చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొంటారు. ఇలాంటి ఇబ్బందినే తన చివరి దశలో తాతయ్య కూడా అనుభవించారు. పక్షవాతం వచ్చాక ఆహారాన్ని మింగలేకపోయేవారు. ఇలాగే పైపు వేయాల్సి వచ్చింది. మేదాంతలోనూ అలాంటి వాళ్లు కనిపించేసరికి సమస్య మూలాలు తెలుసుకోవాలనే ఆత్రుత పెరిగింది. సంబంధిత కోర్సు చేశాను. తాతయ్యలాంటి చాలా మందికి సేవ చేసే అవకాశం వచ్చింది. ఆ బాధ్యతలకు న్యాయం చేస్తూనే.. డిస్‌ఫేజియాకు సంబంధించి 35 దాకా పరిశోధన పత్రాలు సమర్పించాను. అవన్నీ వివిధ వైద్య పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఈ రీసెర్చ్ చేసే క్రమంలో పరిచయాలూ పెరిగాయి. వాటిని సమర్థంగా ఉపయోగించుకుని నలుగురికీ సాయం చేయాలనే ఆశయంతో గోవతి హెల్త్‌కేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశాను. కొవిడ్ సమయంలో ఎన్నో ఆసుపత్రులకు ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లు అందించాను. నాన్న సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో రేషన్ డీలర్ కావడంతో, ఆ సర్కిల్ మొత్తంలోని డీలర్లకు కొవిడ్ కిట్స్ అందించాను. మిత్రుల సాయంతో వంద దాకా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించాను. గుండె, మోకాళ్ల చికిత్సలకు, ప్లాస్టిక్ సర్జరీలకు సాయం చేశాను. మా నాన్న దగ్గరికి వచ్చేవాళ్లంతా పేదలు కాబట్టి, వాళ్ల అవసరాలను బట్టి రకరకాల హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాను. మొత్తంగా నా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికి ఆరువేల మందికి పైగా సేవలందించాను.

అదే నా ఆశ సెలవులకు ఇంటికొచ్చిన ప్రతిసారీ నేను మేదాంతలో నేర్చుకున్న వివిధ అంశాలను హైదరాబాద్‌లోని మెడికల్ స్టూడెంట్స్‌కు బోధిస్తుంటాను. ఉస్మానియా కాలేజీ, హెలెన్ కెల్లర్, స్వీకార్ ఉపకార్, ఏవైజేఎన్ఐహెచ్‌హెచ్‌లాంటి ఇన్‌స్టిట్యూట్స్ ఇందులో ఉన్నాయి. డిస్‌ఫేజియా చికిత్సలో ఏ వైపు నుంచి ఏ అవసరం ఉన్నా ఫోన్‌లో అందుబాటులో ఉంటాను. నాదైన రంగంలో ప్రతిభ కనబరిచినందుకు యంగెస్ట్ రీసెర్చర్ ఇన్ డిస్‌ఫేజియాగా ఇన్‌ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నాకు చోటు దక్కింది. ఢిల్లీకి చెందిన ఎన్జీవోలు ఇచ్చే భారత గౌరవ రత్న అవార్డు, యంగ్ సైంటిస్ట్ అవార్డు సహా చాలా పురస్కారాలు అందుకున్నాను. మన రాష్ట్రంలో డిస్‌ఫేజియాకు సంబంధించి ఒక ప్రభుత్వ విభాగం పెడితే.. దాని ద్వారా రోగులకు సేవలందించాలని నా ఆశ. దానివల్ల మరింత మందికి నా పరిశోధన ఫలితాలు అందుతాయి. అదే కనుక సాధ్య మైతే, నాకు దక్కిన అతి పెద్ద పురస్కారంగా దాన్ని భావిస్తాను. అంతకు మించినఆత్మసంతృప్తి ఉండదు.




# సౌరశక్తి విజేత సూర్యుడు



మనకు వెలుగుతోపాటు శక్తిని ఇస్తున్నాడు. వెలుగు ఎటుంటే అటు తిరిగే పొద్దుతిరుగుడు పువ్వులాఅవకాశాల వైపు అడుగులేస్తూ సౌరశక్తితో స్వయం ఉపాధికి బాటలు వేసుకున్నది విజేతా రెడ్డి. సూర్యుడు మనకు వెలుగుతోపాటు శక్తిని ఇస్తున్నాడు. వెలుగు ఎటుంటే అటు తిరిగే పొద్దుతిరుగుడు పువ్వులాఅవకాశాల వైపు అడుగులేస్తూ సౌరశక్తితో స్వయం ఉపాధికి బాటలు వేసుకున్నది విజేతా రెడ్డి. పెళ్లి కారణంగాఇంటర్మీడియట్ మధ్యలోనే ఆగిన చదువును కొనసాగిస్తూనే.. వ్యాపారంలో అడుగుపెట్టింది. 'బ్రైట్ సొల్యూషన్స్'తో సంప్రదాయ విద్యుత్తుకు ప్రత్యామ్నాయం చూపిస్తున్నది. ఆ సౌర వెలుగుల ప్రస్థానం ఆమె మాటల్లోనే..

నాకంటూ ఓ గుర్తింపు కావాలని.. నాదైన భవిష్యత్ ఉండాలని ఈ రంగాన్ని ఎంచుకున్నా. నాకు సోలార్ పవర్ గుర్తింపునిచ్చింది. ఒక ప్రయత్నంలో విఫలమైతే.. ఇంకో పనిలోకి మారిపోకుండా అక్కడే మళ్లీ మళ్లీ ప్రయత్నించాలి. ప్రతి ప్రయత్నంలో కొత్తపాఠం నేర్చుకుంటే తప్పక సక్సెస్ అవుతాం. అదే నా విజయ రహస్యం. ప్రతిరోజూ కొత్తగా తీర్చిదిద్దుకుంటూ నన్ను నేను మార్చుకున్నా. నేను హైదరాబాద్‌లో ఉంటూ పిల్లల చదువు, సోలార్ వ్యాపారం చూసుకుంటున్నాను. నాలాగే మా ఆయన కూడా ఊళ్లో తనకు ఇష్టమైన వ్యవసాయం చేస్తున్నారు. నా భర్త కుడుముల శేఖర్ రెడ్డి వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను.

నేను వ్యవసాయ కుటుంబంలో పుట్టాను. ఇంటర్మీడియట్ పరీక్షలకు ముందే పెళ్లి పీటలెక్కాను. చదువు మధ్యలోనే ఆగిపోయింది. అత్తగారిదీ వ్యవసాయ కుటుంబమే. నాకు సేద్యం పట్ల ఆసక్తి లేదు. ఇంకా చదవాలనిపించింది. కానీ కుటుంబ బాధ్యతల వల్ల సాధ్యం కాలేదు. నా కొడుకు కొంచెం పెద్దవాడైన తర్వాత చదువు మీద ఆసక్తి పెరిగింది. డిస్టెన్స్‌లో బీఏ చేశాను. కాలేజీకి వెళ్లి ఎంఏ ఎకనామిక్స్ చదివాను. తర్వాత బీఎడ్, ఎమ్మెస్సీ సైకాలజీ కూడా పూర్తి చేశాను. నేను ఎంఏ చదివిన కళాశాలలోనే కొంతకాలం గెస్ట్ లెక్చరర్‌గా పని చేశాను.

**బడి కోసం..**

బీఎడ్ చదివాను కాబట్టి విద్యార్థికి ఎలాంటి చదువులు అవసరమో నాకు తెలుసు. కానీ, అలాంటి చదువు చెప్పే స్కూళ్లు మా కల్వకుర్తి చుట్టుపక్కల లేవు. నేను మంచి బడి కోసం వెదకడం మొదలుపెట్టాను. మొత్తానికి, హైదరాబాద్ దగ్గర్లో ఉన్న ఓ స్కూల్లో మా వాడిని చేర్పించి, హాస్టల్‌లో ఉంచాను. అలా మూడేండ్లు గడిచాయి. పిల్లలు తల్లిదండ్రుల పర్యవేక్షణలో పెరిగితేనే మంచిగా ఉంటారని చదివాను. బిడ్డను నా చేతుల మీదుగా పెంచలేకపోతున్నందుకు బాధగా అనిపించింది. నాతోనే వాడూ ఉండాలని హైదరాబాద్ వచ్చాను. బాబు చదువు చూసుకుంటూ ఇక్కడే ఉన్నాను. ఊళ్లో ఉంటూ మా ఆయన వ్యవసాయం చేస్తున్నారు.

**భవిత వైపుగా..**

హైదరాబాద్ వచ్చేనాటికి నాకంటూ ఓ లక్ష్యం ఉంది. జ్యూట్ బ్యాగుల తయారీ లేదా సోలార్ ఎనర్జీ వ్యాపారం చేయాలనే ఆలోచనలో ఉన్నాను. ఈ రెండిటిలో ఏదో ఒకటి నా టార్గెట్. వ్యాపారం కంటే ముందు మార్కెట్ గురించి తెలుసుకోవాలనుకున్నాను. మొదట మా అబ్బాయి చదివే స్కూల్‌లోనే ఉద్యోగంలో చేరాను. అడ్మిషన్లు చూసేదాన్ని. పేరెంట్స్‌కి, మేనేజ్‌మెంట్‌కి మధ్య కోఆర్డినేటర్‌గా వ్యవహరించేదాన్ని.

ఏడాది తర్వాత ఆ ఉద్యోగం మానేశాను. ఐటీసీలో సీఎస్ఆర్ విభాగంలో చేరాను. పాఠశాల పిల్లలకు స్వచ్ఛ భారత్ గురించి అవగాహన కల్పించడం, ఘన వ్యర్థాలను వేరు చేయడం ఎలాగో నేర్పించడం నా పనులు. కొన్నాళ్ల తర్వాత ఆ ఉద్యోగం కూడా మానేశాను. హైదరాబాద్‌లో ప్రైవేట్ సెక్టార్‌ను పూర్తిగా స్టడీ చేశాను. ఆ రోజుల్లోనే.. మా పొలం పక్కనే సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి ఆ పవర్‌ను పవర్ గ్రిడ్‌కి అమ్మేవాళ్లు. అది చూసిన తర్వాత సోలార్ పవర్ పట్ల మరింత ఆసక్తి కలిగింది. 'ఇదే నా భవిష్యత్' అని నిర్ణయించుకున్నాను.

అంత సులభం కాదు

సోలార్ విద్యుత్‌కు సంబంధించిన సాంకేతిక విషయాలు ఇంటర్నెట్‌లో తెలుసుకున్నాను. జనం అవసరాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకున్నాను. మార్కెట్‌లో పరిస్థితులు అధ్యయనం చేశాను. ఆ తర్వాతే 'బ్రైట్ సొల్యూషన్స్' ప్రారంభించాను. సోలార్ పవర్‌కు భవిష్యత్ ఉందని అంగీకరించేవారే కానీ, ఒక్కరంటే ఒక్కరు కూడా అవకాశం ఇచ్చేవారు కాదు. అయినా నేను ఆగిపోలేదు. మూడు నెలలు ప్రయత్నిం చాను. ఏదో ఎన్జీవో అటవీ ప్రాంతంలో ఒక భవనాన్ని నిర్మించింది. దానికి సోలార్ విద్యుత్ మేలని చెప్పాను. దీనివల్ల వైరింగ్ కష్టాలు తప్పుతాయి. ఆర్థికంగా భారం తగ్గుతుంది. కరెంటు బిల్లు ఉండదు.

కేవలం నా మాటలు నమ్మి ఆ ప్రాజెక్ట్ ఇచ్చారు. మంచి క్వాలిటీతో అనుకున్న సమయానికి సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించాం. వాళ్లు చాలా సంతోషించారు. ఆ అవకాశం ఇచ్చినవాళ్లే అభిమానంతో ఒక కన్‌స్ట్రక్షన్ కంపెనీకి సిఫారసు చేశారు. ఆ కంపెనీ నిర్మించే విల్లాలన్నిటికీ సోలార్ వాటర్ హీటర్ల ఆర్డర్ వచ్చింది. దీంతో బ్రైట్ సొల్యూషన్స్ గురించి నలుగురికీ తెలిసిపోయింది. ఇప్పుడు, అడగకుండానే ఆర్డర్లు వస్తున్నాయి. నెలకు అయిదు వేల రూపాయల కంటే ఎక్కువ విద్యుత్ బిల్లు చెల్లించే వాళ్లంతా సోలార్ ప్యానల్స్‌ను అమర్చుకుని గ్రిడ్‌తో అనుసంధానమైతే ఆర్థికంగా ఎంతోమేలు. పాఠశాలలు, హాస్పిటల్స్ విద్యుత్ ఖర్చు తగ్గించుకోవచ్చు. వ్యవసాయ భూముల్లో, సేద్యానికి పనికిరాని భూముల్లో సోలార్ విద్యుత్‌ను ఉత్పత్తి చేసి పవర్ గ్రిడ్‌కు అమ్ముకోవచ్చు. ఈ కొత్త అవకాశాల వైపుగా చాలా మంది అడుగులేస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల రాకతో కరెంట్ బిల్లు తగ్గించుకోవాలని కూడా ఆలోచిస్తున్నారు.

# యువతుల మనసు దోచుకుంటున్న ఫేస్ జువెలరీ..



ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత. ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత.నగుమోము చూడాలంటే కాలేజీ గేటు ముందు కాసేపు నిలబడితే చాలు. అదే నగమోము చూడాలంటే ఫ్యాషన్ దారుల్లో వెళ్లాల్సిందే. అప్పుడే, అటుగా నడిచే ఫ్యాషన్ ట్రెండ్ల గురించి తెలుస్తుంది. కొత్తదనం ఏమిటన్నది బ్లాక్ బోర్డు మీద చెప్పినంత చక్కగా బోధపడుతుంది. అందులోనూ సాఫ్ట్‌వేర్‌లా ఫ్యాషన్ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుందాయె! అందుకే, కాస్త ఫ్యాషన్ టేస్ట్ ఉన్నవాళ్లకు ఈ ఫేస్ జువెలరీ గురించి తెలిసే ఉంటుంది! సాధారణ డిజైన్లకు భిన్నంగా ఫంకీగా కనిపిస్తాయివి. జీన్స్, టీషర్ట్‌తో పాటు కుర్తీల మీదికీ నప్పుతాయి. ప్లాస్టిక్, సిరామిక్, క్లేలాంటి వాటితో పాటు బంగారం, వెండి తదితర ఖరీదైన లోహాలతోనూ ఈ జువెలరీ తయారు చేస్తున్నారు. రెండు వైపులా ఒకే రకమైన అమ్మాయి మోముతో వచ్చేవి కొన్నయితే, రాజు-రాణి, అబ్బాయి-అమ్మాయి%ొా% ఇలా రెండు చెవులకూ వేరు వేరు ముఖాలతో తయారవుతున్నవి కొన్ని. నల్లపూసల్లోనూ, సన్నని చెయిన్లకు వేసుకునేలానూ ఈ లాకెట్లు రూపొందిస్తున్నారు.

# శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రము



శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ 01 2సార్లు
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాన్తయే
యస్య ద్విరద వక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతమ్ 02
విఘ్నం నిఘ్నన్తి సతతం విష్వక్సేనం తమాశ్రయే
వ్యాసం వసిష్ఠనప్తారం శక్తేః పౌత్ర మకల్మషమ్ 03
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్
వ్యాసాయా విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే 04
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః
అవికారాయ శుద్ధాయ నిత్యాయ పరమాత్మనే 05
సదైకరూప రూపాయ విష్ణవే సర్వజిష్ణవే
యస్య స్మరణమాత్రేణ జన్మసం సార బన్ధనాత్ 06
విముచ్యతే న మ స్తస్మై విష్ణవే ప్రభవిష్ణవే
ఓం నమో విష్ణవే ప్రభవిష్ణవే
శ్రీవైశంపాయన ఉవాచ
శ్రుత్వా ధర్మా నశేషేణ పావనాని చ సర్వశః 07
యుధిష్ఠిర శ్శాంతనవం పునరే వాభ్యభాషత

**యుధిష్ఠిర ఉవాచ**

కి మేకందైవతం లోకే కింవా ప్యేకం పరాయణమ్ 08
స్తువంతః కం క మర్చంతః ప్రాప్నుయుః మానవా శ్శుభమ్
కో ధర్మ స్సర్వధర్మాణాం భవతః పరమో మతః 09
కిం జపన్ ముచ్యతే జన్తుః జన్మ సంసార బంధనాత్

**శ్రీ భీష్మ ఉవాచ**

జగత్ ప్రభుం దేవదేవం అనన్తం పురుషోత్తమమ్ 10
స్తువన్ నామసహస్రేణ పురుషః సతతోత్థితః
తమేవ చార్చయ న్నిత్యం భక్త్యా పురుష మవ్యయమ్ 11
ధ్యాయన్ స్తువన్ నమస్యంశ్చ యజమాన స్తమేవ చ
అనాది నిధనం విష్ణుం సర్వలోక మహేశ్వరమ్ 12
లోకాధ్యక్షం స్తువ న్నిత్యం సర్వదుఃఖాతిగో భవేత్
బ్రహ్మణ్యం సర్వధర్మజ్ఞం లోకానాం కీర్తి వర్ధనమ్ 13
లోకనాథం మహద్భూతం సర్వభూత భవోద్భవమ్
ఏష మే సర్వధర్మాణాం ధర్మో ధికతమో మతః 14
యద్భక్త్యా పుణ్డరీకాక్షం స్తవై రర్చే న్నర సదా
పరమం యో మహత్తేజః పరమం యో మహత్తపః 15
పరమం యో మహద్బ్రహ్మ పరమం యః పరాయణమ్
పవిత్రాణాం పవిత్రం యో మంగళానాం చ మంగళమ్ 16
దైవతం దేవతానాం చ భూతానాం యో వ్యయః పితా
యత స్సర్వాణి భూతాని భవంత్యాది యుగాగమే 17
యస్మింశ్చ ప్రళయం యాంతి పునరేవ యుగక్షయే
తస్య లోక ప్రధానస్య జగన్నాథస్య భూపతే 18
విష్ణో ర్నామసహస్రం మే శృణు పాపభయాపహమ్
యాని నామాని గౌణాని విఖ్యాతాని మహాత్మనః 19
ఋషిభిః పరిగీతాని తాని వక్ష్యామి భూత యే
విష్ణో ర్నామసహస్రస్య వేదవ్యాసో మహా నృషిః 20
ఛన్దో నుష్టుప్ తథా దేవో భగవాన్ దేవకీసుతః
అమృతాం శూద్భవో బీజం శక్తి ర్దేవకి నందనః 21
త్రిసామా హృదయం తస్య శాంత్యర్థే వినియుజ్యతే
విష్ణుం జిష్ణుం మహావిష్ణుం ప్రభవిష్ణుం మహేశ్వర మ్ 22
అనేకరూప దైత్యాంతం నమామి పురుషోత్తమమ్
అస్య శ్రీవిష్ణోః దివ్య సహస్రనామ స్తోత్ర మహామంత్రస్య, శ్రీ వేదవ్యాసో భగవాన్ ఋషిః, అనుష్టుప్ ఛన్దః, శ్రీ మహావిష్ణుః పరమాత్మా శ్రీమన్నారయణో దేవతా, అమృతాంశూద్భవో భానురితి బీజం, దేవకీ నందన స్స్రష్టేతి శక్తిః, ఉద్భవః క్షోభణో దేవ ఇతి పరమో మంత్రః, శంఖభృన్నన్దకీ చక్రీతి కీలకం, శార్ఙ్గధన్వా గదాధర ఇత్యస్త్రం, రథాంగపాణి ర క్షోభ్య ఇతి నేత్రం, త్రిసామా సామగా స్సామేతి కవచం, ఆనందం పరబ్రహ్మేతి యోనిః, ఋతుస్సుదర్శనః కాల ఇతి దిగ్బంధః, శ్రీ విశ్వ రూప ఇతి ధ్యానమ్, శ్రీ మహావిష్ణు ప్రీత్యర్థే
( కైంకర్యరూపే శ్రీ )సహస్రనామ జపే వినియోగః 23

**ధ్యానమ్**

క్షీరోదన్వత్ ప్రదేశే శుచిమణి విలసత్ సైకతే మౌక్తికానాం
మాలా క్లుప్తాసనస్థః స్ఫటికమణి నిభైః మౌక్తికైః మణ్డితా
శుభ్రై రభ్రై రదభ్రై రుపరి విరచితై ర్ముక్తపీయూషవర్షైః :
ఆనందీ నః పునీయాత్, అరినళిన గదా శంఖపాణి ర్ముకుందః
24
భూః పాదౌ యస్యనాభిః వియదసు రనిలః చంద్రసూర్యౌచ నేత్రే
కర్ణావాశా శ్శిరోద్యౌః ముఖమపి దహనో యస్య వాస్తేయ మబ్ధిః
అంతస్థం యస్య విశ్వం సురనర ఖగగో భోగి గంధర్వ దైత్యైః
చిత్రం రంరమ్యతే, తం త్రిభువనవపుషం విష్ణుం మీశం నమామి 25

**ఓం నమో భగవతే వాసుదేవాయ**

శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగమ్
లక్ష్మీకాన్తం కమలనయనం యోగిహృ ద్ధ్యానగమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైక నాథమ్ 26
మేఘశ్యామం పీతకౌశేయవాసం శ్రీవత్సాంకం కౌస్తుభోద్భాసితాంగమ్
పుణ్యోపేతం పుండరీకాయతాక్షం విష్ణుం వన్దే సర్వలోకైక నాథమ్
నమస్సమస్త భూతానాం ఆది భూతాయ భూభృతే
అనేకారూపరూపాయ విష్ణవే ప్రభ విష్ణవే 27
సశంఖచక్రం సకిరీటకుం డలం సపీతవస్త్రం సరసీరు హేక్షణమ్
సహారవక్షస్థలశోభి కౌస్తుభం నమామి విష్ణుం శిరసా చతుర్భుజమ్ 28

# గురు దేవోభవ



తల్లిదండ్రులు జన్మను మాత్రమే ఇస్తారు. కానీ, మనిషిలోని మూఢత్వాన్ని తొలగించి, మానవ జన్మను సార్థకం చేసుకునే జ్ఞానాన్ని ఇచ్చేది గురువు మాత్రమే. ప్రతిఫలాపేక్ష లేని ప్రేమతో శిష్యుడికి గురువు విద్యను బోధిస్తాడు. తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తానంటాడు శిష్యుడు. ఇదీ గురుశిష్యుల సంబంధం. ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధం అది.

తల్లిదండ్రులు జన్మను మాత్రమే ఇస్తారు. కానీ, మనిషిలోని మూఢత్వాన్ని తొలగించి, మానవ జన్మను సార్థకం చేసుకునే జ్ఞానాన్ని ఇచ్చేది గురువు మాత్రమే. ప్రతిఫలాపేక్ష లేని ప్రేమతో శిష్యుడికి గురువు విద్యను బోధిస్తాడు. తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తానంటాడు శిష్యుడు. ఇదీ గురుశిష్యుల సంబంధం. ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధం అది.వేదవ్యాస మహర్షి పంచమ వేదంగా లోకానికి అందించిన మహాభారతంలో గురు వైభవాన్ని ప్రకటించే ఇతివృత్తాలు ఎన్నో కనిపిస్తాయి. జగద్గురువైన శ్రీకృష్ణుడే స్వయంగా సాందీపుని దగ్గర శిష్యునిగా విద్యాభ్యాసం చేయడం, కురు కుమారులు ద్రోణాచార్యుడి శిష్యరికంలో సాటిలేని యోధులుగా తయారవ్వడం, కేవలం గురుభక్తితో ఏకలవ్యుడు సాటిలేని మేటి విలుకాడుగా ప్రసిద్ధిపొందడం%ూ% ఇవన్నీ ప్రాచుర్యం పొందిన కథలు. గురువైభవాన్ని ప్రకటించే మరో వృత్తాంతం మహాభారతం అరణ్యపర్వంలో ఉంది.

**యవక్రీతుడి వృత్తాంతం**

భరద్వాజుడు, రైభ్యుడు ఇద్దరూ సహాధ్యాయులు. ఒకే గురువు వద్ద విద్యాభ్యాసం చేసి, సకల విద్యల్లోను పాండిత్యం సంపాదించారు. తపస్సుతో ఇద్దరూ మహర్షిత్వాన్ని సాధించారు. రైభ్యుడి కుమారులు కూడా తండ్రి చూపిన మార్గంలో సద్గురువును ఆశ్రయించి, వేదవేదాంగాలు అభ్యసించి, ఉత్తమ గుణాలతో శోభిల్లుతూ, అందరి ప్రశంసలు అందుకున్నారు. భరద్వాజుని కుమారుడు యవక్రీతుడు. ఉపనయనం జరిగిన క్షణం నుంచి, యవక్రీతుడు కేవలం తపస్సు ద్వారా సకల విద్యల్లో పాండిత్యం సంపాదించాలని భావిస్తుంటాడు. గురు శుశ్రూష ద్వారా విద్యాభ్యాసం చేయాలంటే ఎంతో సమయం పడుతుంది కాబట్టి, తపస్సు ద్వారా తేలికగా జ్ఞానం పొందవచ్చని అతని ఆలోచన. రైభ్యుడి కుమారులకు సమాజంలో దక్కుతున్న ఆదరణ ఇతనిలో మరింత మాత్సర్యాన్ని కలిగిస్తుంది. దీంతో యవక్రీతుడు ఇంద్రుడి గురించి, ఘోర తపస్సు చేశాడు.

'గురూపదేశం లేని విద్య మాత్సర్యాన్ని, అహంకారాన్ని పెంచుతుందని, ఈ ప్రయత్నం విడిచిపెట్టమని' వృద్ధ బ్రాహ్మణుడి రూపంలో ఇంద్రుడు యవక్రీతుడికి నచ్చజెప్పే ప్రయత్నం చేస్తాడు. అయినా, అతను పట్టు విడిచిపెట్టడు. దీంతో, చేసేదిలేక ఇంద్రుడు యవక్రీతుడికి వేదాలను భాసింపజేస్తాడు. అహంకారం తగదంటూ భరద్వాజుడు యవక్రీతుడికి ఎన్నో జాగ్రత్తలు చెబుతాడు. కానీ, వర గర్వంతో విర్రవీగుతున్న యవక్రీతుడు రైభ్యుని ఆశ్రమంలోకి ప్రవేశించి, మహర్షి కోడలిని చెరబట్టే ప్రయత్నం చేస్తాడు. దీంతో కోపించిన రైభ్యుడు యవక్రీతుడిని వధిస్తాడు. కొంతకాలం తర్వాత రైభ్యుని రెండో కుమారుడు దయతలచి, తన తపశ్శక్తితో యవక్రీతుడిని పునర్జీవితుణ్ని చేస్తాడు.

తన విద్యలు ఎందుకు నిష్ప్రయోజనం అయ్యాయని యవక్రీతుడు దేవతల్ని ప్రశ్నిస్తాడు. 'గురుముఖంగా నేర్చుకోకపోవటం వల్లే నీ విద్యలు ఫలించలేద'ని దేవతలు స్పష్టం చేస్తారు. ఇదీ గురువైభవం. ఈ భావాన్నే ప్రకటిస్తూ శ్రీనాథ మహాకవి 'గురువు నేర్పని విద్య గుడ్డివిద్య' అన్నాడు. మహాకవి కాళిదాసు 'శుశ్రూష స్వగురూన్' అంటూ 'గురు శుశ్రూష ద్వారానే విద్యలు నేర్చుకోవాల'ని చెప్పాడు.

**దీపకుడి గురుభక్తి**

కేవలం నిశ్చలమైన గురుభక్తితో శ్రీమన్నారాయణుని సాక్షాత్కారం పొందిన శిష్యలోక చక్రవర్తి దీపకుడు. వేదధర్ముడనే గురువు దగ్గర దీపకుడు విద్యాభ్యాసం చేస్తుంటాడు. వినయంతో, సకల శుభ లక్షణాలతో గురువుకు అత్యంత ప్రీతిపాత్రుడవుతాడు. ఒకరోజు వేదధర్ముడు దీపకుడిని పిలిచి 'దీపకా! పూర్వజన్మలో నేను చేసిన రెండు పాపాలను పోగొట్టుకోవడానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సి ఉంది. ఇందుకు కాశీ క్షేత్రానికి వెళ్లాలి. ఆ పాపాలను ఆవహింపజేసుకున్నప్పుడు నా స్వభావం పూర్తిగా మారిపోతుంది. అత్యంత కఠినుడిగా మారిపోతాను. కుష్ఠు రోగం వస్తుంది. జుగుప్స కలిగించే రూపంతోపాటు అంధత్వం కూడా వస్తుంది' అంటాడు.

దీపకుడు 'మహానుభావా! ఆ సమయంలో తమకు సేవ చేసుకునే భాగ్యం నాకు అనుగ్రహించండి' అని గురువును వేడుకుంటాడు. ఇద్దరూ కలిసి కాశీ క్షేత్రానికి చేరుకుంటారు. వేదధర్ముడు పాపాలను ఆవహింపజేసుకుంటాడు.

అతిభయంకరమైన రూపం, కఠిన స్వభావం అతనికి సంప్రాప్తిస్తాయి. అన్నిటినీ తట్టుకుంటూ గురుసేవ చేస్తుంటాడు దీపకుడు. ఆ శిష్యుడు చేస్తున్న అనితర సాధ్యమైన గురుసేవకు మహదానందం పొందిన కాశీ విశ్వనాథుడు దీపకుడికి ప్రత్యక్షమై వరం కోరుకోమని అడుగుతాడు. ఆ సమయంలో నిద్రిస్తున్న గురువుకు పాదసేవ చేస్తుంటాడు దీపకుడు. 'తనకేమీ తెలియదని, గురువుగారు నిద్ర నుంచి మేల్కొనగానే, వారిని అడిగి చెబుతాన'ని విశ్వనాథుడికి బదులిస్తాడు.

వేదధర్ముడు నిద్ర నుంచి మేల్కొనగానే జరిగిందంతా వివరిస్తాడు దీపకుడు. 'మీ పాపాలు పోగొట్టమని విశ్వనాథుడిని అడుగుతానని, అందుకు అనుమతించమ'ని అభ్యర్థిస్తాడు. ఇందుకు వేదధర్ముడు ఒప్పుకోడు. ఎవరి పాపాలు వారే అనుభవించాలని, అప్పుడే పూర్తిగా కర్మఫలితం నశిస్తుందంటాడు. మర్నాడు దీపకుడు శివుడి సన్నిధికి వెళ్తాడు. కానీ, ఏ వరం కోరుకోడు. నిశ్చలంగా దైవాన్ని చూస్తూ నిల్చుంటాడు. దీపకుడి ఉన్నతమైన సాధనను మెచ్చుకున్న విశ్వనాథుడు, శ్రీమన్నారాయణుడి దగ్గరికి వెళ్లి, దీపకుని వృత్తాంతం చెబుతాడు. హరిహరులిద్దరూ దీపకుడికి ప్రత్యక్షమవుతారు.

'నారాయణా! మిమ్మల్ని నేనెప్పుడూ దర్శించలేదు. కనీసం స్మరించలేదు కూడా. నాకు ఎందుకు ప్రత్యక్షమయ్యార'ని దీపకుడు విష్ణుమూర్తిని ప్రశ్నిస్తాడు. అందుకు నారాయణుడు 'దీపకా! నీవు అచంచలమైన భక్తితో గురుసేవ చేస్తున్నావు. గురువు త్రిమూర్తి స్వరూపుడు. కాబట్టి, నన్ను అర్చించినట్టే. ఏం వరం కావాలో కోరుకో' అని స్వామి దీపకుడిని అడుగుతాడు. 'స్వామీ! ఎన్నటికీ తరగని అచంచలమైన గురుభక్తి నాకు ప్రసాదించమ'ని దీపకుడు నారాయణుడిని వేడుకుంటాడు. అతని గురుభక్తికి మెచ్చిన నారాయణుడు అనేక వరాలు అనుగ్రహిస్తాడు. నిశ్చలమైన గురుభక్తితో తనతోపాటు తన గురువును కూడా తరింపజేసిన ఘనతను దీపకుడు సాధించాడు. గురువైభవానికి అసలైన నిదర్శనం ఇది.

# నేను రామానుజదాసుడను!



ఒకానొక సందర్భంలో నేను 'రామానుజ దాసుడను' అని తనకు తాను రామానుజా చార్యులకు దాసుడని పేర్కొన్నారు శ్రీరంగనాథస్వామివారు. ఎందుకంటే రామా నుజులవారి భక్తికి ఎంతో పరవశులయ్యేవారు స్వామి. మహోన్నత భక్తులు%ూ% సమ తామూర్తి%ూ% మానవతావాది శ్రీ రామానుజాచార్యులు అంటే శ్రీరంగనాథస్వామికి అంత ఇష్టం%ూ%. అభిమానం. అందుకే రామానుజాచార్యుల నిర్యాణం అనంతరం ఆయన పార్థివ దేహాన్ని కూడా తన ఆలయంలోనే వుంచుకున్నారు రంగనాథస్వామి. రామానుజాచార్యు నికి రంగనాథస్వామి దాసుడిని అని పేర్కొన్న కథ ఒకటి శ్రీరంగంలో ప్రచారంలో వుంది. కొన్ని శతాబ్దాల క్రితం కూడా శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో స్వా మివారి ప్రసాదానికి భక్తులు బారులు తీరి వుండేవారు. ప్రతీ రోజు ప్రసాదం కొరకు ఎదురు చూస్తూ బారులు తీరిన భక్తులలో ఒక పేద వైష్ణవుడు వుండేవాడు. ఆయన రోజూ వరుసలో అందరికంటే ముందు నిలబడేవాడు. ఆయన తన కోసమేకాక, తన ఆరుగురు కొడుకుల కొరకు కూడా ప్రసాదం తీసుకెళ్ళేవాడు. ఆలయ అధికారులు అంతమందికి ప్రసాదాన్ని ఒకే వ్యక్తికి ఇవ్వడం సరికాదని అనేవారు. ఆయన మాత్రం ప్రసాదం ఇవ్వమని పట్టుపట్టేవాడు. ఇలా రోజూ ఆలయ అధికారులకి అతనికి కొంత వాదులాట జరిగేది.

"ప్రసాదం అంతా నీకే ఇచ్చేస్తే నీ వెనుక వున్న మిగిలిన భక్తులందరికి కొంచెమే ప్రసాదం లభిస్తుంది" అని ఆలయ అధికారులు ఆ వైష్ణవుడిని మందలించేవారు. అయినా కూడా ఆ పేద వైష్ణవుడు "నా ఆరుగురు కొడుకులు ఆహారం లేక బక్క చిక్కిపోయారు, వారు ఆకలితో అలమటిస్తూ వుంటారు. నేను తీసుకువెళ్ళే ప్రసాదానికై ఎదురుచూస్తూ వుంటారు. కనుక మీరు ఆలయ ప్రసాదం ఇవ్వకపోతే వారు నాకు దక్కరు" అని ఆయన ప్రాధేయపడేవాడు.ఒకరోజు రామానుజుల వారు వైష్ణవుడు ఆలయ అధికారులకు మధ్య జరుగుతున్న వాదోపవాదాలను చూసి అక్కడకు వచ్చారు. "ఏమి జరిగింద"ని అడిగారు.ఆలయ అధికారులు ఆ పేద వైష్ణవుణ్ణి చూపించి రోజూ అధిక ప్రసాదం కావాలని ఆయ న గొడవ చేస్తున్నాడని తెలియచేస్తారు. రామానుజులు ఆ వైష్ణవుడి దగ్గరకు వెళ్ళి "నాయనా నీవు ఆలయములో కొన్ని కైంకర్యములు చేసి ఎక్కువ ప్రసాదాన్ని పొందవచ్చు కదా" అని అడుగుతారు. దానికి ఆ వైష్ణవుడు–

"స్వామీ! నా బక్క చిక్కిన కొడుకులని మీరే చూడండి, రోజంతా వారికి సేవలు చేయడ ములోనే నాకు సమయం సరిపోతుంది, వీరిని వదిలేసి నేను ఆలయంలో ఏ కైంకర్యం చేయ లేను. పైగా నేను వేదాలను గాని, దివ్య ప్రబంధములను గాని నేర్చుకోలేదు, అందువల్ల నేను ఆలయ సేవ కాలములలో కూడా ఏ కైంకర్యం చేయలేను, నాకు కొన్ని విష్ణు సహస్ర నామం లోని శ్లోకాలు తప్ప ఏమి రావు, నేనేమి చేయగలను." అని బదులిచ్చాడు ఆ పేద వైష్ణవుడు.

"సరే నీకు తెలిసిన విష్ణు సహస్రనామ శ్లోకాలని చెప్పు" అన్నారు రామానుజులవారు.

ఆ వైష్ణవుడు ఎంతో ఇబ్బందిగా "విశ్వం విష్ణు వషట్కారో భూత భవ్య భవత్ ప్రభు:, భూత కృత్ భూత భృత్.." అని ఆపేసి, "నాకు అంతవరకే వచ్చు స్వామీ!" అని చెప్పాడు.

అతని ఇబ్బంది చూసి రామానుజులవారు "సరే నీకు 'భూత భృత్' అనే భగవన్నామ ము తెలుసుకదా! ఆ నామాన్నే జపించు, ఇక నీకు ఇక్కడికి ఆహారార్థియై రావలసిన అవసరం ఉండదు" అని సెలవిచ్చారు.

ఆనాటి నుండి ఆ వైష్ణవుడు ఇంకెప్పుడూ కోవెల ప్రసాద వితరణ ప్రాంతంలో కనిపిం చలేదు. ప్రసాదపు వరుసలలో గొడవలు ఆగిపోయాయి. అయితే ఇంకో విచిత్రమైన సమస్య మొదలయింది. రోజూ రంగనాథులకు సమర్పిస్తున్న ప్రసాదంలో చాలా భాగం మాయమై పోతుంది. పంచడానికి కొంచెమే వుంటోంది. ఆలయంలో ప్రసాదం దొంగల బారిన పడు తుందేమో అని భద్రత పెంచారు కూడా. అయినా రంగనాథులకు సమర్పించిన దానిలో చాలా ప్రసాదం మాయమైపోతున్నది. ఆ పేద బ్రాహ్మణుడే దొంగిలిస్తున్నాడేమో అని అనుమానం వస్తున్నది అందరికి. చివరకు రామానుజులకి ఈ సమస్య గురించి తెలియచేసా రు. ఆ పేద బ్రాహ్మణుణ్ణి పిలుచుకు రమ్మని రామానుజుల వారు మనుషులని పంపారు. వారు తిరిగి వచ్చి ఆయన ఆలయానికి దగ్గరగా వున్న తన పాత నివాసంలో ఉండటంలేదని తెలిపారు. ఆ తరువాత కూడా ఆ వైష్ణవుడు ఎక్కడ ఉంటున్నాడో ఎవరికీ సమాచారం తెలియలేదు.

కొంత కాలం తర్వాత, రామానుజులు ఏదో కార్యక్రమానికై కొల్లిడం నది (శ్రీరంగం దగ్గర కావేరి పాయ) దాటుతుండగా ఈ వైష్ణవుడు "స్వామీ%ూ% స్వామీ" అని రామానుజులని బిగ్గరగా పిలుస్తూ వారిని సమీపించాడు. రామానుజుల పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసాడు. ఆయన కనుల నుండి ధారగా కన్నీరు రాసాగింది.

"స్వామీ! మీ కటాక్షం వలన ఆ పిల్లవాడు రోజూ నాకు ప్రసాదం అందచేస్తున్నాడు. అం దువల్ల నా పిల్లలు సరిపడినంత పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులయ్యారు. ఇక ఆల య అధికారులతో గొడవలు ఎందుకని కోవెల దగ్గర గృహం నుండి నేను ఇక్కడికి వచ్చేసా ను. నేను మీకు సదా కృతజ్ఞుడను. మీరు చెప్పిన విధంగా రోజూ నేను "భూతభృతే నమ:" జపాన్ని చేస్తున్నాను." అన్నాడు.

అతని మాటలు విన్న రామానుజులు ఆశ్చర్యచకితులయ్యారు. "ఎవరా పిల్లవాడు? వాని పేరేమిటి?" అని అడిగారు.

"ఆ పిల్లవాడు తాను రామానుజాదాసుడనని చెప్పాడు స్వామీ" అన్నాడు వైష్ణవుడు. రామానుజాచార్యులవారికి అంతా అర్థమయింది. 'భూత భృత్' నామానికి అర్థం 'సమస్త జీవుల'ని పోషించువాడు అని అర్థంకదా! రామానుజుల వారి ఆజ్ఞానుసారం 'భూత భృత్'ను పఠించిన వైష్ణవుడి ఆకలి బాధలను తీర్చారు ఆ రంగనాథస్వామి.

ఇంతకీ ఆ బాలుడు ఇంకెవ్వరు సాక్షాత్ శ్రీరంగనాథుడే అని తెలుసుకున్నారు శ్రీరామా నుజాచార్యులు. బాలుడి రూపంలో రంగనాథుడి దర్శనం రోజూ పొందుతున్న ఆ వైష్ణవు డి అదృష్టానికి పరవశులయ్యారు రామానుజులవారు.

# పాదోదకం పావనం శుభం





సనాతన సంస్కృతిలో తీర్థానికి విశిష్టమైన స్థానం ఉంది. ఆధ్యాత్మిక మార్గంలో, ప్రత్యేకించి భక్తి ప్రపంచంలోను, ముఖ్యంగా భక్తుల హృదయాలలోను తీర్థానికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అయితే అన్ని ప్రసాదాలు అన్నిటిలోను అతి విశిష్టమైనది తీర్థ ప్రసాదం అని చెబుతా రు. ఇంట్లో పూజ, అభిషేకం, ఆరాధన, వ్రతంలాంటి దైవ సంబంధిత కార్యాలు చేసుకున్న తర్వాత తీర్థాన్ని తీసుకుంటాం. అదేవిధంగా దేవాలయాలలో దైవాన్ని దర్శించుకున్న తర్వాత అర్చక స్వాములు యిచ్చే తీర్థాన్ని తీసుకుంటాం. దేవాలయాలలోను, అదే రకంగా ఇళ్ళలోను అర్చన తర్వాత తీసుకునే పవిత్ర జలాన్ని లేక పాలను తీర్థ ప్రసాదం అని అంటా రు. తలపైన శఠగోపం పెట్టించుకున్న తర్వాత, దేవుణ్ణి అభిషేకించిన పాలో, ఉదకమో, పెరు గో, పంచామృతాలో, కళ్ళకు అద్దుకుని తీర్థ ప్రసాదంగా భక్తి ప్రపత్తులతో తీసుకుంటారు."అకాల మృత్యు హరణం సర్వవ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం శ్రీ పరమేశ్వ ర పాదోదకం పావనం శుభం." అనే మంత్రాన్ని అర్చక స్వామి జపిస్తూ, తీర్థాన్ని భక్తులకు ఇస్తాడు. అయితే "శ్రీ పరమేశ్వర పాదోదకం పావనం శుభం" అనే మంత్రంలో, పరమేశ్వర దగ్గర, ఏ దేవునికి మనం పూజ/ అర్చన/ అభిషేకం చేసామో, ఆ దేవుని పేరును చదవాలనే విషయం ఇక్కడ గమనించాలి."అకాల మృత్యు హరణం సర్వ వ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం" అనే మం త్రోచ్చారణ వలన అనంతమైన, అమోఘమైన, పవిత్రమైన మంత్రశక్తి తీర్థానికి ఆపాదింప బడి, ఆ మంత్ర బలం తీర్థానికి సంపూర్ణంగా వస్తుంది.తీర్థం అంటే తరింప చేసేది అని శాస్త్రం చెబుతున్న అర్థం. తీర్థాన్ని మూడుసార్లు తీసుకో వడం ప్రశస్తం అని పెద్దలు చెబుతారు. మొదటిసారి తీర్థం తీసుకోవడం వలన శారీరక, మా నసిక శుద్ధి జరుగుతుంది. రెండవసారి తీసుకోవడం వలన న్యాయ, ధర్మ పరివర్తన జరుగు తుంది. మూడోసారి తీసుకునేటప్పుడు పరమేశ్వర పధం అనుకుంటూ తీర్థాన్ని తీసుకోవా లని పెద్దలు చెబుతారు. అదేవిధంగా "కేశవాయ స్వాహా" అనుకుంటూ మొదటిసారి, "నారాయణ స్వాహా" అంటూ రెండోసారి, "మాధవాయ స్వాహా" అనుకుంటూ మూడోసారి తీర్థాన్ని తీసుకోవా లి. ఈవిధంగా తీర్థప్రసాదాన్ని మూడుసార్లు తీసుకోవడం వలన జ్ఞానేంద్రియాలను, కర్మేం ద్రియాలను (అంటే శరీరాన్ని), ముఖ్యమైన మనసునూ సిద్ధం చేయడం, శుద్ధం చేయడము అవుతుందనేది అంతర్లీనంగా దాగున్న అంతరార్థ ఆధ్యాత్మిక రహస్యం అని చెబుతారు. తీర్థం తీసుకున్నాక కుడిచేతిని కొందరు తలకు తుడుచుకుంటారు. అలా చేయకూడదని శా స్త్రం చెబుతోంది. ఎందుకంటే తలపైన బ్రహ్మదేవుడు ఉంటాడు కాబట్టి మన ఎంగిలిని బ్రహ్మకు అర్పణ చేసినట్లు అవుతుందని.వివిధ రకాల తీర్థాలు: జలతీర్థ ప్రసాదం, కషాయతీర్థ ప్రసాదం, పంచామృత తీర్థ ప్రసా దం, పానకతీర్థ ప్రసాదం అని తీర్థ ప్రసాదాలు నాలుగు రకాలు. ఇవే కాకుండా తులసి తీర్థం, పచ్చకర్పూర తీర్థం, బిల్వ తీర్థం యిలా రకరకాల తీర్థాలు కూడా ఉన్నాయి.

**తీర్థం ఇలా తీసుకోవాలి**

ఎడమ అరచేతిలో కుడి అరచేతిని పెట్టి, కుడిచేతి చూపుడు వేలు మధ్యలోకి బొటన వేలుని మడిచి ( అంటే%.గోముఖ ముద్రలో ) తీర్థాన్ని భక్తుడు తీసుకోవాలి.మరికొంత విపులంగా చెప్పాలంటే, తీర్థాన్ని మగవారైతే తన భుజంపై ఉండే ఉత్తరీ యం లేదా కండువాను, ఆడవారైతే తమ చీర లేదా చున్నీ పైకొంగును ఎడమ చేతిలో నాలు గు మడతలు వచ్చే విధంగా వేసుకోవాలి. వేసుకున్నాక ఎడమ చేతిలో ఉన్న మడతపై కుడిచే తిని ఉంచి, చూపుడు వేలు ఏమాత్రం తగలకుండా, బొటన వేలుని నడిమి వేలు క్రింది కణుపు నకు గట్టిగా నొక్కిపెట్టి, తీర్థం క్రిందన పడకుండా, నోటి నుంచి జుర్రుకుంటున్నట్టు శబ్దం రాకుండా చూసుకుంటూ, సంబంధిత దైవ నామాలను స్మరించుకుంటూ భక్తి శ్రద్ధలతో తీర్థాన్ని తీసుకోవాలి.

**తీర్థాన్ని తీసుకోకూడని సందర్భాలు**

నొసట విభూతిగానీ కుంకుమగానీ లేనప్పుడు తీర్థ ప్రసాదాన్ని తీసుకోకూడదు. అంటు, పురుడు, మైల ఉన్నప్పుడు తీర్థం తీసుకోకూడదు. స్త్రీలు నెలసరి సమయంలో తీసుకోకూడదు. అపరిశుభ్రంగా ఉన్నప్పుడు అంటే స్నానాదికాలు ముగించుకోకుండాను, మల మూత్రాదులు అయినాక కాళ్ళు చేతులు కడుక్కోకుండాను తీర్థ సేవనం చేయకూడదు. తీర్థప్రసాదం ఏదైనా, అది ఏ రూపంలో ఉన్నా అతి పవిత్రమైనది. లాభకరమైనది మంగళకరమైనది.







# నేపాల్ సందర్శన ఓ అందమైన అనుభూతి!

భారతీయులు నేపాల్ వెళ్లాలంటే వీసా అక్కర్లేదు. కేవలం పాస్ పోర్టు ఉంటే చాలు. హైదరాబాద్ నుంచి నేపాల్ రాజధాని కాట్మండుకు విమానంలో వెళ్లాలంటే టికెట్ ధరలు రూ.10,000 నుంచి ఉన్నాయి. మూడు నెలల ముందు అయితే రూ.6,000 లభించే అవకాశం ఉంటుంది. బెంగళూరు, చెన్నై నగరాల నుంచి కూడా ఇంచుమించు ఇవే ధరలు ఉన్నాయి. నేపాల్ పొరుగునే ఉన్న దేశం కనుక రోడ్డు, రైలు మార్గం ద్వారానూ నేపాల్ సరిహద్దుకు చేరుకుని పర్యటన ప్రారంభించవచ్చు. ఢిల్లీ నుంచి ఉత్తరప్రదేశ్ లోని గోరఖ్ పూర్ వరకు రైళ్లు అందుబాటులో ఉన్నాయి. రైలు చార్జీ స్లీపర్ లో వెళ్లేందుకు సుమారు 500 రూపాయలుగా ఉంది. (ఈ ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని గమనించగలరు.) గోరఖ్ పూర్ లో దిగి కారు లేదా జీప్ లేదా బస్సులో నేపాల్ సరిహద్దు ప్రాంతమైన సునౌలి వరకు వెళ్లాలి. ఇందుకు సుమారు 3 గంటల సమయం పడుతుంది.

సరిహద్దు దాటి నేపాల్ లోకి ప్రవేశించిన తర్వాత తిరిగి జీపు మాట్లాడుకుని కాట్మండు చేరుకోవచ్చు. బస్సులు కూడా అందుబాటులో ఉంటాయి. బస్సులో ప్రయాణానికి 9 నుంచి 12 గంటల సమయం పడుతుంది. చార్జీ 150 రూపాయల నుంచి 250 రూపాయల వరకు ఉంటుంది. వారణాసి నుంచి కూడా వెళ్లవచ్చు. రైల్లో వారణాసి చేరుకుంటే... అక్కడి నుంచి తిరిగి సునౌలికి చేరుకోవాలి. అక్కడి నుంచి నేపాల్ లోకి ప్రవేశించి కాట్మండుకు వెళ్లవచ్చు.

**ధరలు తక్కువే**

నేపాలీ రూపీ విలువ భారతీయ కరెన్సీతో పోలిస్తే 62 పైసలతో సమానం. ఒక రోజు విడిదికి 400 రూపాయల స్థాయి నుంచి హొటల్స్ ఉన్నాయి. మంచి హొటల్లో బస చేయాలంటే 800 రూపాయల వ్యయం చేయాల్సి ఉంటుంది. నేపాల్లో ఖాట్మండు మినహా మిగిలిన ప్రాంతాల్లో 500 రూపాయల నోట్లు మార్పిడి చాలా కష్టం. పర్యటనకు ఖర్చయ్యే మొత్తాన్ని నేపాలీ రూపాయల్లోకి మార్చుకోవాలి. అందులోనూ 10, 20, 50 రూపాయల నోట్ల రూపంలోనే దగ్గర ఉంచుకోవడం నయం. బస్సుల్లో నిలబడేందుకు కూడా చోటు ఉండదు కనుక ట్యాక్సీలను మాట్లాడుకోక తప్పదు. ట్యాక్సీల్లో ప్రారంభ చార్జీ 200 నేపాలీ రూపాయలు ఉంటుంది. ఆ తర్వాత ప్రతి కిలోమీటర్ కు 45 రూపాయలు వసూలు చేస్తారు. ఒక రోజు పర్యటనకు గాను సుమారు 2 వేల నుంచి రెండున్నర వేల రూపాయల ఖర్చు అవుతుందని ఒక అంచనా. భోజనం ధర సుమారు 150 రూపాయలు. వాటర్ బాటిల్ 30 రూపాయలు.

**టూర్ ప్యాకేజీలు**

థామస్ కుక్ నాలుగు రోజుల కాట్మండు పర్యటన ప్యాకేజీని 15 వేల రూపాయలకు అందిస్తోంది. రానుపోను, విమానయానం, అల్పాహారం, హొటల్లో బస, సైట్ సీయింగ్ సదుపాయాలు కల్పిస్తారు. యాత్రా సంస్థ డార్జిలింగ్ నేపాల్ పేరుతో ఏడు రోజుల టూర్ ప్యాక్ ను 37 వేల రూపాయలకు అందిస్తోంది. రానుపోను విమానం లేదా రైలు ప్రయాణ చార్జీలను పర్యాటకులు స్వయంగా భరించాల్సి ఉంటుంది. విమానాశ్రయం నుంచి తీసుకెళ్లి హొటల్లో బస, సందర్శక క్షేత్రాలను చూపించడం, బ్రేక్ ఫాస్ట్, డిన్నర్ వసతులకే ప్యాకేజీ పరిమితం. కాట్మండులో మూడు రాత్రులు, ఫొఖారాలో రెండు, చిత్వాన్ లో ఒక రాత్రి విడిది ఉంటుంది.

**నేపాల్లో చూడాల్సినవి...**

పరమశివుడు స్వయంభువుగా కొలువైన ఉన్నదే పశుపతినాథ్ దేవాలయం. కాట్మాండులో బాగ్మతీ నదీ తీరంలో ఉన్న ఈ ఆలయంలోకి హిందువులకు మాత్రమే ప్రవేశం. సీతాదేవి జన్మస్థానంగా చెప్పబడే జానక్ పూర్ సందర్శన కూడా పర్యటనలో భాగం చేసుకోవాలి. దీనికి మిథిలానగరమనే పేరు కూడా ఉంది.

జనకమహారాజుకు సీతాదేవి భూమిలో ఓ పెట్టెలో లభించినది ఇక్కడేనన్నది ఓ నమ్మకం. గౌతమ బుద్ధుడు, వర్ధమాన మహావీరుడు (జైన మతస్థుల చివరి తీర్థంకరుడు), కూడా జానక్ పూర్ లో నివసించినట్టు చరిత్ర. ఇక్కడి రాజప్రాసాదంలో జానకీదేవి మందిరాన్ని కూడా చూడవచ్చు.

ఫెవా తాల్ సరస్సు పక్కనే ఉన్న ఫొఖారా పట్టణం ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఒకటి. నాటు పడవలో విహరిస్తూ అన్నపూర్ణ పర్వత శిఖరాల అందాలను చూడడం వాహ్వా అనిపిస్తుంది. కాట్మాండ్ కు సమీపంలోని నాగర్ కోట్ కూడా ప్రముఖ పర్యాటక ప్రాంతం. వేడిగా, తియ్యగా, మసాలాతో కూడిన చియా పానీయాన్ని ఒక్కసారైనా రుచిచూడాల్సిందే. ఇది నేపాల్ జాతీయ పానీయం.

ఎవరెస్ట్ (8,848 మీటర్లు), కాంచన్ జంగ (8,586 మీటర్లు), లోట్సే (8,516 మీటర్లు), మకాలు (8,485 మీటర్లు), చోఓయు(8,201 మీటర్లు), దౌలగిరి (8,167 మీటర్లు), మనస్లు (8,163), అన్నపూర్ణ (8,109 మీటర్లు) వంటి అత్యంత ఎత్తయిన పర్వత శిఖరాలు ఇక్కడ ఉన్నాయి. వీటిని చూసి వచ్చేందుకు అనువుగా రవాణా వసతులు కూడా ఉన్నాయి.

10 రోజుల అన్నపూర్ణ శాంక్చురీ ట్రెక్ ఇక్కడ పాప్యులర్. సెప్టెంబర్, నవంబర్ మాసాల్లో, మార్చి, ఏప్రిల్ మాసాల్లో ఇక్కడ ట్రెకింగ్ కు అనుకూలం. ట్రెక్కింగ్ అంటే దూరంగా జరిగే వారు కూడా ఒకసారి నాగర్ కోట్ ను సందర్శిస్తే పర్వతారోహణ చేయాలని ఉబలాటపడతారు. అలాగే, నేపాలీ రాజ కుటుంబం లోగడ నివసించిన దర్బార్ స్క్వేర్ ప్రస్తుతం సందర్శకులకు అందుబాటులో ఉంది. 2008 వరకు నేపాల్ రాచరిక పాలనలో ఉంది. నారాయణ్ హితి ప్యాలస్ దీనికి కేంద్రంగా ఉండేది. ప్రస్తుతం ఇది మ్యూజియంగా సందర్శకులకు కనువిందు చేస్తోంది. తెల్లటి వర్ణంలో ఉండే బౌద్ధనాథ్ స్థూపం యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల జాబితాకెక్కింది. దీనితోపాటు స్వయంభునాథ్ స్తూపం బౌద్ధులకు సంబంధించి ప్రముఖ ప్రదేశంగా ఉంది. స్వయంబునాథ్ స్థూపాన్ని 20 కిలోల బంగారం తొడుగుతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. కాట్మండుకు పది కిలోమీటర్ల దూరంలో భక్తపూర్ ఉంది. 1702 కాలం నాటి పొడవైన న్యాటపోల ఆలయాన్ని ఇక్కడ చూడవచ్చు. దర్బార్ స్క్వేర్, రాయల్ ప్యాలస్, ఆర్ట్ గ్యాలరీ తదితర విశేషాలు కూడా ఉన్నాయి. ఇక అధిక సంఖ్యలో ఆలయాలతో కూడిన పఠాన్ ప్రాంతం కూడా సందర్శనీయ స్థలాల్లో ఒకటి. 1,700 చదరపు కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్న లాంగ్ టాంగ్ నేషనల్ పార్క్ పర్యాటకులు చూడతగినది. ఎత్తయిన పర్వత ప్రాంతంలో మంచు, జలపాతాలు, వృక్షాలతో చూడచక్కగా ఉంటుంది. మొత్తానికి నేపాల్ సందర్శన ఓ అందమైన అనుభూతిగా మిగులుతుంది.

**ప్రపంచంలో ఎత్తయిన (8వేల మీటర్లు దాటిన) పది పర్వత శిఖరాల్లో ఎనిమిది నేపాల్ భూభాగంలోనే ఉన్నాయి. దీంతో పర్వతారోహకులకు ప్రియమైన దేశంగా నేపాల్ మారిపోయింది. యావత్ దేశం పర్వత ప్రాంతం కావడంతో పర్యాటకులు భారీగానే నేపాల్ సందర్శనకు వెళుతుంటారు. పర్యాటకుల ద్వారా వచ్చే ఆదాయమే ఈ దేశానికి కీలకం. హిందూ, బౌద్ధ వారసత్వ విశేషాలతో భారత్, చైనా మధ్యలో ఉన్న ఈ చిన్ని దేశాన్ని సందర్శించాలంటే...**









# పర్యాటకులకు సియాచిన్ గ్లేసియర్ స్వాగతం



ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ప్రదేశంలో ఉన్న యుద్ధ క్షేత్రం సియాచిన్ గ్లేసియర్. లడఖ్ లో సుందరమైన ప్రదేశమైన సియాచిన్ క్షేత్రంకు పర్యాటకులను అనుమతించనున్నారు.

సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి కుమార్ పోస్ట్ వరకు ఉన్న ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరువనున్నట్లు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. లడఖ్ పర్యాటక రంగం అభివృద్ధికి ఎక్కువ అవకాశముంది. లడఖ్ కు వివిధ ప్రాంతాలతో ఉన్న కనెక్టివిటీ వల్ల పెద్ద సంఖ్యలో పర్యాటకులు లడఖ్ కు వచ్చే అవకాశాలున్నాయని రాజ్ నాథ్ ట్వీట్ చేశారు.

చైనా, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీవోకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం సియాచిన్ గ్లేసియర్.

రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులు పంచుకుంటున్న ప్రాంతం కావడంతో ఇక్కడికి సాధారణ ప్రజలు వెళ్లే అనుమతి లేదు. ఇప్పటిరకు సైన్యానికి కావాల్సిన సామాగ్రిని చేరవేసేందుకు ఎంపిక చేయబడ్డ కొందరు కూలీలు, కొంతమంది జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో సాధారణ పౌరులు కూడా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.

# ఆదమరిస్తే అలర్జీ!

అలర్జీ.. ఎప్పుడో ఒకప్పుడు, ఎవరో ఒకరిని ఇబ్బందిపెట్టే సమస్యే. బయటికి వెళ్లినప్పుడు కొందరికి దురద, దద్దుర్లు లాంటివి వస్తుంటాయి. మరికొందరిని అకారణంగానూ వేధిస్తుంటాయి. కాబట్టే, చికిత్స కోసం వైద్యుడి దగ్గరికి వెళ్లినప్పుడు.. ఏం తిన్నారన్నది ఆరా తీస్తారు. మీరు తీసుకున్న ఆహారంలోని ఏదో ఒక పదార్థం మీ శరీరానికి పడకపోయి ఉండొచ్చనే అంచనాకు వస్తారు. ఇలా, పడని పదార్థాలు లేదా మూలకాలు వివిధ అవయవాలలోకి ప్రవేశించినప్పుడు.. నిరసనగా మన శరీరం చూపించే ప్రతి చర్యనే అలర్జీ అంటారు. కొందరికి పుట్టుకతో అలర్జీలు వస్తాయి. అసలు అలర్జీలకు కారణాలేంటి? ఎన్ని రకాలు? వాటి లక్షణాలేంటి? .. ఈ వారం 'ఊపిరి'లో తెలుసుకుందాం.మన శరీర తత్వానికి సరిపడని పదార్థాలు తిన్నా, తాగినా, పీల్చినా, తాకినా.. మనకు సరిపోని ప్రాంతంలో ఎక్కువసేపు గడిపినా.. అలర్జీ రావచ్చు. కొన్ని పుష్పాల పుప్పొడి, ఫంగస్ కూడా కొందరికి ఇబ్బంది కలిగిస్తాయి. నూటికి 35శాతం మందిలో.. ఈ పడని పదార్థాలు శరీరంలోకి వెళ్లి మలమూత్ర విసర్జన ద్వారా బయటికి రాకుండా.. రక్తంలో కలిసిపోతాయి. దీనివల్ల శరీరం లోపల గాయాలు, పుండ్లు ఏర్పడతాయి. వైద్య పరిభాషలో ఇదే.. అలర్జీ. ఈ మార్పు అవయవంలోని ఏ భాగంలో ఏర్పడితే.. ఆ భాగం తీవ్రంగా ప్రభావితం అవుతుంది. ఊపిరితిత్తుల్లోకి పోతే దగ్గు, చర్మంపై సోకితే దురద, ముక్కులోకి దూరితే తుమ్ములు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి.

**అలర్జిక్ మార్చ్, అటోపిక్ మార్చ్ ..**

తల్లిదండ్రుల్లో ఏ ఒక్కరికి ఈ సమస్య ఉన్నా పుట్టబోయే బిడ్డకు అలర్జీ వచ్చే ఆస్కారం 50 శాతం వరకూ ఉంది. ఇద్దరికీ ఉంటే 70 శాతం మేర ఉంటుంది. అలా పుట్టిన పిల్లలు ఐదు నుంచి పదేండ్ల లోపు కానీ, పదిహేను నుంచి ఇరవై ఏండ్ల లోపు కానీ.. అలర్జీలకు గురికావచ్చు. వీటినే 'చైల్డ్‌హుడ్ అలర్జీస్' అంటారు. కొంతమందికి బాల్యంలో ఎలాంటి అలర్జీలు లేకపోయినా.. 40 నుంచి 60 ఏండ్ల వయసులో బయట పడవచ్చు. చిన్నప్పుడే బిడ్డలో అలర్జీ లక్షణాలు కనిపించినా నిర్లక్ష్యం చేస్తారు కొందరు. సరైన చికిత్స అందించకుండా తాత్కాలిక ఉపశమనం కోసం మందులు, ఇన్‌హేలర్స్ వాడితే.. పెద్దగా లాభం ఉండదు. అంతేకాదు, అలర్జీ తాలూకు గాయం ఒక అవయవం నుంచి మరో అవయవానికి వ్యాపిస్తుంది. కొన్ని రోజుల తరువాత సైనసైటిస్‌గా స్థిరపడే ఆస్కారం ఉంది. ఇలా ఒక అవయవం నుంచి మరో అవయవానికి అలర్జీ మారడాన్ని 'అలర్జిక్ మార్చ్ లేదా అటోపిక్ మార్చ్' అంటారు.

**7 నుంచి 9 రకాలు**

ఆయా అవయవాలపై చూపే ప్రభావం ఆధారంగా అలర్జీలు ఏడు నుంచి తొమ్మిది రకాలు. అందులోనూ ఎక్కువగా కనిపించేవి ఐదు రకాల అలర్జీలే. ఆ లక్షణాలను గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే సరిపోతుంది. నిర్లక్ష్యం చేసినకొద్దీ ఇబ్బందే. చిట్కా వైద్యాలను నమ్ముకుంటే బాధపడాల్సి వస్తుంది.

**1. అలర్జిక్ ఆస్తమా- ఉబ్బసం**

అలర్జిక్ ఆస్తమా ఊపిరితిత్తులకు అలర్జీ రావడం వల్ల సోకుతుంది. దీనివల్ల రోగి శ్వాస సంబంధ సమస్యను ఎదుర్కొంటాడు.

**లక్షణాలు**

పొడి దగ్గు.
దగ్గుతో పాటు తెమడ పడటం.
ఆయాసం.
ఛాతీ బరువుగా ఉండటం.
గొంతులో దురదగా అనిపించడం.

నిర్ధారణ పద్ధతులు

1. గ్లోబల్ గోల్డ్ స్టాండర్డ్ అలర్జీ స్కిన్ టెస్టింగ్ చాలాచోట్ల అందుబాటులో ఉన్నది. దీనిద్వారా రెండేండ్ల చిన్నారి నుంచి ఎనభై ఏండ్ల వారి వరకూ.. ఎవరికైనా పరీక్షలు చేయవచ్చు.



2. ఫాడియో టాప్ బ్లడ్ మెథడ్%ూ%.దీని ద్వారా కూడా అలర్జీ నిర్ధారణ చేయవచ్చు. సుమారు 180 రకాల అలర్జన్స్, 100 ఆహార పదార్థాలు, 80 పర్యావరణ పదార్థాలను ఈ రెండు పద్ధతుల్లో పరీక్షించవచ్చు. అరగంటసేపు జరిగే ఈ పరీక్ష అనంతరం రోగికి ఎలాంటి ఆహార పదార్థాలు పడటం లేదు, ఎలాంటి పర్యావరణ పరిస్థితులు సరిపోవడం లేదు అన్నది తెలిసిపోతుంది.

**2. అలర్జిక్ రైనైటిస్**

అలర్జిక్ రైనైటిస్.. అలర్జీ ముక్కులోకి విస్తరిం చడం వల్ల వస్తుంది.

**లక్షణాలు**

ముక్కులో దురద.
ఎక్కువగా తుమ్ములు.
ముక్కు కారడం.

**3. అలర్జిక్ సైనసైటిస్**

అలర్జిక్ సైనసైటిస్ అనేది.. ముఖ భాగంలో ఉన్న ఎముక రంధ్రాలలో అలర్జీ కేంద్రీకృతమైనప్పుడు ఇబ్బంది పెడుతుంది. ఎముక లోపల నీళు ఉండిపోవడం వల్ల ఇన్ఫెక్షన్ వచ్చి.. మొదట పచ్చని చీముగా, తరువాత చిక్కటి చీముగా మారి జిగురులా ఉండిపోతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన తలనొప్పి.
కళ్లు లాగడం.
చికాకు పెరగడం.
ఫోకస్ తగ్గడం.

**4. అలర్జిక్ అర్టికేరియా**

చర్మం అలర్జీకి ఇది మరో పేరు.

లక్షణాలు

చర్మం ఎండిపోవడం.
ఆ తరువాత దురద ఏర్పడటం.
దద్దుర్లుగా మారడం.
సమస్య తీవ్రమైనప్పుడు పెదవులు వాచిపోవడం.
ముఖం వాచిపోవడం.
మర్మావయవాలు వాచిపోవడం.

అప్పటికీ చికిత్స తీసుకోకపోతే అనాఫలాక్సిస్ అనే ప్రాణాంతకమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. అనాఫలాక్సిస్ తీవ్రమైన అలర్జీ. ఐదు నిమిషాల్లోపు చికిత్స అందకపోతే రోగి మృత్యువాత పడవచ్చు. ఇది నూటికి 1-2శాతం మందికి ఉండే అవకాశం ఉంది. సాధారణ అలర్జీలను నిర్లక్ష్యం చేస్తే కనుక.. అవి తీవ్ర రూపం ధరించి అనాఫలాక్సిస్ దశకు చేరుకునే ఆస్కారం ఎక్కువ. అంతవరకూ రాకుండా జాగ్రత్తపడాలి. నిపుణు లైన వైద్యులను సంప్రదించాలి.

**5. అలర్జిక్ కోలైటిస్**

పేగుల్లో అలర్జీ కేంద్రీకృతం కావడం వల్ల అలర్జిక్ కొలైటిస్ ఏర్పడుతుంది.

**లక్షణాలు**

తీవ్రమైన కడుపు నొప్పి.
తిన్న వెంటనే కడుపు నొప్పి.
కడుపు ఉబ్బరం
ఆకలి మంద గించిపోవడం.

..ఇలాంటి వ్యాధులను ఎండోస్కోపి పరీక్ష ద్వారా కూడా మనం గుర్తించలేం.

**ప్రధాన కారకాలు..**

హౌజ్ డస్ట్ మైట్ కంటికి కనపడని 8 కాళ్ల సూక్ష్మక్రిమి..70 నుంచి 80శాతం మందికి అలర్జీలు రావడానికి ఇదే కారణం. పార్థీనియం-వయ్యారి భామ మొక్క పుప్పొడి సుమారు 50-60 శాతం అలర్జీలకు మూలం.

బొద్దింకలు-బొద్దింకల విసర్జన వలన 30-40శాతం ఆస్తమా రోగులు అలర్జిక్ రైనైటిస్ వంటి రుగ్మతలకు గురయ్యే అవకాశం ఉంది. ఆల్టర్‌నేరియా-ఇది ఫంగస్ జాతికి చెందినది. సుమారు 50 నుంచి 60 శాతం అలర్జీలు దీనివల్ల వచ్చే అవకాశం ఉంటుంది.

**చికిత్స విధానం**

అలర్జన్స్ స్పెసిఫిక్ సబ్‌లింగ్వల్ ఇమ్యునో థెరపీ ఐదేండ్ల లోపు నుంచి ఎనభై ఏండ్ల వారికి అలర్జీ నిర్ధారణ ఆధారంగా నాలుక కింద రెండు చుక్కలు వేసి.. రెండేండ్ల వరకు చికిత్స అందిస్తే 50-60శాతం అలర్జీలు తగ్గే అవకాశం ఉంది.

**యాంటీ ఐజీఈ థెరపీ**

ఆస్తమా తీవ్రంగా ఉన్నవారికి లేదా అలర్జిక్ రైనైటిస్, అలర్జిక్ అర్టికేరియా ఉన్నవారికి, రక్తంలో సీరం ఐజీఈ అలర్జీ శాతం ఎక్కువ ఉన్నవారికి ఇంజక్షన్ రూపంలో ఇస్తారు.

**ఔషధాలు**

అలర్జీల ఆధారంగా రోగికి అవసరమైన మందులను ఏడాది కాలంపాటు ఇవ్వడం జరుగుతుంది.

**కరోనా వ్యాక్సిన్ వల్ల**

2020 ఆగస్టులో కేంద్ర ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాల్లో.. అలర్జీ ఉన్నవారు కరోనా వ్యాక్సిన్ తీసుకోకపోవడం మంచిదని సూచించారు. దీనివల్ల కొందరిలో ఆయా అలర్జీలు తీవ్రరూపం దాల్చే ప్రమాదం ఉన్నట్టు మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. కొవిడ్ తీవ్రతకు గురైనవారిలో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారే అధికం. రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారంతో, ఆరోగ్యకర జీవనశైలితో, అప్రమత్తతతో.. అన్నిటికీ మించి మంచి వైద్యంతో ఈ రుగ్మతను తేలికగా అధిగమించవచ్చు.



## ఈ ప్రయోజనాలు తెలిస్తే మీరు రోజుకో గుడ్డు తినకుండా ఉండరు..

మనం ఆహారంగా తీసుకునే ప్రతి పదార్థంలో ఆరోగ్యానికి మేలు చేసే పోషకాలుంటాయి. అయితే, కొన్ని రకాల ఆహార పదార్థాల్లో ఎక్కువ ఆరోగ్య ప్రయోజానాలున్న పోషకాలుంటే, మరికొన్ని రకాల ఆహార పదార్థాల్లో తక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్న పోషకాలుంటాయి. ఇక అధిక ప్రయోజనంగల పోషకాలున్న ఆహార పదార్థాల విషయానికి వస్తే.. కోడిగుడ్డు ముందు వరుసలో ఉంటుంది. మనం రోజుకొక ఉడుకబెట్టిన కోడిగుడ్డు తింటే ఆరోగ్యపరంగా ఎన్నో లాభాలుంటాయి. మరి అవేంటో తెలుసుకుందాం..

**గుడ్డుతో లాభాలివే..**

1. కోడిగుడ్ల ద్వారా శరీరానికి రకరకాల పోషకాలు లభిస్తాయి. శరీరానికి కావాల్సిన సాచురేటెడ్ ఫ్యాట్స్, పాలీ అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్, మోనో అన్ సాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. అదేవిధంగా పొటాషియం, విటమిన్, కాల్షియం, ఐరన్, విటమిన్, విటమిన్-6, విటమిన్-12, మెగ్నీషియం గుడ్డులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే అంతే స్థాయిలో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి.



2. కోడిగుడ్డు మెదడు ఆరోగ్యానికి చాలా మంచిది. గుడ్డు సొనలో ఉండే కోలిన్ అనే పోషక పదార్థం మెదడు కణాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

3. కోడిగుడ్డులోని ఐరన్‌ను శరీరం వేగంగా గ్రహిస్తుంది. ఈ ఐరన్ గర్భిణులు, బాలింతలకు బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి గర్భిణులు, బాలింతలు ప్రతిరోజు ఉడుకబెట్టిన కోడిగుడ్డు తీసుకోవాలి.

4. గుడ్డులో ఉండే పోషక విలువలవల్ల ఇది మహిళల్లో రొమ్ము కాన్సర్ రాకుండా నిరోధించడంలో కూడా తోడ్పడుతుంది.

5. జుట్టు, గోర్లు ఆరోగ్యంగా ఉండేందుకూ గుడ్డు ఉపయోగపడుతుంది. గుడ్డులోని విటమిన్-%ూ% కళ్ళను ఆరోగ్యంగా ఉంచుతుంది.

6. గుడ్డులో పొటాషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల అవి ఎముకలు గట్టిపడటానికి తోడ్పడుతాయి.

7. నరాల బలహీనత ఉన్నవారు కూడా ప్రతిరోజూ క్రమం తప్పకుండా గుడ్డును తీసుకోవడంవల్ల ప్రయోజనం ఉంటుంది. అంతేగాక గుండె రక్తనాళాలకు కూడా కోడిగుడ్డుతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరంలోని విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గం

ఈ యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గంగా పనిచేస్తుంది. ఒక డిటాక్స్ పానీయం శరీరం నుండి అన్ని విషపదార్థాలను బయటకు తీయడానికి, స్వేచ్ఛా రాడికల్ కార్యకలాపాలను తగ్గించడానికి మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక తీసుకోవలసిన ఒక డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది.

వారాంతంలో కొన్ని ఆహారాలు నిలిపివేయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మీ ఆహారంలో కొంచెం మోసం చేయడానికి సమయం ఇది. మీకు ఇష్టమైన ఆహారాలు మరియు పానీయాలను తినే ముందు, మీరు ఆరోగ్యంగా ఉండటానికి, మీరు సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలి మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక త్రాగాల్సిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది శుక్రవారం సమీపిస్తున్న కొద్దీ మనమందరం వారాంతపు మూడ్‌లోకి రావడం ప్రారంభిస్తాము. మనము ఇంటి నుండి పనిచేసేటప్పుడు ఇది ఒకేలా ఉండకపోవచ్చు, వారాంతంలో ఇప్పటికీ మీరు ఆరోగ్యంగా ఉండటానికి లేదా బరువు తగ్గడానికి ఒకదాన్ని అనుసరిస్తుంటే మీ ఆహారాన్ని విడదీయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మోసం చేయడానికి సమయం. ఏదేమైనా, ఈ కార్యకలాపాలన్నీ శరీరంలో విషాన్ని పెంచుకోవడానికి దారితీస్తాయి, ఇది మీ మొత్తం ఆరోగ్యానికి హానికరం. మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మరియు మీరు తీసుకునే పానీయాలు మీ శరీరంలోని టాక్సిన్స్ స్థాయిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల, వారాంతంలో మీరు ఆహారం మరియు పానీయాలను ఎక్కువగా తినే ముందు, మీ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూడడానికి ముందు మీరు తప్పక తినవలసిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది. మీరు డిటాక్స్ చేయవలసిన అవసరం కొంచెం అనిపించినప్పుడు, వారంలో ఏ రోజునైనా మీరు ఈ పానీయాన్ని తీసుకోవచ్చు. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం దోసకాయ అనేది భారతదేశం అంతటా విస్తృతంగా వినియోగించే ఒక కూరగాయ, ముఖ్యంగా వేసవి కాలంలో. దోసకాయలో నీటి శాతం పుష్కలంగా ఉంటుంది, ఇది వేసవి ఆహారానికి అనువైనది.

దోసకాయలో వివిధ యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి, ఇది శరీరంలో స్వేచ్ఛా రాడికల్ చర్యను తగ్గించటానికి సహాయపడుతుంది. మరోవైపు, టొమాటోస్ నిజానికి కూరగాయలుగా ఎక్కువగా ఉపయోగించే పండు. ఇది విటమిన్లు మరియు నీటితో సమృద్ధిగా ఉంటుంది మరియు డిటాక్స్ పానీయం కోసం గొప్ప పదార్థంగా చేస్తుంది.

దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయలో కేవలం 16 కేలరీలు ఉన్నాయి, అయితే మీ రోజువారీ అవసరాలలో 4 శాతం పొటాషియం, 3 శాతం ఫైబర్ మరియు విటమిన్ సి 4 శాతం అందించగలవు. దోసకాయలోని ఇతర పోషకాలు విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ ఎ ఒక కప్పు తరిగిన టమోటాలు, మరోవైపు, 32 కేలరీలు మాత్రమే కలిగి ఉంటాయి, కానీ ప్రోటీన్, పొటాషియం, ఫైబర్ మరియు విటమిన్లు అధికంగా ఉంటాయి - ముఖ్యంగా విటమిన్ ఎ మరియు సి. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం ఎలా తయారు చేయాలి పానీయం చేయడానికి, దోసకాయను చిన్న ముక్కలుగా కోసి, టమోటాతో కూడా చేయండి. వాటిని బ్లెండర్‌కు జోడించండి. దీనికి కొన్ని పుదీనా ఆకులను కూడా జోడించండి. పుదీనా చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు చాలా రిఫ్రెష్ గా ఉంటుంది. మీరు కోరుకుంటే ఉప్పు జోడించండి, కానీ ఉప్పును నివారించడానికి ఇది సిఫార్సు చేయబడింది. ఆరోగ్యకరమైన అలవాట్ల సాధారణ శారీరక శ్రమతో పాటు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం బరువు తగ్గడానికి మరియు వ్యాధుల ప్రమాదాన్ని అరికట్టడానికి కీలకం. అయినప్పటికీ, మీకు ఇష్టమైన ఆహారాన్ని తినడం మరియు త్రాగటం ఖచ్చితంగా మంచిది, మీరు మితంగా చేసి ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించండి.